పాములు గత జ్ఞాపకాల పై విలువలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 265 పేజీలు: 12 వెల: 6.50



భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం 5లో

గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ 6లో


# డ్రోన్ రాజధాని ఎపి



సమ్మిట్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు ఆవిష్కరించిన డ్రోన్



మంగళవారం జ్యోతి ప్రజ్వలనతో డ్రోన్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

- భవిష్యత్తులో గేమ్‌ఛేంజర్ కానున్న డ్రోన్ టెక్నాలజీ
- 15రోజుల్లో డ్రోన్ పాలసీ వెల్లడి
- రౌడీ షీటర్లపై నిఘాకు కూడా డ్రోన్‌లే
- జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డ్రోన్ రాజధానిగా తీర్చి దిద్దేందుకు పూర్తిస్ధాయిలో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. డ్రోస్ టెక్నాలజీ భవిష్యత్తులో గేమ్‌చెంజర్ కానున్నదన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జాతీయ స్ధాయిలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు,50 స్టాళ్ళలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలున్నాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్ధానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ సదస్సును సీఎం చంద్రబాబు నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్ధులన్నారు,హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు. ఆ రోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్ళి 15 రోజుల పాటు అనేక సంస్ధల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు.విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారన్నారు. డ్రోన్ సమ్మిట్‌లో యువత,విద్యార్ధులు ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలన్నారు.ఈ డ్రోన్ సమ్మిట్‌లో ప్రతి ప్రదర్శన స్టాల్‌ను విద్యార్ధులు ఈ రెండు రోజుల్లో ఎక్కువగా చూడాలన్నారు. సదస్సులో జరిగే చర్చలు, కీలకోపన్యాసాల సారాంశాన్ని క్రోడీకరించి రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్నారు. ఎన్ని శాఖల్లో డ్రోన్లు వినియోగానికి అవకాశం ఉందో అంచనా సిద్ధం చేయాలన్నారు. డ్రోన్లు వినియోగించే శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలన్నారు.కర్నూలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుల డ్రోన్ హబ్ కోసం 360 ఎకరాలు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 35వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యమన్నారు, 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తేవాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లతో భూసార పరీక్షలు,పంట దిగుబడి అంచనాలు,తెగులు సోకిన ప్రాంతాన్ని గుర్తించి అక్కడే పురుగు మందులు >>2






మంగళవారం రష్యాలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పుతిన్

## శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

### రష్యాలో పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ

**కజన్(రష్యా), అక్టోబరు 22:** ఉద్రిక్తతలు, వివాదాలను శాంతియుత మార్గాల్లోనే పరిష్కరించుకోవాలన్నది భారత్ అభిమతమని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్పష్టంచేసినట్లు భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ అంశాన్నేపరోక్షంగా ఆయన ప్రస్తావించారు.బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా వెళ్లిన ప్రధాని మోడీకి పుతిన్ సాదర స్వాగతం పలికారు. ఇరువురునేతలు పరస్పర ఆలింగనం చేసుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికా దేశాలుఉన్నాయి. రష్యాలోని కజన్‌నగరంలో ఈసారి రష్యా అధ్యక్షతన బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. బ్రిక్స్ కూటమిలో ఇపుడు అనేక ఇతరదేశాలు కూడా చేరేందుకు ఎంతో ఉత్సా >>2



మంగళవారం డ్రోన్ షోలో లేజర్ షో దృశ్యం

## డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

### విజయవాడలో ఆకాశంలో అద్భుతం, 5,500 డ్రోన్ల ప్రదర్శన

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ వద్ద మంగళవారం రాత్రి ఆకాశంలో అత్యంత అద్భుతంగా డ్రోన్ షోను నిర్వహించారు.సీఎం చంద్రబాబు ఈ షోను ప్రారంభించారు.జాతీయ స్ధాయిలో నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా ఈ షో జరిగింది.ఈ ప్రదర్శన ఐదు గిన్నిస్ బుక్ రికార్డులతో చరిత్ర సృష్టించింది.దేశంలోనే తొలిసారిగ 5,500ల డ్రోన్లుతో భారీ ప్రదర్శన ఆకాశానికి అరకిలో మీటర్లు ఎత్తున అద్భుతమైన రీతిలో జరిగింది.ఈ ప్రదర్శనను తిలకించేందుకు విజయవాడ నగరవాసులు భారీగానే పున్నమి ఘాట్ తరలివచ్చారు.దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల వారు చూసే విధంగా ఏర్పాట్లు చేసారు.మొత్తం అయిదు ప్రాంతాల్లో డిస్‌ప్లేలు ఏర్పాటు చేసారు. డ్రోన్ షోతో పాటు లేజర్ షోలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు.నత్యవిద్యార్ధినీలు సంప్రదాయక నర్తనాలతో ఆలరించారు.డ్రోన్లుతో ఆకాశంలో ఆయా సంస్ధల వారు రకరకాల కళాకృత్తులను ప్రదర్శించారు.క్షణాల్లో డ్రోనులు చిత్ర విచిత్ర దృశ్యాలను సృష్టించాయి,ఇండియన్ పోస్టల డ్రోనులు,జాతీయ స్ధాయిలో వివిధ కట్టాడలకు సంబంధించిన అంశాలను డ్రోన్ షోల్లో చూపించారు.హ్యాకధాన్‌లో విజేతలకు >>2



## అమరావతి దాకా మెట్రో అనుసంధానం

### మంత్రి నారాయణ

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సం >>2

## రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

**రూ.433 కోట్లతో విశాఖ, 24 కోట్లతో గుణదల స్టేషన్ల అభివృద్ధి**

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులను నిర్దేశిత లక్ష్యంతో త్వరతగతిన పూర్తి చేయాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్రంలో మొత్తం రూ.72వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాముసిద్ధంగా ఉన్నామని కేంద్ర రైల్వేమంత్రి తెలిపారన్నారు. దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. రైల్వేలైన్లు పనులు, భూసేకరణ,ఆర్థిక అవసరాలు వంటి అంశాలపై రైల్వే అధికారులు,రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సీఎం చంద్రబాబవు సమీక్ష నిర్వహించారు.ప్రతిప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. >>2





TEST DRIVE TODAY | CALL 1800 102 1800 | WWW.MARUTISUZUKI.COM/SWIFT

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. ^Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.#The claim 'Best-in-Segment Mileage' is supported by JATO Dynamics certificate dated 30th April 2024 for Petrol & 27th August 2024 for CNG. **Offers may vary subject to the model and variant purchased. All offers are applicable till 31st October'24 or till stocks last.



మంగళవారం డ్రోన్ సమ్మిట్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు,కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



మంగళవారం విజయవాడలో గిన్నెస్ బుక్ అవార్డులు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు తదితరులు



మంగళవారం విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద లేజర్‌షోను తిలకిస్తున్న సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

# డ్రోన్ రాజధాని ఏపి

>> పిపిఆర్ చేసి తక్కువ ఖర్చులో పనిచేసు కోవచ్చున్నారు.దోమల నివారణ, విద్యుత్తు లైన్లు,రహదారుల పర్యవేక్షణతో పాటు పలు రంగాల్లో డ్రోన్ల వినియోగానికి వెసులుబాటు ఉంటుందన్నారు.ఈ సమ్మిట్‌లో భాగంగా కృష్ణా తీరంలో మంగళవారం సాయంత్రం 5500ల డ్రోన్లతో ప్రదర్శన జరగనుంది.ఇది దేశంలోనే అతి పెద్ద డ్రోన్ల ప్రదర్శన కానుంది. డ్రోన్లను సుమారు అర కిలో మీటరు ఎత్తుకు గాల్లో ఎగిరి ఏడు ఆకృతులను ఆవిష్కరిస్తాయన్నారు.కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లను వాడుతున్నారు. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణకు వినియోగిస్తా మన్నారు. పోలీసు శాఖలో విస్తృతంగా ఉపయో గించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రోన్లతో రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతామన్నారు.ఏపీలో ఐటీ, నాలెడ్జ్ ఎకానమీని ఏపీలో 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసామన్నారు.ఎవ్వరైనా ఏమీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారు. దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకుని వచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని ఆక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామ న్నారు. ఆ తరువాత, ఒక దాని తరువాత మరోకటి ముందుకు తీసుకుని వెళ్ళామన్నారు. షంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెబుతున్నా హైదరాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సిటీ అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.ఇండియా బ్రాండ్‌ను ప్రమోట్ చేసామన్నారు.డిజిటల్ కరెన్సీ విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెప్సీ వాడుతున్న దేశం ఇండియా అన్నారు. ఆ రోజుల్లోనే హైటెక్ సిటీని నిర్మించామన్నారు.ఇప్పుడు నిజమైన సంపద డేటా అని పునరుద్ఘాటించారు.భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకమన్నారు. డేటాను ఏ విధంగా అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. విజయవాడలో వరదల్లో డ్రోన్ల వినియోగించి ఆహారం, మంచినీరు అం దించామన్నారు. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చున్నారు.భవిష్యత్తులో వైద్యరంగంలో వెసులుబాటు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పటికి కొత్త ఆలోచనలు చేస్తుంటారు.యువతతో పోటీ పడి ఆయన పనిచేస్తున్నారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుం టారు. దేశాభివృద్ధికి ఎప్పుడు ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టులు నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుం దన్నారు.ఈజ్ ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు, పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల న్నారు, విజయవాడ వరదల్లో డ్రోన్ల వినియో గించి ఆహారం, మంచినీరు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్వెన్షన్ సెంటర్ వద్ద ఒక డ్రోన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.మంత్రులు సవిత,బీసీ జనార్దన్‌రెడ్డి.అచ్చెన్నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .డ్రోన్ సమ్మిట్‌లో బాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చబద్రబాబు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు కలిసి చూసారు.ఏ డ్రోన్‌ను ఏ పని చేస్తుందో అడిగి తెలుసు కున్నారు.

# డ్రోన్ షోకు 5 గిన్నిస్ రికార్డులు

>> సీఎం చంద్రబాబు బహుమతులను అందచేసారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ క్రియేషన్, లార్జెస్ట్ ఫ్లైన్ ఫార్మేషన్, డ్రోన్ల ద్వారా అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన,ఏరియల్ లోగోతో మొత్తం ఐదు ప్రపంచ రికార్డులను ఈ డ్రోన్ షో సాధించింది.గిన్నిస్ బుక్ ప్రతినిధులు డ్రోన్‌షో రికార్డు ధృవీకరణ పత్రాలను సీఎం చంద్రబాబుకు అందించారు.సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు కింజరపు అచ్చెన్నాయుడు,బీసీ జనార్దన్‌రెడ్డి సవిత,అనిత.నారాలోకేష్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు,యలమంచిలి సుజనా చౌదరి. గద్దె రామ్మోహనరావు తదితర రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజ రయ్యారు.ఎంతో ఆసక్తి డ్రోన్ షోను తిలకించారు.



మంగళవారం న్యూఢిల్లీలో అర్బన్‌లాండ్ రికార్డులపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు హాజరైన కేంద్రమంత్రి పెమ్మసాని

# పలు డిస్టలరీల్లో సిఐడి తనిఖీలు

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు చోట్ల డిస్టలరీల్లో సీఐడీ అధికారులు ముకు మ్మడి తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడీ సమీపంలో ఉన్న ఎస్వీఆర్ డిస్టిలరీస్‌పై దాడులు నిర్వహించారు.అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలోని విశాఖ,జీఎస్సీ డిస్టి లరీస్‌లో తనిఖీలు చేపట్టారు. ప్రకాశంజిల్లా సింగరాయకొండ మండలంలో పాత సింగరాయకొండ పరిధి లోని పెరల్ డిస్టిలరీని అధికారులు తనిఖీలు చేసారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సెంటినీ బయోటెక్ కర్మాగారంలో మద్యం బాట్లింగ్ యూనిట్‌లో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించారు.నంద్యాల ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ను సీఐడీ అధికారులు పరిశీలించారు. సంస్థపై పలు ఆరోపణలు రావడంతో సీఐడీ అదనపు ఎస్పీ హుసేన్ పీరా ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 30 మంది అధికారులు పాల్గొన్నారు.కడప శివారులోని ఈగల్ డిస్టిలరీ కేంద్రంలో సీఐడీ సోదాలు కొనసాగిస్తుంది.తిరుపతి నుంచి వచ్చిన సీఐడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.ఏడాది నుంచి ఈ కేంద్రంలో ఎంత మొత్తంలో మద్యం తయారు చేసారనేదానిపై రికార్డులు పరిశీలిస్తున్నారు.చిత్తూరు జిల్లా కుప్పంలోని డిస్టిలరీ పరిశ్రమలో కూడా సీఐడీ సోదాలు కొనసాగుతున్నాయి.

## నలుగురు ఐఏఎస్‌లకు హైకోర్టు వారెంట్లు, కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లను ఏపీ హైకోర్టు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాలన్న ఆదేశాలు పాటించకపోవడంతో బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు పేర్కొంది. ఐఏఎస్ అధికారులు శశి భూషణ్, రావత్, కృతి శుక్లా, హిమాన్ష్ ఈ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఈ వారెంట్లు అమలుకు వీలుగా విచారణ నవంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. ఒక ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వెంకటేశ్వర్లు నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది హైకోర్టు. జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పై బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

# సర్టిఫికెట్ల కష్టాలకు చెక్, వాట్సప్ ద్వారానే పౌర సేవలు: మంత్రి లోకేశ్

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అంశాన్ని ఎక్స్‌వేదికగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పోస్టులో వివరించారు. ఢిల్లీలో పర్యటి స్తున్న నారా లోరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. తాను యువగళం పాదయాత్రల్లో చేసిన హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎం వోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణిం చారు. విద్యార్థులు, నిరుద్యోగులువివిధ సర్టి ఫికెట్లు కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశాను మొబైల్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం.

రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా పారదర్శకంగ అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇక మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకో వడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాట్సప్ అప్లికేషన్ ప్రొగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

దిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్ నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

# అమరావతి దాకా మెట్రో అనుసంధానం

>> దర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు. విశాఖ, విజయవాడ మెట్రోపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభు త్వం మారడంతో మెట్రో పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరిం చింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని కారి డార్ ఏలూరు రోడ్డులో మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘపై వంతెన ఎన్‌హెచ్‌ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకో వాలని ప్రతిపాదించారు.



మంగళవారం మెటా- ఏపీప్రభుత్వం మధ్య ఒప్పందం కార్యక్రమంలో నారా లోకేష్

# శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

>> హంతో ఉన్నాయని ఈసందర్భంగా పరస్పర భేటీలో మోడీ అన్నారు.రష్యా ఉక్రెయిన్ సమస్య పరంగా పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూనే ఉన్నామని, భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా సదస్సు అనంతరం కజన్ డిక్లరేషన్ కూడా ఉంటుందని బ్రిక్స్‌సభ్యులు లాంఛనంగా బ్రిక్స్ కూటమి భేటీలో తీసుకున్న నిర్ణ యాలపై డిక్లరేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ ఏడాదిలోనే రష్యాలో ప్రధానిమోడీ రెండుప ర్యాయాలు పర్యటించారు. జులైలోనే 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. అసమయంలోనే రష్యా అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంద్రూ అపోస్టిల్ పురస్కారం అందుకున్నారు. భారత్ రష్యాలమధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. రష్యానుంచి చమురుకొనుగోలులో భారత్‌మొదటిస్థానంలో ఉంది. అమెరికా, ఇతర పాశ్చాత్య మిత్రులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాను వాణిజ్యపరంగా కూడా ఏకాకినిచేసే లక్ష్యంతో ఉన్న కాలంలో భారత్ మంచిడీల్‌కుదిరిన ప్రతిచోటా చమురు కొంటుందని చెపుతూ రష్యానుంచే ఎక్కువ కొనుగోలుచేస్తోంది. బ్రిక్స్ సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావనకు తీసుకువస్తారని అంచనా. ప్రపంచ అభివృద్ధి భద్రతకోసం బహుళపక్ష వాదాన్ని బలోపేతంచేయడం ఈ ఏడాది సదస్సు ప్రధాన నినాదంగా ఉంది. బాత్రూమ్‌లో గాయపడి జారిపబడిన బ్రెజిల్ అధ్యఓఉడు లులా డి సిల్వా సదస్సుకు విడియో కాన్ఫరెన్స్‌ద్వారా హాజరవుతారు. బ్రిక్స్ కూటమిలో ఐదు దేశాల తర్వాత ఈజిప్టు, ఇథి యోపియా, ఇరాన్, సౌదీ అరేబియా,యుఎఇలకు సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరించిన తర్వాత రష్యాలోని కజన్ సదస్సు మొదటి సదస్సు అని చెప్పాలి. ప్రధాని మోడీ ఈసందర్భంగా పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

# రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

>> గత ప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయప్నారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా భూసేకరణ సమస్యలు తొలిగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల సత్వర పూర్తికి భూసేకరణ సమస్యల పరిస్కారానికి రైల్వే, రెవెన్యూ,ఆర్‌అండ్‌బి అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. కోటిపల్లి - నర్సాపురం రైల్‌లైనుకు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నడికుడి- శ్రీకాళహస్తి మార్గం లో 11 ఎకరాలు భూసేకరణకు రూ.20కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. సత్తుపల్లి- కొవ్వూరు లైన్‌కు భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్నారు.కడప- బెంగుళూరు లైన్ అలైన్మెంట్లో మార్పులు జరిగాయన్నారు.రేణిగుంట- గూడూరు 83కిమీ,.3వ లైన్ పనులు రూ.884 కోట్లతో చేపట్టాలని సీఎంకు అధికారులు తెలిపారు.ఈ ప్రాజెక్టు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేసి,మూడు ఏళ్ళలో ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు.గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ పనుల కింద చేసట్టిన పనులు నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్నారు.అమృత్ ప్రాజెక్ట్ కింద కుప్పం రైల్వే స్టేషన్‌కు రూ.6.98 కోట్లుతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రూ.433 కోట్లుతో విశాఖపట్టణం స్టేషన్,రూ.24కోట్లుతో విజయవాడ గుణదల స్టేషన్ పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుణదల స్టేషన్ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. రూ.40కోట్లుతో జరుగుతున్న గుం టూరు స్టేషన్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. మొత్తం 72 స్టేషన్లల్లో రూ.3,170 కోట్లుతో జరుగుతున్న అబివృద్ధి సనులు రెండున్నరేళ్ళలో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి,రైల్వే అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.1.19
పునర్వసు పూర్తి
వర్జ్యం : సా.5.56-7.35
దు.11.36-12.23
శుభసమయం: ఉ.6.30-7.15
(2)సా.7.40-8.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు సఫల మవుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**వృషభం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మిథునం:** అకారణంగా వివాదాలు ఏర్పడినా జీవితభాగస్వామి సలహాతో పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయా లలో సొంతఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలుచేస్తారు.

**కన్య :** సంతానానికి నూతన విద్యా, ఉద్యోగ యత్నాలు లభిస్తాయి. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** తండ్రి నుండి ఆస్తి లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. శుభవార్తలువింటారు.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కుంభం:** చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగాలలో విశేష ఆదరణ పొందుతారు. వస్తు, వస్త్రా కొనుగోలు.

**మీనం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 214547
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
10003 10312 12514 23149 29379
37488 41956 43380 53110 75956
4th Prize Rs.200/-
0781 1429 2188 3009 4297
5926 6736 7585 7720 9921
5th Prize Rs.100/-
1438 2448 2768 2888 4094
4735 7446 8474 8524 8664
6th Prize Rs.50/-
0031 2162 3815 5504 7271 9003
0072 2261 3918 5604 7278 9219
0316 2266 3936 5709 7321 9394
0559 2446 3973 5720 7543 9493
0571 2583 4055 5798 7661 9689
0629 2797 4138 5806 7704 9714
0716 2803 4187 5860 7753 9765
0880 2885 4306 5929 8232 9770
0975 2907 4465 5958 8236 9855
1341 3182 4814 6015 8254 9874
1526 3289 4878 6232 8318 9935
1549 3358 4900 6282 8433 9937
1570 3519 5098 6501 8444 9982
1882 3521 5161 6553 8849 9987
2041 3706 5187 6763 8883 9999
2053 3802 5297 6913 8951
2095 3813 5431 7043 8962

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 648442
2nd Prize Rs.7000/- 35976
3rd Prize Rs.3500/-
18898 25803 41569 73205 83122
84168 85832 89170 94404 97712
4th Prize Rs.200/-
0635 0736 0939 3737 4437
4692 4855 6540 6626 9701
5th Prize Rs.100/-
0584 2172 5826 6758 6884
7894 9089 9378 9567 9941
6th Prize Rs.50/-
0096 1152 3099 4789 6355 7879
0192 1395 3310 4842 6444 8293
0208 1614 3312 5026 6479 8372
0227 1704 3350 5118 6489 8382
0253 1783 3591 5174 6620 8389
0334 1785 3690 5178 6691 8747
0354 2033 3791 5249 6743 8839
0379 2071 3828 5265 6752 9149
0512 2230 3908 5321 6898 9178
0739 2272 3911 5376 7061 9220
0772 2278 3971 5398 7319 9295
0791 2311 4098 5425 7504 9666
0815 2586 4367 5450 7602 9723
0980 2739 4428 5582 7615 9847
1053 2757 4435 5627 7645 9918
1056 2854 4639 5793 7675
1057 2950 4752 5804 7687

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 369751
2nd Prize Rs.7000/- 80587
3rd Prize Rs.3500/-
34392 36350 37304 43632 46993
51515 59922 60289 73327 97346
4th Prize Rs.200/-
1924 2069 2417 2492 2678
3523 3838 5799 8536 9957
5th Prize Rs.100/-
1912 1936 2063 2186 4978
5480 5803 6781 9717 9998
6th Prize Rs.50/-
0074 1485 3288 5098 6953 8618
0077 1965 3304 5306 7000 8767
0148 1968 3329 5312 7156 8930
0228 2111 3346 5366 7255 8974
0315 2179 3378 5422 7300 9107
0356 2191 3483 5451 7354 9192
0408 2233 3515 5642 7692 9328
0428 2713 3529 5959 7770 9345
0506 2716 3723 5961 7846 9398
0759 2723 3901 6042 7865 9439
0838 2791 3946 6431 7917 9497
0914 2798 4079 6444 8007 9596
1203 2803 4155 6458 8041 9638
1220 2915 4222 6613 8114 9792
1293 3181 4465 6642 8214 9811
1421 3191 4534 6887 8419
1443 3212 5039 6931 8462

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 796874
2nd Prize Rs.7000/- 60047
3rd Prize Rs.3500/-
05693 17231 18064 26678 29719
32567 36266 75942 82098 85207
4th Prize Rs.200/-
1457 2145 3736 4097 5519
6675 6980 8189 8375 9653
5th Prize Rs.100/-
0830 1326 2626 2755 2975
4383 7477 8179 8315 8966
6th Prize Rs.50/-
0138 2348 3835 5413 7036 8647
0246 2704 3908 5426 7143 8748
0479 2802 3949 5430 7153 8755
0523 2814 4040 5645 7196 8770
0525 2859 4239 5736 7404 8774
0569 3220 4316 5778 7416 8842
0602 3266 4318 6309 7558 8977
0730 3282 4322 6402 7592 9066
0924 3414 4422 6406 7594 9277
0949 3514 4432 6573 7657 9355
1076 3545 4439 6606 7690 9379
1092 3564 4575 6643 7979 9535
1100 3622 4775 6740 8053 9604
1761 3633 4828 6762 8150 9887
1905 3740 5045 6777 8192 9923
2086 3806 5095 6840 8345
2183 3813 5333 6958 8492

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 997632
2nd Prize Rs.7000/- 35271
3rd Prize Rs.3500/-
16251 17088 34472 45493 60332
62310 66261 70697 85985 99567
4th Prize Rs.200/-
0520 0770 1371 1835 2021
2763 2883 3572 4443 8120
5th Prize Rs.100/-
1163 2792 3441 4034 4043
5344 6655 6953 7243 7351
6th Prize Rs.50/-
0003 1718 3450 5239 6876 8622
0225 1919 3517 5275 6943 8739
0334 1997 3544 5338 7031 8850
0366 2105 3661 5421 7039 8909
0397 2106 3846 5549 7044 8926
0434 2167 3948 5644 7049 9064
0479 2256 4094 5738 7136 9210
0548 2266 4232 5764 7220 9470
0566 2557 4347 5774 7224 9551
0602 2663 4600 5977 7678 9572
0636 2712 4665 5979 7918 9669
0808 2821 4786 6029 7947 9734
1285 2980 4806 6191 8054 9889
1351 3101 4971 6371 8187 9917
1498 3263 4997 6527 8367 9945
1507 3269 5127 6551 8589
1550 3342 5170 6780 8597

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 889711
2nd Prize Rs.7000/- 24178
3rd Prize Rs.3500/-
02007 23419 26076 35399 38326
39070 42802 71152 79863 89877
4th Prize Rs.200/-
0838 1748 2713 2931 3087
4939 5531 5539 5621 9007
5th Prize Rs.100/-
1345 1632 2229 2369 3414
5129 5487 6803 7843 7886
6th Prize Rs.50/-
0300 1588 2941 5306 7241 8677
0374 1631 3277 5316 7264 8730
0487 1651 3301 5450 7288 9080
0516 1723 3381 5578 7401 9155
0704 1745 3398 5700 7477 9175
0714 1779 3560 5804 7484 9250
0737 1802 3564 6031 7573 9438
0805 1946 3616 6052 7724 9453
0841 1976 3708 6063 8140 9464
0899 2248 3736 6085 8174 9489
0931 2258 3773 6125 8309 9502
1123 2297 3843 6157 8411 9508
1262 2330 3970 6547 8425 9702
1332 2338 4382 6656 8498 9732
1352 2507 4975 6948 8524 9914
1424 2691 4999 7001 8568
1573 2697 5197 7208 8594

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 834346
2nd Prize Rs.7000/- 49582
3rd Prize Rs.3500/-
01387 23241 27181 31306 44271
49881 77958 89501 93053 94083
4th Prize Rs.200/-
0207 1449 2791 3346 5518
5904 6965 7174 8797 9136
5th Prize Rs.100/-
0102 0351 0688 1120 2976
3661 4835 5437 7788 8697
6th Prize Rs.50/-
0281 2256 3746 5344 7052 8331
0342 2338 3812 5496 7076 8377
0672 2366 3818 5500 7138 8632
0822 2415 4088 5816 7146 8648
0876 2481 4196 5969 7153 8667
0927 2586 4203 6041 7286 8684
1119 2683 4211 6061 7362 9146
1203 2685 4225 6318 7368 9332
1264 2709 4425 6361 7465 9372
1354 2762 4741 6418 7824 9533
1356 2824 4850 6688 7936 9535
1413 3154 4944 6706 7977 9663
1483 3423 4946 6732 8054 9715
1529 3424 5079 6759 8073 9811
1530 3473 5162 6777 8144 9814
1845 3581 5209 6790 8281
1936 3656 5331 6963 8317

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 226184
2nd Prize Rs.7000/- 47144
3rd Prize Rs.3500/-
05630 12696 16698 20957 44293
56351 56436 62049 91152 95061
4th Prize Rs.200/-
1995 2042 2521 2904 3015
4285 8217 8479 8824 9592
5th Prize Rs.100/-
2731 3873 4041 4319 4531
5118 6811 6940 7381 8712
6th Prize Rs.50/-
0228 2309 3903 5262 6617 8657
0342 2321 3921 5346 6654 8697
0420 2390 4025 5397 6657 8698
0499 2435 4049 5423 6923 8742
0520 2458 4073 5460 7050 8850
0551 2494 4181 5486 7210 9053
0628 2896 4353 5521 7261 9163
0756 2997 4419 5529 7452 9248
0881 3027 4635 5606 7869 9278
0972 3270 4639 5743 7943 9375
1080 3325 4656 5809 8049 9581
1149 3448 4706 5847 8193 9754
1230 3491 4708 5985 8303 9830
1345 3492 4745 6318 8436 9926
1729 3505 4859 6467 8487 9991
1905 3706 4908 6541 8551
2198 3886 5192 6562 8643

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462747
2nd Prize Rs.7000/- 24865
3rd Prize Rs.3500/-
00519 07031 08358 21159 25871
28947 37037 80900 91834 97098
4th Prize Rs.200/-
0021 1026 1385 3977 4415
5664 8171 8546 8694 9669
5th Prize Rs.100/-
0816 1474 1889 2963 4050
4231 4830 5153 7089 8094
6th Prize Rs.50/-
0016 1328 3562 5271 6705 8441
0105 1418 3749 5372 6737 8627
0268 1508 3827 5394 6756 8711
0272 1555 3880 5444 6788 8740
0387 1610 3925 5485 6831 8893
0431 1922 3990 5643 6852 8894
0615 1972 4105 5667 6885 8994
0778 2013 4189 5786 6920 9001
0853 2147 4286 5806 7002 9033
0907 2423 4328 5861 7117 9065
0966 2495 4362 5877 7148 9117
0996 2728 4465 5989 7184 9242
1020 2839 4466 6072 7457 9741
1021 2924 4757 6326 7611 9810
1132 3191 4987 6378 7664 9980
1172 3379 5171 6587 8115
1193 3503 5231 6684 8363

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 745691
2nd Prize Rs.7000/- 35168
3rd Prize Rs.3500/-
00903 08956 32734 33660 37338
39704 47801 80671 86162 94832
4th Prize Rs.200/-
0256 1992 3217 4260 4894
5561 6679 8032 8687 9168
5th Prize Rs.100/-
0521 0596 1179 1562 3371
6300 7094 7478 9213 9912
6th Prize Rs.50/-
0225 1404 3070 5117 6275 8373
0247 1608 3174 5151 6303 8446
0250 1623 3202 5260 6639 8587
0314 1783 3218 5337 6884 8851
0350 2124 3332 5524 7005 8931
0411 2285 3483 5525 7022 8942
0563 2338 3545 5604 7058 9097
0662 2345 3619 5621 7154 9140
0896 2456 3951 5629 7374 9167
1033 2465 4144 5711 7394 9258
1043 2539 4207 5743 7398 9284
1092 2675 4363 5872 7507 9389
1142 2765 4423 5980 7646 9479
1154 2830 4543 6064 7792 9521
1218 2881 4582 6093 7884 9814
1228 3020 4741 6121 7996
1285 3064 5004 6258 8187

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 948899
2nd Prize Rs.7000/- 72718
3rd Prize Rs.3500/-
15646 26438 37418 48546 59586
59814 61437 72196 83655 94910
4th Prize Rs.200/-
0654 3033 3180 4299 5564
5606 5772 7556 8259 8423
5th Prize Rs.100/-
0023 0395 0850 1482 2952
5283 6207 8695 9855 9870
6th Prize Rs.50/-
0144 1589 3591 4681 6573 8839
0146 1634 3750 4882 6598 8966
0251 1775 3777 4902 6927 9029
0285 1883 3839 4917 6985 9075
0530 2159 3936 5011 7235 9124
0553 2182 4081 5098 7296 9189
0633 2241 4221 5201 7323 9372
0638 2423 4230 5224 7358 9468
0664 2436 4258 5309 7460 9502
0698 2593 4328 5311 7500 9508
0869 2830 4395 5383 7763 9643
0918 2868 4426 5859 8292 9685
1107 2896 4444 5952 8311 9776
1142 3087 4486 6328 8390 9891
1336 3194 4562 6350 8575 9941
1466 3369 4574 6405 8694
1519 3419 4635 6559 8792

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 469772
2nd Prize Rs.7000/- 93405
3rd Prize Rs.3500/-
14101 14673 25142 25931 36639
47608 58987 69318 71494 82638
4th Prize Rs.200/-
0721 1148 4181 5383 5599
6278 7453 7662 8433 8774
5th Prize Rs.100/-
0806 1110 1705 1722 2672
4477 4686 6001 8980 9371
6th Prize Rs.50/-
0074 1830 4060 5226 7287 8222
0116 1841 4071 5294 7293 8237
0290 1907 4161 5486 7449 8238
0353 1957 4230 5633 7528 8489
0506 1973 4233 5946 7572 8707
0714 2007 4239 5978 7592 9370
0990 2151 4367 6218 7594 9557
1026 2435 4490 6298 7604 9608
1101 2533 4663 6299 7744 9624
1316 2580 4698 6380 7746 9687
1400 2635 4790 6550 7783 9821
1529 2689 4861 6604 7872 9834
1613 2909 4899 6683 8014 9862
1759 2911 5021 6856 8087 9921
1779 3236 5067 6914 8113 9969
1800 3796 5179 7003 8140
1827 3972 5197 7025 8168



పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పిస్తున్న ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి మురళీకృష్ణ

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## రైల్వేలో ఘనంగా పోలీసు సంస్మరణ దినోత్సవం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ మురళీ కృష్ణ అన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ సమీపంలోని ఆర్‌పిఎఫ్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో డిఎస్‌సి మురళీకృష్ణ,డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులుతో ఆర్‌పిఎఫ్ దళం స్మృతి పెరేడ్ నిర్వహించి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌సి మురళీకృష్ణ మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దులో 1959అక్టోబరు 21న అక్సాయిచిన్ ప్రాంతంలో పదహారు వేల అడుగుల ఎత్తులో రక్తం గడ్డ కట్టే మంచు పర్వతాల మధ్య ఉండే లడక్ జిల్లాలోని లేహ్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న భారత జవాన్‌లపై చైనా సైనికులు దాడి చేయడంతో మన దేశానికి చెందిన 11మంది జవాన్లు మృతి చెందారన్నారు. నాటి నుంచి వారి పోలీసుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రైల్వే ప్రయాణికుల ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు ఆర్‌పిఎఫ్ దళం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. గత ఏడాది సెప్టెంబరు 1 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31 మధ్య 14మంది ఆర్‌పిఎఫ్ దళం సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, రేణిగుంట సహాయ కమీషనర్‌లు,ఆర్‌పిఎఫ్ దళం,డీజిల్ షెడ్ కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ను విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.ఢిల్లీ పర్యటన ముగించుకొని విజయవాడ చేరుకున్న మంత్రి ...అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగ వీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్ళి ఆయన్ను పరామరి ్శంచారు.ఆరోగ్య పరిస్థితిని అడిగా తెలుసుకున్నారు.వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో కలపండి

**- టిటిడి ఇఒ శ్యామలరావుకు నవీన్ వినతి**

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కాలి నడకన తిరుమలకు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో వచ్చే యాత్రికుల లగేజీబ్యాగులను సురక్షితంగా తరలించడంలో, తిరుమలలో బ్యాగులను తిరిగి అప్పగించడంలో ప్రధానంగా సేవలందిస్తున్న లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో చేర్చాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన టిటిడి ఇఒ శ్యామాలరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలినడకన నడచిచ్చే భక్తుల లగేజీలను భద్రంగా చేర్చడంలో 350మంది కార్మికులు గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. 10వేల రూపాయలు జీతంతో కాలం వెల్లబుస్తున్నారని, వీరిని లక్ష్మీశ్రీనివాసమేన్‌పవర్‌కార్పొరేషన్‌లో విలీనం చేయాలని కోరారు.

# మూడేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తికి కృషి



మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకీ సాగు రుణాలు అందించాలి**

**నేర రహిత జిల్లాగా ఏలూరును రూపొందించండి**

**అధికారులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఏలూరు, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన ప్రతి కౌలు రైతుకి రుణ అర్హత కార్డులు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సమాచార పౌర కుటుంబాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీకె.ప్రతాప్ శివ కిషోర్ , జెసి.ధాత్రి రెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 18,300 మంది కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులు అందించామని తెలియజేయగా ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ రాష్ట్రంలో 90శాతానికి పైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారని ఆరుగాలం శ్రమించి ఆహార ధాన్యాలు పండిస్తున్నారన్నారు. సాగు చేసేందుకు బ్యాంకుల నుండి ఋణాలు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారలను ఆశ్రయిస్తున్నారని ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంటను పూర్తిగా కోల్పోయి భీమా సొమ్ము అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతు చట్టంలో మార్పు తీసుకుని వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేశానికే ధాన్యగారమని రాష్ట్రంలో రైతులకు ఎటువంటి కష్టం రాకుండగా చూడవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.రానున్న ఖరీఫ్ నుండి భూ యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలురైతుల సంక్షేమానికి కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నా మన్నారు. కొంతమది కౌలు రైతులకే ఋణ అర్హత కార్డులు అందించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకోకుండా అర్హులైన ఎంతమంది కౌలు రైతులు ఉంటే అందరికీ ఋణ అర్హత కార్డులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో నిజంగా సాగుచేసే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి బ్యాంకుల నుండి ఋణాలు అందించడం పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంట నష్టాలకు భీమ పరిహారం అందిస్తామన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలలో యాంత్రీకరణ విధానాన్ని ప్రోత్స హించడం ద్వారా సాగులో ఖర్చు తగ్గించడంతోపాటు సమయం ఆధా అధిక దిగుబడి సాధించవచ్చని రైతులను ఈ దిశగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఫామాయిల్, కోకో పంటలకు అనువైన వాతావరణం పరిస్థితులు ఉన్నాయని వీటి సాగుకు రైతులకు మరింత ప్రోత్సహించాలన్నారు. తెలుగు ప్రజల చిరకాల కోరిక, కలఐన పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్దితో ఉన్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.జిల్లాలో ఎన్నో అపార వనరులు ఉన్నాయని వాటిని ఉపయోగించి జిల్లాని పారిశ్రామికంగా కూడా అగ్రస్థానంలో నిలపాడంతోపటు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుస్థాయిలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన పెట్టుబడులు తీసుకురావడంతో యువతను ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏలూరు నగరానికి సంబంధించి ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రి పారిశుధ్యం , త్రాగునీరు అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని మంత్రి అధికారులకు సూచించారు.

జిల్లా అభివృద్ధి దిశగా ప్రతి నియోజకవర్గంలో రానున్న ఐదేళ్ళలో ఏటా చేపట్టవల్సిన అభివృద్ధి కార్యాక్రమాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపంపిణి వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉచిత ఇసుక ప్రభుత్వ విధానమని సొంత అవసరాలకు ఉచితంగా నూరు శాతం సరఫరా కావాలని ఉచిత ఇసుకను వ్యాపారం చేసేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉద్యోగుల నగదు రహిత వైద్యానికి సీలింగ్ పెంపు ఏదీ?

**- ప్రముఖ ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లో చేర్చేదెప్పుడు..**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు 7వేల మంది వరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలంది స్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యంబారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు ,పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగు రాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్‌ఎప్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటులోకి తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవలదించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెట్టాలని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుస్తున్నారు. ఇదే విషయంగా గతంలో ఉన్న టిటిడి పాలకమండలిని ,అధికారులను కలసి పలు దఫాలుగా విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగ వర్గాల ఆవేదన. శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు. ఇలా గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. ఇఎచ్ ఎఫ్‌లో అన్ని ఆస్పత్రుల్లో ఓపి సేవలు ప్రవేశ పెట్టాలని, టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులతోబాటు ఆయుర్వేద ఆస్పత్రిలో ఉద్యోగుల కోసం ప్రత్యేక ఓపి విభాగాన్ని, సీనియర్ వైద్యులను, పరీక్షలకోసం ల్యాబ్‌లను, ఎక్స్ రే, స్కానింగ్ విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. టిటిడి కేంద్రీయ ఆస్పత్రిలో అవసరమైన మందులను, నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచి మందుల కొరత లేకుండా చూడాలన్నారు.

# ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి బిసి సంక్షేమ మంత్రి సవిత రూ.5 లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళిశాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదిత్ సింగ్‌ను ఆదేశించాలని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచురీ ప్యానెల్ ప్యాక్టరీ ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో ఇంటరన విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసినిప్పంటించిన ఘటనల విద్యార్థినీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందుతుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందుతుడిపై విచారణ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా ఉండేలా మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యారినతని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంఅండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.5లక్షల మేర ఎక్స్ గ్రోషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్‌ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రైల్వేకు దానా ఎఫెక్ట్

## నేటి నుంచి తూర్పు వెళ్లే అనేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** దాన తుఫాన్ ప్రభావంతో నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి తూర్పు వెళ్ళే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న బుధవారం 18రైలు సర్వీసులను,24న గురువారం 37రైలు సర్వీసులను,25న శుక్రవారం 14రైలు సర్వీసులను,26న శనివారం మరో రైలు సర్వీసును,27న ఆదివారంతో కలిపి మొత్తం ఐదురోజుల్లో 71రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికులు తమకు సంబంధించిన పూర్తి వివరాలను సమీప రైల్వేస్టేషన్లలోని విచారణ కేంద్రాలకు వెళ్ళి సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

# రాజకీయ కక్షలతో యువకుడి హత్య

**టిడిపి కార్యకర్తను అంతమొందించిన వైఎస్సార్సీ శ్రేణులు, రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత, హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్పీ**

**చిల్లకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు పంచాయితీలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన స్వల్ప వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ నేపథ్యంలో యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. దీంతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వివరాల మేరకు ముత్యాలపాడు గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ మహిళను సోమవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నారపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి దూషించాడు. అదే సమయంలో అక్కడ ఉన్న టిడిపి నాయకుడు నారపరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంకటకృష్ణారెడ్డిని మందలించడంతో ఇద్దరి మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. అదే సమయంలో స్థానిక ఎస్సి కాలనీకి చెందిన గెద్దెల చిరంజీవి, నాగసాల సురేంద్ర ఇద్దరి మధ్య జరిగిన గొడవను తీసే ప్రయత్నం చేశారు. వెంకటకృష్ణారెడ్డి వైసిపి నేతలకు గొడవ



విషయంపై ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఈ క్రమంలో కట్టరామిరెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి మరికొందరు వ్యక్తులు రాడ్లు, కర్రలతో అక్కడకు చేరుకుని శ్రీధర్ రెడ్డిని, చిరంజీవి, సురేంద్రలపై దాడి చేసి గాయపరిచారు. శ్రీధర్ రెడ్డి మద్దతుదారులైన టిడిపి కార్యకర్తలు మల్లవరపు హరిప్రసాద్, చెలగల కాటయ్య మరికొందరు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ వైద్య శాలకు తరలించారు. సురేంద్రను అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి వద్దకు వెళ్ళిన కాటయ్య, హరిప్రసాద్ తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఇంటి వద్ద నిద్రిస్తుండగా వైసిపికి చెందిన వారు వచ్చి ఇంటి కిటికీలు పగలకొట్టి నిద్రపోతున్న కాటయ్య, హరిప్రసాదులపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు చెలరేగడంతో నిద్రలోంచి తేరుకొని బయటకి వచ్చేందుకు ప్రయత్నించగా వారి ఇద్దరిపై వైసిపి మూకలు దాడికి పాల్పడ్డారు. వారిలో కాటయ్య తప్పించుకోగా, మల్లవరపు హరిప్రసాద్ కింద పడిపోవడంతో వారు తీసుకొచ్చిన రాడ్లు, కర్రలతో విచక్షణ రహితంగా కొట్టి చంపేసారు. స్థానికులు ఆత్రుతగా హరిప్రసాద్‌ను వైద్యం కోసం గూడూరు ప్రాంతీయ వైద్యశాల తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గూడూరు డిఎస్పి వి. రమణకుమార్, సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబులు సిబ్బందితో కలిసి సంఘలన స్థలానికి చేరుకున్నారు.

# తిరుమల సమాచారం

## సేవాభావంతో భక్తులకు మెరుగైన సేవలు

- టిటిడి ఇఒను అభినందించిన కంచి పీఠాధిపతి



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామిని మంగళవారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి లోని వినాయకనగర్‌క్వార్టర్స్‌లో ఉన్న కంచిమఠంలో స్వామి వేంచేయడంతో ఇఒ కలిసి పండ్లు, పుష్పాలు సమర్పించుకున్నారు. టిటిడిలో లడ్డూల నాణ్యత, నాణ్యతతో నెయ్యిని సరఫరా చేసుకోవడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడం వంటివాటిని విజయేంద్రసరస్వతి స్వామి తెలుసుకుని ఇఒను అభినందించారు.

## తిరుమలలో ఓ మోస్తరు వర్షం



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో మంగళవారం సాయంత్రం తిరుమలలోమోస్తరగూ వర్షం కురిసింది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీయడంతో సోమవారం తెల్లవారుజాము వర్షంకురిసింది. మంగళవారం సాయంత్రం చిరు జల్లులతో మొదలైన వర్షం ఓమోస్తరుగా కురిసింది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం˘నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు.




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అవార్డు అందుకుంటున్న తిరుపతి ఐఐటి ప్రతినిధి బృందం

# డ్రోన్ టెక్నాలజీ నాలెడ్జ్ పార్టనర్‌గా తిరుపతి ఐఐటి

**- రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం**

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటి సేవలను అందించుటకు ఆ సంస్థ ప్రతినిధులుసుముఖత చూపగా సద్వినియోగం చేసుకోనుటకు ప్రభుత్వం ముందుకు వచ్చి స్వాగతించింది. ఆమోదించింది ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డ్రోన్ టెక్నాలజీ నాలేడ్జ్ కార్యక్రమాల్లో పార్టనర్‌గా తిరుపతి ఐఐటిని తీసుకొనుటకు ఒప్పందం కుదిరినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. ఇది శుభ సూచకమని తిరుపతి ఐఐటి సేవా రంగంలో గుర్తింపుకు నిదర్శనం అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి దాని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ మరియు ఏపి డ్రోన్ కార్పొరేషన్ ప్రభుత్వంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని సత్యనారాయణ వివరించారు.ఈ సహాకారంనావిక్ ఇంటిగ్రేషన్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ,స్టార్టప్ సపోర్ట్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించటం వంటి కీలక రంగాల్లో సాంకేతిక అభివృద్ధికి దృష్టి పెడుతుందని వివరించారు. ఈ ఒప్పందం ఉమ్మడి పరిశోధనల కార్యక్రమాల్లో ఽకూడా ఉపయోగపడుతుందని వివరించారు.పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేయటానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు.తిరుపతి ఐఐటి సాంకేతిక పురోగతులతో పాటు ఆవిష్కరణలకు లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. అమరావతిలో మంగళవారం జరిగిన 'డ్రోన్ కాన్ఫరెన్సులో' తిరుపతి ఐఐటికి చెందిన సుమారు 15 మంది విద్యార్థులు, 8 మంది అధ్యాపకులు హ్యాక్‌థాన్‌లో పాల్గొన్నారు. ప్రాజెక్టు టైటిల్‌లో ఒకటైన 'ప్రకృతి విపత్తుల సమయంలో నెట్‌వర్క్‌ని పునరుద్దరించటానికి ఏరియల్ బేస్ స్టేషన్'ను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సర్వేంద్రనాథ్ అభివృద్ధి చేసారు.దానిని ప్రదర్శించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించిన పాలకులుఅ వార్డు ప్రకటించారు.ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాత్సవ, సిఇఒ మెజర్ జనరల్ రాజేంద్రన్ హాజరయ్యారు. శ్రీకాళహస్తికి సమీపంలో 2014లో అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటి,ఐసర్‌లను శ్రీకాళహస్తికి సమీపంలో ఏర్పాటుకు నిర్ణయించారు. మంగళవారం సమావేశంలో తాను వేసిన విత్తనం చెట్టుగా మారుతుందని భవిష్యత్తులో ఇది పెద్ద మాన్లుగా మారుతాయనే ఆశాభావాన్ని చంద్రబాబునాయుడు వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాగా ఈ సమ్మిట్‌లో ఽకేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లకు సహకారం అందించండి

కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు మంత్రి నారాయణ ప్రతిపాదనలు

**సచివాలయం. అక్టోబర్ 22. ప్రబాతవార్త:** విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ఏపీ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కోరారు. ఢీల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంత్రి నారాయణ భేటి అయ్యి పలు అంశాలుపై చర్చించారు. 2014. 2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయంలోనే విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో లైన్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్దం చేశామన్నారు. 2015వ సంవత్సరంలో డీపి ఆర్‌లు కూడా సిద్దం అయ్యాయని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయాన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మ్రుటో రైల్ ప్రాజెక్టు లను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ఈ ప్రాజక్టులకు సంబంధించి నూతన నివేదికలతో పాటు ప్రతిపాదనలతో కూడిన పూర్తి వివరాలను కేంద్ర మంత్రికి అందచేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. మరో వైపు విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్టు కేంద్ర మంత్రికి ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. మరో వైపు అమృత్ 2 పథకం అమలుపైనా కేంద్ర, రాష్ట్రాల మధ్య చర్చ జరిగింది. అమృత్ 2 పథకం కింద రాష్ట్రంలోని పలు మున్సిపాల్టిల్లో వివిద అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గత వైసీపీ ప్రభుత్వం కొనసాగించ లేదన్నారు. పైగా అమృత్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా కూడా విడుదల చేయక పోవటంతో ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు.

వార్త

విస్తృత అధ్యయనం కంటే ప్రయోజనకరమైన పఠనమే మనిషికి అపార ప్రతిభావంతుడిగా రూపొందిస్తుంది.

-గౌతమ బుద్ధుడు

# అవినీతిని నిర్మూలించలేమా?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు చేశారు, చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కానీఏదో ఒకరూపంలో అవినీతి అంతకంతకు పెరుగుతున్నదే తప్పత తగ్గడం లేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా కానీ తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు పదేపదే పాలకులు ప్రకటిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి వేసేందుకు నడుంబిగించినట్లు చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో అవినీతి పెరిగిపోతున్నది. కిందిస్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి వలపన్ని పట్టుకొని కొన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి వినపడదు, కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, వనరుల తాహతును పరిగణనలోకి తీసుకొని ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువుచేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకుంటున్నట్లు ఏ పరిస్థితుల్లోనూ వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి పాలకులు కొంత కష్టపడాల్సివస్తుంది. ఇది ఉన్నతస్థాయిలో పేరుకుపోయిఉంది. కోట్లాది రూపాయలు చేతులు మారినా ఏవో ఆరోపణలే తప్ప నిర్దిష్టమైన రుజువులతో వెలుగు చూసే అవకాశం లేకుండాపోతున్నది. ఇక మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలముందు వికృతరూపం ధరించినాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అవినీతే ఆనోట, ఈనోట పడి విస్తృతంగా ప్రచారమై ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేసింది. గతంలో పాలించిన నేతల్లో కొందరు ఎంతటి అప్రతిష్టపాలైనారోబహిరంగ రహస్యమే. ఇక శాఖాపరంగా జరుగుతున్న అవినీతిగూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఈ అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్షీపతులు కావాలనే దురాశ ఉన్నతస్థాయిలో పెరగడం కొందరి అధికారుల్లో ఆశలు మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యతగలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. రాజకీయ అండదండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. ఈ విషయంలో పాలకులు చెప్పున్న మాటలు, చేతల్లో ఆచరించకపోవడంతో అవినీతికి అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. దిగజారిపోతున్న మానవతా విలువల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. రెవెన్యూశాఖతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగాలేదు. ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. ఇక ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కరవులు వచ్చినా, వరదలు వచ్చినా, చివరకు సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ అవినీతిపరుకుల కల్పతరువుగా మారిపోతున్నాయి. ఈఅవినీతిని నిరోధించేందుకు అధికారులున్నా ఊదురుగొట్టంవాడు ఉదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాల్లో ఉన్న లొసుగులు, దర్యాప్తులో జరుగుతున్న జాప్యం అవినీతిపరులకు కల్పతరువుగా మారుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగస్తులనే వలవేసి పట్టుకుంటున్నారే తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లే సాహసం చేయడం లేదు. అందుకు చట్టపరంగా వారికి ఉన్న ఇబ్బందులు వారికిఉన్నాయి. ఈ అవినీతి కొంతవరకైనా నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే పైస్థాయి నుంచే ఈ శుద్ధి ప్రారంభించాలి. పెద్ద పెద్ద పదవుల్లో కీలకస్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయభక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఆప్రభావం కొంత కాలం కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్న భయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో నేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితులకు భిన్నంగాలేదు. అయితే తెలుగు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. యేటా వేలాదిరూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. ఇందులో ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్నిపాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులుతెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అవినీతిని అదుపు చేయకుంటే ఎన్నివేల కోట్లఅప్పులు తెచ్చుకున్నా పన్నులరూపేణా ప్రజలముక్కు పిండి కోట్ల రూపాయలు వసూలు చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

జీవితం అంతకంతకు తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## ఎన్నికల సంఘం చొరవ చూపాలి

మన ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఈఅక్రమాల్లో అధికారపార్టీ ప్రమేయం అధికంగా ఉండటం, కేసులు నమోదు చేసినా, ఆ కేసు లుపరిష్కారం కావడంలేదు. ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. 2017సంవత్సరంలో నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రిపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు ఎన్నికల సంఘం కేసు నమోదు చేయించినప్పటికీ ఆ కేసు పరిష్కారం కాలేదు. అలాగే 2021లో తిరుపతి లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం దర్యాప్తులో అక్రమాలు జరిగినట్లు బయటపడింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పాడిరైతుకు భరోసా ఇవ్వాలి

ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత ప్రథమ స్థానంలో ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షల మంది పాడిని కుటీర పరిశ్రమగా చేపట్టి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో అధిక శాతం మహిళలు ఉన్నారు. అసంఘటిత రంగం కావడంతో బ్యాంకులు కూడా వీరికి రుణాలు అంత సులువుగా మంజూరుచేయడం లేదు. తీరాఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పాలను ఉత్పత్తి చేసినా వారికి గిట్టుబాటు ధర లభించడంలేదు. పాడి రైతులకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేటజిల్లా

## కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

పదకొండువేల అరవై రెండు టీచర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసిఅటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చారు. కొత్త టీచర్లతో కలిపి రాష్ట్రంలో 1.20 లక్షలమంది ఉపాధ్యాయులున్నారు. ఇటీవల టీచర్ల ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవివిరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15వేల ఖాళీలు ఉన్నాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఆలోచించండి!

మొబైల్ ఫోన్ అనేది నేడు మన జీవితంలో ఒక భాగం అయిపోయింది. ఇంట్లోనే కూర్చుని మొబైల్ ద్వారా మనకి కావలసినవి పొందుతున్నాం. మొబైల్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతేనష్టాలు కూడాఉన్నాయి. మన అవసరమైనంతవరకు సరైన విధంగా ఈమొబైల్‌ని వాడాలి. లేకపోతే చిక్కులోపడతాం. ఆర్థికంగా, మానసికంగా ఆరోగ్యపరంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడతాం. కాబట్టి టెక్నాలజీని స్మార్ట్‌గా ఉపయోగించాలి. ఏ విధమైన ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా తప్పటడుగులు వేయకుండా మన అవసరాలకు, జ్ఞాన సముపార్జనకు, అనుబంధాలకు ఉపయోగిస్తే ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా జీవనం సాగిపోతుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కారుణ్య నియామకాలు చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ సిబ్బందికి కారుణ్య నియామకాలను ఇచ్చే విధంగా ఈ విధానాన్ని విద్యాశాఖ అడాప్ట్ చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. సుమారు 21 మంది మోడల్ స్కూల్స్ రెగ్యులర్ ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలతోనూ, రహదారి ప్రమాదాల్లోనూ, కొవిడ్ సమయంలో రెగ్యులర్‌సర్వీసులో ఉండగా చనిపోయారు. వాళ్ల కుటుంబాలకు విద్యాశాఖలో, విద్యాశాఖ అనుబంధ కార్యాలయాల్లో లేదా జిల్లా యూనిట్‌గా కలెక్టరేట్ పరిధిలో లేదా గ్రామ, వార్డు సచివాలయంలో అర్హత గల కుటుంబాల్లో ఒక వ్యక్తికిఉద్యోగ నియామకాలు అందించాలని కుటుంబాలు అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాయి. ఒకఉద్యోగి చనిపోయినప్పుడు ఆ కుటుంబంలో ఒకరికి అర్హత గల కారుణ్య నియామకం ఇవ్వాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

## న్యాయదేవతకు కొత్త రూపం

సుప్రీంకోర్టు వారు న్యాయదేవతకు కొత్తరూపం ఇచ్చారు. కళ్లకు గంతలుగా కట్టిన నల్లరిబ్బన్ తీసివేశారు. చేతిలో ఉన్న ఖడ్గాన్ని తొలగించి భారత రాజ్యాంగ ప్రతిని పెట్టారు. ఇది ఒట్టి అలంకరణేనా లేకఇందులో అంతర్థం ఏమైనా ఉన్నదా? ఇంతవరకు మన న్యాయదేవత సాక్ష్యాలను వినడమే గాని కళ్లతో వాస్తవ పరిస్థితుల్ని చూసి చలించిన పాపాన పోలేదు . ఇప్పుడు చెవులకు తోడు కళ్లు కూడా కలిశాయి. కాబట్టి అందులోనూ పవిత్రమైన రాజ్యాంగం చేత నుండగా ఇంకా మనకేల దిగులు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆకలి లేని ప్రపంచ నిర్మాణ లక్ష్యం సాధ్యమేనా?

'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగ మైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈనివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది.

జి.కిషోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సర కాలంలో పేదరికస్థాయిని నిర్ధారించటానికి, ఆకలి తీరుతెన్నులు కొలవటానికి ప్రపంచ ఆకలి సూచీ (జిహెచ్ఐ) అనేది ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తున్నారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన "గోబల్ హంగర్ ఇండెక్స్"నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచ వ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ఈ నివేదిక రూపొందించబడుతుంది. ఐర్లాండ్‌కు చెందిన 'కన్‌సర్న్ వరల్డ్‌వైడ్,' జర్మనీకు చెందిన వెల్త్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మ పరిశీలన అనంతరం, నిపుణుల సమూహంతో తయారుచేసి, 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ "గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2024"ను 19వ ఎడిషన్‌గా విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆరోగ్యసంస్థ, యునిసెఫ్, ఎఫ్ఏఓ, డిహెచ్ఎస్, యుఎన్ఐజిహెచ్ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయని నివేదికలో పేర్కొన్నారు. ఆకలి సూచీ తీవ్రతను 100పాయింట్ల స్కేలు ప్రాతిపదికను నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' వుంటే ఆకలి లేని పరిస్థితులు, '100' వుంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని వున్నట్లుగా భావిస్తారు. ఈస్కోరు 9.9 లేదా అంత కంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' వుందని, 20-34.9 మధ్యవుంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50లేదా అంతకంటే ఎక్కువ స్కోర్, నమోదైతే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఆహారం సరిపడినంతగా దొరకకపోవటం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్), 5సంవత్సరాలలోపు పిల్లలలో ఎత్తుకుతగ్గ బరువు లేకపోవటం (చైల్డ్ స్టంటింగ్), 5సంవత్సరాలలోపు పిల్లలలో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవటం (చైల్డ్ వాస్టింగ్), 5సంవత్సరాలలోపు సరిపడ పోషకాహారలేమి వలన, అనారోగ్యకరమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటి)వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ' (జిహెచ్ఐ)ను లెక్కిస్తారు. వెయిటేజ్ పరంగా విశ్లేషించినప్పుడు, హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టంటింగ్‌కు 1/6, చైల్డ్‌వాస్టింగ్‌కు 1/6, శిశు మరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది. 127 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 27.3 హంగర్ స్కోరుతో భారతదేశం 105వ స్థానంలో నిలిచింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 41దేశాల జాబితాలో భారతదేశం చేరటంశోచనీయం. మొత్తం 127 దేశాల జాబితాలో 5 సంవత్సరాలలోపు పిల్లలలో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవటమనే సూచిక (చైల్డ్ స్టంటింగ్)లో 35.5 శాతంగా నమోదై అత్యధిక స్థాయిలో నిలవటం ఆందోళనకరం. పిల్లల పోషకాహార లేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15 శాతం కంటే ఎక్కువ వుంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్‌వాస్టింగ్ సూచికలో 18.7 శాతంగా నమోదై, పోషకాహారలోప తీవ్రతను ప్రతిబింబించింది. 5సంవత్సరాలలోపు శిశుమరణాల రేటు 2.9 శాతంగా నమోదైంది. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత



ఉగాండా, మొజాంబిక్, జింబాబ్వే, పాకిస్తాన్, నైజీరియా, సూడాన్, జాంబియా వంటి 22 దేశాలు మాత్రమే ఉండటం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన చైనా (4), శ్రీలంక (56), నేపాల్ (68), బంగ్లాదేశ్ (84) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 36 దేశాలు అత్యంత ప్రమాదకరస్థాయిలోను, 6దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. అంతర్జాతీయ ఆకలి సూచీ స్కోరు ప్రపంచ వ్యాప్తంగా పరిగణించినప్పుడు 18.3శాతంగా ఉంది. పౌష్టికాహారలోపం ఉన్న ప్రజలసంఖ్య క్రమేపి పెరిగి సుమారు 733మిలియన్ల స్థాయికి చేరిందని, 2.8బిలియన్ మేర ప్రజానీకం ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారని నివేదిక ఉటంకించింది. అంతర్జాతీయ సంఘర్షణలు, వాతావరణ మార్పులు, గాజా, సూడాన్‌లో నెలకొని ఉన్న యుద్ధపరిస్థితులు, కాంగో, హయతి, మాలి, సిరియా వంటి దేశాలలో నెలకొని ఉన్న అంతర్గత ఘర్షణవంటి సవాళ్లు ఈ స్తబ్దతకు కారణాలన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గతంలో గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం కొద్దిమంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించటం అర్థరహితమని ఆరోపించింది. నివేదికపై ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3శాతంగా, చైల్డ్ స్టంటింగ్ 35.5 శాతంగా ఉంది. ఎస్ఓఎఫ్ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్లమంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తెల్పింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక-2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్', రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలనుఅందించేందుకు 'ప్రధానమంత్రి మాతృవందనయోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్ధిదారులకు అందించేందుకునిర్దేశించిన 'జాతీయఆహారభద్రతాచట్టం', బడిపిల్లలకు 'మధ్యాహ్న భోజన పథకం', ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి 'ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన' వంటి వివిధ పథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచేప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భాటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలిసూచీలో భారతదేశ స్థానంబహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించటానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి)లో భాగమనేది విస్మరించలేం. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి సాధించకుండా, 'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగమైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీవిధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది. ●

# రహస్య కెమెరాల అభద్రతలో మహిళలు

డా. చిట్యాల రవీందర్

సమాజంలో మహిళల భద్రతా సమస్యలు విస్తారంగా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాల అమరిక. ఆ విధంగా వీడియోలు రికార్డు చేసి, ప్రతిఫలం లేకుంటే బట్టబయలు చేస్తామని మహిళలను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే సంఘటనలు వేగంగా పెరుగుతున్నాయి. రహస్యకెమెరాల గురించి భద్రతాచర్యల గురించి తెలుసుకోవాల్సిన అసవరం ఎంతైనా ఉంది. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను అమర్చటం దురదృష్టకరం. ఈ కెమెరాలు మహిళల ఏకాంతాన్ని భంగపరుస్తాయి. వారికి నిత్యజీవితంలో భయాన్ని పెంచుతాయి. రహస్యంగా వీడియోలుతీసి, వాటిని బట్టబయలు చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే దుర్మార్గపు చర్యలవల్ల, దురాచారం వలన మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా సతమతమవుతున్నారు. 2023లో దేశవ్యాప్తంగా 200కి పైగా రహస్య కెమెరాల వ్యవహారాలు పోలీసులు నమోదు చేశారు. వీటిలో 50శాతం సంఘటనలు హోటల్స్‌లో, 30 శాతం ట్రైల్ రూమ్స్‌లో, 20 శాతం ఇతర ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగాయి. 2023లో మొదటి అర్థభాగంలో 80 హోటల్ సంఘటనలు, 60 ట్రైల్‌రూమ్స్ సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. 2023లో ముంబైలో 25 రహస్య కెమెరాల కేసులు నమోదుకాగా, ఢిల్లీలో 30, బెంగళూరులో 20, హైదరాబాద్‌లో 15 కేసులు నమోదయ్యాయి. 2022తో పోల్చుకుంటే 2023లో 35శాతం కంటే ఎక్కువ రహస్య కెమెరాల సంఘటనలు పెరిగాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అనేక భద్రతాచర్యలు తీసుకోవడం అవసరం. ప్రతిహోటల్, షాపింగ్‌మాల్స్‌లో మెరుగైన సిసిటివి వ్యవస్థలు అమలు చేయడం ముఖ్యం. దీనివల్ల ఎవరు, ఎక్కడ, ఎప్పుడు ఏంచేశారో తెలుస్తుంది. ఈవిధంగా ట్రైల్ రూమ్స్, హోటల్‌రూమ్స్‌ను క్షుణ్ణంగా పర్యవేక్షించడం సులభం అవుతుంది. ట్రైల్స్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను గుర్తిం చేందుకు ప్రత్యేక డివైజ్‌లు అమర్చాలి. ఇవి కెమెరాల సిగ్నల్స్‌ను గుర్తించి అలారం చేస్తాయి. మహిళలకు రహస్య కెమెరాలను గుర్తించగల శిక్షణ అందించాలి. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారిభద్రతపై అవగాహన పెంచాలి. ప్రత్యేక మహిళా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలి. రహస్య కెమెరాల కేసులో శీఘ్రవిచారణ చేయాలి. ప్రభుత్వం రహస్య కెమెరాల అమరికను కఠిన నిబంధనల ద్వారా నియంత్రించాలి. దీనిద్వారా నేరస్తులకు గట్టిహెచ్చరిక ఇవ్వవొచ్చు. 2023లో పూణేలో ఒక మహిళను ఆమె హోటల్‌రూమ్‌లో రహస్య కెమెరాతో రికార్డు చేసి, ఆ వీడియోతో డబ్బులు డిమాండ్ చేయడం జరిగింది. ఆమె పోలీసులకు సమాచారం అందించగా నిందితులను పట్టుకున్నారు. ఇటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ భద్రతాచర్యలను పాటించాలి. ప్రస్తుత గణాం కాలు కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. కాబట్టి వీటిని తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం అనివార్యం. రహస్య కెమెరాల విషయంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, హోటల్స్, షాపింగ్ మాల్స్ కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోగలం. మహిళలకు సురక్షితమైన పరిసరాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ●

# సమీకృత గురుకులాలకు సమస్యలు, ప్రతిబంధకాలెన్నో!



కొల్లు మధుసూదనరావు

తెలంగాణ ప్రభుత్వం పేదవిద్యార్థులందరికీ అంతర్జాతీయస్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో 28అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం అత్యంత హర్షణీయం. నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సమీకృత గురుకులాలకు 20 ఎకరాల భూమి సమకూర్చడం, ఒక్కో పాఠశాలకు 125 కోట్ల రూపాయలు వెచ్చించడం ఒక్కొక్క పాఠశాలలో 2500మంది విద్యార్థులు అభ్యసించే అవకాశం కలదు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు సిబ్బందికి నివాస సౌకర్యాలు సమకూర్చడం తరగతిగదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, క్రీడా మైదానాలు, యాంపి థియోటర్ వంటి అధునాతన సౌకర్యాలు ఓపెన్ ఎయిర్ థియోటర్ ఏర్పాటు మొదలగు సమస్త సౌకర్యాలు కల్పించడం దేశానికే ఆదర్శవంతంగా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేయడం ముదవాహం. అయితే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో పాఠశాల విద్యావ్యవస్థ అనేక సమస్యల్ని, సవాళ్లని ఎదుర్కొంటుంది. అంతేకాదు సమీకృత గురుకులాలకు కూడా ఎన్నో ప్రతిబంధకాలు ఎదురయ్యే అవకాశముంది. వాటిన్నింటిని పరిష్కరించగలిగినప్పుడు మాత్రమే నూతన గురుకులాల వ్యవస్థ విజయవంతమయ్యే అవకాశముంటుంది. పేద విద్యార్థుల పాలిట పెన్నిధిగా భావించే ప్రభుత్వ పాఠశాలలు పలు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బాలల భవితవ్యానికి పట్టంకట్టే విద్యాహక్కు చట్టం అమలు కారణంగా మౌలిక సదుపాయాలు సమకూరతాయని ఆశించినప్పటికీ ఆశాభంగమే ఎదురైంది. ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో కనీస వసతి సౌకర్యాలు సమకూరక, సంక్లిష్ట, సంకులిత పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి, నిర్మాణాత్మక కార్యక్రమం చేపట్టడానికి అవసరమైన నిధులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలు, అసర్ నివేదికననుసరించి తెలంగాణలో 97 శాతం మాత్రమే పాఠశాలలో నమోదు అవుతున్నారు. వారిలో ఆరు నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు 30నుండి 40శాతం పాఠశాలలకు హాజరు కావడం లేదు. 14నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలు జాతీయంగా 13.2శాతం కాగా తెలంగాణలో 22.1 శాతం పాఠశాలలకు హాజరుకావడం లేదు. ఈ పరిస్థితిని అధిగమించాల్సిన అవసరం ఎంతైనాఉంది. మన రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత ప్రతికూల కారణంగా చదువు కొనసాగించలేని పేద విద్యార్థులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గురుకుల వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బిసి మైనారిటీ గురుకులాలు 981 ఉండగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన కస్తూరిబా విద్యాలయాలు 35, నవోదయ పాఠశాలలు 9 నిర్వహించబడుతున్నాయి. గురుకుల పాఠశాల వ్యవస్థ వేలాది మంది



విద్యార్థుల్ని తీర్చిదిద్దుతూ, అధునాతన సౌకర్యాలు సమకూర్చకపోయినా నాణ్యమైన విద్య అందిస్తూ మంచి పేరు, ప్రఖ్యాతి సాధించాయి. అయితే ఈ గురుకుల పాఠశాలలో కేవలం 349కి మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. 628 గురుకులాలు అద్దె చెల్లించలేకపోవడం ఇంటి యజమానులు తాళాలు వేసిన వైనాన్ని కూడా చూడాల్సిన విపత్కర పరిస్థితి ఏర్పడింది. ఇవికూడా ప్రభుత్వ గురుకులాలే. వీటిని సంరక్షించాల్సిన అవసరంఉంది. అంతేకాదువీటిని కూడా సమీకృత గురుకులాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని గుర్తించాలి. గతప్రభుత్వం రాష్ట్రంలో ఐదువేల పాఠశాలలు మూసివేశారని వెల్లడించింది. వీటిని పునఃప్రారంభించి గ్రామీణ పేదవిద్యార్థులందరికీ విద్యను అందించాలి. అంతేకాదు పాఠశాల విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలెన్నో అపరిష్కృతంగాఉన్నాయి. అయిదు డి.ఎ.ల బకాయిలు ఇవ్వాలి. పి.ఆర్.సి ప్రకటించాలి. ప్రైవేట్ కళాశాలలకు ఫీజురీయింబర్స్‌మెంట్ సంవత్సరాలుగా చెల్లించలేని కారణంగా వారుఆందోళన ఆరంభించారు. ఇలా ఎన్నోసమస్యలు పరిష్కరించాలి. అందుకు అవసరమైన నిధులు సమకూర్చాలి. ప్రభుత్వపాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా సమీకృత గురుకులాల్ని నెలకొల్పితే ప్రభుత్వపాఠశాలలో అభ్యసిస్తున్న పేద విద్యార్థులెందరినో పస్తులపాల్జేసి కొందరికిమాత్రం పంచభక్షపరమాన్నం వడ్డించినట్టుగా ఉంటుంది. సమీకృత గురుకులాలకు ఎదురయ్యే ప్రతిబంధకాలలో అతి ముఖ్యమైనది ఆర్థికవనరుల ఏర్పాటు, ప్రస్తుతం ప్రారంభించిన 28 పాఠశాలలకు రూ. 3,500 కోట్లు అవసరం ఉంటుంది. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే 119 పాఠశాలలకు రూ.14,875కోట్ల వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇంకా భూమి ధరకల్పితే రాష్ట్ర విద్యా బడ్జెట్ రూ.21,292కోట్ల కన్నా అధికంగా వ్యయంచేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికభారమే అవుతుంది. సమీకృత గురుకులాల్లో ఒక్కోదానిలో 2500మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్టు, నిర్మాణాలు, వసతి సౌకర్యాలు సమకూర్చనున్నారు. ఒక్కోనవోదయ పాఠశాలలో విద్యార్థులసంఖ్య కేవలం 550 మాత్రమే దానికి300 ఎకరాల భూమికేటాయించారు. 500 మంది విద్యార్థులతో గురుకులాల్ని నిర్వహించలేక భోజనం బాగాలేదని, వసతిసౌకర్యాలు సక్రమంగా లేవని విద్యార్థులు తరచుగాఆందోళన చేయడాన్ని మనం చూస్తూనే ఉన్నాం. ఆవాస విద్యాలయాలు 2500 మందితో నిర్వహించడం దుర్లభం పలుసమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంటుంది. దీనిపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. ఈ గురుకులాలు రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి తోడ్పడుతుందని భావిస్తే ఆశాభంగమే అవుతుంది. 28పాఠశాలలు ప్రారంభిస్తే అది కేవలం70వేలమంది విద్యార్థులకు, అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోగల 143 మిలియన్ల విద్యార్థుల్లో కేవలం2,97,500 మంది ఎంపిక చేయబడిన పేద విద్యార్థులకు తోడ్పడుతుంది. అవసరమైన ఆర్థికవనరులు ఏర్పాటు చేసుకొని సమీకృత గురుకులాల్నివిజయ వంతంగా విస్తరించి కొనసాగించగలిగితే తెలంగాణలో పాఠశాల విద్యార్థులకు కుల, మత, భాష, లింగ ఆర్థిక వ్యత్యాసాలు సామాజిక స్థాయి, భౌతిక మానసిక విభేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన విద్యావిధానాన్ని కొనసాగించే అవకాశముంటుంది. ●

## జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపిల వాగ్వాదం

# గ్లాస్‌సీసా పగులగొట్టిన టిఎంసి ఎంపి, చేతికి తీవ్రగాయాలు

### తదుపరి సమావేశానికి టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ సస్పెన్షన్

**న్యూఢిల్లీ,అక్టోబరు 22:** వక్ఫ్ చట్టాలకు తెచ్చిన సవరణల బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో టిఎంసి ఎంపి బిజెపి ఎంపిల మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఒకదశలో ఆగ్రహం చెందిన టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ గాజు సీసాను పగుల గొట్టడంతో ఆయనచేతికి గాయం అయింది. వెంటనే సిబ్బంది తేరుకుని ఆయనకు ప్రథమచికిత్స చేసి పంపించారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు తెచ్చిన సవరణలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ కమిటీలో టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ కూడా సభ్యులుగా ఉన్నారు. కల్యాణ్ బెనర్జీ గత డిసెంబరులో ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్‌ను మిమిక్రీ చేసి వార్తల్లో నిలిచారు. బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయ్‌తో జరిగిన వాగ్వాదంలో ఆయన తారస్థాయికి చేరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ టేబుల్‌పై ఉన్న గాజు సీసాను పగులకొట్టారు. ఆయన కుడిచేతికి గాయం కావడంతో ప్రాథమిక చికిత్స చేసారు. పార్లమెంటులో ఉన్న మెడికల్ సెంటర్‌కు ఆయన్ను రక్షణగా తీసుకెళ్లారు. కుడి బొటనవేలుపక్కన 1.5సెంటీమీటర్ల గాజు గాటుకు చికిత్సచేసారు. అలాగే చిన్నవేలుపై కూడా ఒక గ్లాస్ పగిలిన కోత ఉంది. ఆయన వెంటన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్; మజ్లిస్ ఎంపి పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీలు కూడా ఉన్నారు. ఈసంఘటన తర్వాత బెనర్జీ మీడియాతో మాట్లాడేందుకు తిరస్కరించారు. వచ్చే సమావేశానికి హాజరుకాకుండా ఆయన్ను సస్పెండ్ చేసినట్లు తేలింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదించారు. రెండు ఒడిశా సంస్థలు నివేదిక ఇచ్చిన సందర్భంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. వాటిపై విపక్ష ఎంపిలు ప్రశ్నిస్తున్న తరుణంలో బిజెపి ఎంపికి టిఎంసి ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఇద్దరు ఎంపిలమధ్య పతాకస్థాయికి చేరింది. అన్‌పార్లమెంటరీ పదజాలాన్ని కూడా ఉపయోగించారని తర్వాత కమిటీ చీఫ్ అభిప్రాయం వ్యక్తంచేసారు. దీనితో బెనర్జీ ఆగ్రహం



పట్టలేక టేబుల్‌పై ఉన్న గ్లాస్ సీసాను పగుల కొట్టారు. విపక్ష ఎంపిలు ఈ కమిటీని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదొక పక్షపాత కమిటీ అని బిజెపిని ఎంపి జగదాంబికా పాల్‌ను ఛైర్పర్సనగా తొలగించాలని నిబంధనలకు అనుగుణంగా ఈ కమిటీ పనిచేయడంలేదని, నైతిక విలువలు కూడా లేవని శివసేన అరవింద్ సావంత్ పేర్కొన్నారు. ఆగస్టులోనే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. విపక్ష ఎంపిలు నిరసనలతో జెపిసికి నివేదించారు. ఇదొక ప్రమాదకర చర్య అని సమాఖ్యవ్యవస్థపైనే దాడి అని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని విపక్షాలు పేర్కొన్నాయి. విపక్ష నాయకులు ఒవైసీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌లు కూడా వక్ఫ్ చట్టాలకు సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. పాలకమండళ్లలో ముస్లిమేతరులను నియమించడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపికి చెందిన మూడుమిత్రపక్షాలు బీహార్‌సీఎం నితీష్ కుమార్ జెడియు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు టిడిపి పార్టీల వైఖరి ఇపుడు కీలకంగా మారింది. వక్ఫ్ సవరణల బిల్లుకు వ్యతిరేకంగానే వారు మాట్లాడారు. అలాగే ప్రతి బోర్డులోను కనీసం ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఉండాలని కూడా కొత్తసవరణలు సూచిస్తున్నాయి. ముస్లిం మహిళల సాధికారతకోసం ఈ సవరణలుచేసామని, ఇప్పటివరకూ పాతచట్టాల్లో ముస్లిం పిల్లలు,మహిళలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు.

# బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111ల నజరానా

### రాజస్థాన్ రాజ్‌పుత్ కర్ణిసేననేత ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** గుజరాత్‌లోని సాబర్మతి జైలులో ఉన్న మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్‌చేసిన వారికి ఒక కోటి 11 లక్షల 11 వేల 111 రూపాయలు బహుమతిగా ఇస్తామని రాజ్‌పుత్ క్షత్రియ కర్ణిసేన ప్రకటించింది. ఈ క్యాష్‌ఫర్ మర్డర్ అవార్డును క్షత్రియ కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్‌ప్రకటించారు. ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేది హత్యకు ప్రతీకారంగానే ఈ నగదు రివార్డును ప్రకటించినట్లు తెలిపారు. లారెన్స్‌బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులే గోగామేదిని ఆయన నివాసంలోనే కాల్పులు జరిపి హత్యచేసారు. గత ఏడాది డిసెంబరునెలలో గోగామేధితననివాసంలో టీ సేవిస్తున్న సమయంలోనేఆయనతో కూర్చుని ఉన్న ఇద్దరు దుండగులు కాల్పులుజరిపి ఆయన్ను హత్యచేసారు. ఆయన సెక్యూరిటీ గార్డును కూడా తీవ్రంగా గాయపరిచారు. షూటర్లలో ఒకటయిన నవీన్‌సింగ్ షెకావత్‌కూడా కాల్పుల్లో చనిపోయాడు. ఈ హత్యజరిగిన కొద్దిసేపటికే గోల్డీబ్రార్, లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడుగా భావిస్తున్న రోహిత్ గోదారా ఈ హత్యను తామే చేసినట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. నేను రోహిత్ గోదారా కపూర్సారి గోల్డీబ్రార్ సోదరుడినని చెప్పుకున్న గోదారా సుఖ్‌దేవ్ గోగామేది





హత్యకు తామే బాధ్యులమని ప్రకటించి మా శత్రువులను కడతేర్చడమే మాలక్ష్యమని ప్రకటించాడు. రాజస్థాన్ వ్యాప్తంగా రాజ్‌పుత్‌సేనలు భారీ ఆందోళనలు నిర్వహించాయి. రాజ్‌పుత్‌నేత హత్యకు బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్ణిసేన, రాజ్‌పుత్ సామాజికవర్గంపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది. రాజస్థాన్‌లో రాజకీయ మార్పిడి జరుగుతున్న తరుణంలో ఈసంఘటన తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి గద్దె దించి పాలనపగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. తన విడియో సందేశంలో ఇపుడు కర్ణిసేన నేత రాజ్ షెకావత్ మాట్లాడుతూ లారెన్స్ బిష్ణోయ్ మా విలువైన వజ్రాన్ని చంపివేసాడని, అమర్ షహీద్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేధీజీ ఆత్మశాంతిం చాలంటే బిష్ణోయ్ అంతం కావాల్సిందేనని చెప్పుకొచ్చాడు. గోగామేది హతనయతర్వాత పోలీసులు అశోక్ మేఘవాల్ అనే కీలక నింది తుడుతోపాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేసారు. విభిన్నరాష్ట్రాల్లో దర్యాప్తు చేసారు. ఎన్ఐఎ ఈ కేసుదర్యాప్తు చేసింది. మొత్తం రాజస్థాన్, హర్యానాల్లోని 31 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. భారీ సంఖ్యలో పిస్తోళ్లు, ఆయుధ సామగ్రి, మొబైల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు,డిజిటల్ విడియోరికార్డర్లు, ఆర్థిక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. గోగామేధి హత్యకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న రోహిత్ గోదారాను మాత్రం గుర్తించలేదు. నిఘా వేగుల సమాచారం ప్రకారం గోదారా నకిలీపాస్‌పోర్టుసాయంతో పవన్‌కుమార్ పేరిట భారత్‌నుంచి పరారయినట్లు తేలింది. ఇంటర్‌పోల్ ఆతడికోసం రెడ్‌నోటీస్ జారీచేసింది. కెనడాలో ఉన్నట్లుగా ఇంటర్‌పోల్ గుర్తించింది. గోదారాపై 32 క్రిమినల్‌కేసులు రిజిస్టరు అయి ఉన్నాయి. వాటిలో సొమ్ములకోసం దోపిడీ దౌర్జన్యం, హత్య వంటి కేసులే ఉన్నాయి. భారత్‌కు మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్‌లో గోదారా కూడా ఒకరు.



## కోల్‌కతా వైద్యురాలి తండ్రి అమిత్‌షాకు లేఖ

### దీక్షలు విరమించిన కోల్‌కతా వైద్యులు

**కోల్‌కతా, అక్టోబరు 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార ఘటనలో మృతురాలి కుటుంబం న్యాయం కోసం డిమాండ్ చేస్తోంది. తమకు సాయం చేసేవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తంచేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు మృతురాలి తండ్రి రాసిన లేఖలో ఇదే అంశాలను పొందుపరిచారు. నా కుమార్తెకు జరిగిన అమానవీయ ఘటన తర్వాత మా కుటుంబం అంతా తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మేం నిస్సహాయులమనే భావన కలుగుతోంది. ఈ కేసు త్వరితగతిన పూర్తయ్యేందుకు మా కుమార్తెకు న్యాయం జరిగేందుకు మీ మార్గదర్శకత్వం ఉపయోగపడు తుందని నమ్ముతున్నానని, ఇదే విషయమై మిమ్మల్ని కలుసుకునే అవకాశం కల్పించాలని ఆయన లేఖలో రాసారు. మంత్రికి ఆయన తన లేఖను ఈమెయిల్‌చేసారు. ఈ హత్యాచార ఘటన తర్వాత తీవ్రస్థాయిలో ఆందోళనలు జరిగాయి. సంజయ్‌రాయ్ ఏకైక నిందితుడని సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. మరోపక్క తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ వైద్యవిద్యార్థులు నిరవధిక నిరాహారదీక్షలుచేపట్టిన విరమించారు. దీక్షల్లో కొందరి ఆరోగ్యం క్షీణించడంతో అప్రమత్తం అయిన బెంగాల్ ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. అవి సఫలంకావడంతో వారు దీక్ష విరమించారు. రాష్ట్ర ఆందోళనను విరమించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రికి బాధిత కుటుంబంలేఖలు రాయడం ఇపుడు బెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నిరవధిక దీక్షలు పునరుద్ధరించిన వైద్యులు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఇచ్చిన హామీలతో దీక్షలు ఉపసంహరించాలని నిర్ణయించారు. దీనితో ఇప్పటి వరకూ ఎదుర్కొన్న రోగుల ఇబ్బందులకు తెరపడింది. ఔట్‌పేషెంట్, అత్యవసర వార్డుల్లో విధుల్లోకి చేరేందుకు వైద్యులు అంగీకరించడంతో సమ్మెవిరమణతో సమస్య సుఖాతమైందని టిఎంసి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**నాగ్‌పూర్, అక్టోబరు 22:** షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. 18029 నెంబరు గల ఈ ఎక్స్‌ప్రెస్ రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే లోకోపైలట్ అప్రమత్తం అయి రైలును వెంటనే నిలిపివేయడంతో పెనుముప్పు తప్పినట్లయింది. ఈ ఘటనలో ప్రయాణీకులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగర సమీపంలో గల కాలమ్నా రైల్వేస్టేషన్‌కు కొద్దిదూరంలో ఈఘటన చోటుచేసుకుంది. రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన కొన్ని రైళ్లనునిలిపివేసారు. మరికొన్ని రైళ్లను దారిమళ్లించారు. ప్రస్తుతం పట్టాలు తప్పిన బోగీలను సరిచేసి మళ్లీట్రాక్ ఎక్కించే పనులు కొనసాగుతున్నాయి. ఈపునరుద్ధరణ పనులు పూర్తయితే రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. రైలు పట్టా



లు తప్పినదృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఎస్‌వన్, ఎస్‌టూ కోచ్‌లతో పాటు గూడ్స్‌కోచ్ పట్టాలు తప్పినట్లు తేలింది. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి గాయాలు ఎవ్వరికీ కాలేదని తేలింది. అధికారులు ఆప్రాంతంలో తక్షణ చర్యలు చేపట్టారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

## 16 మందికి తీవ్రగాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

**జబల్‌పూర్, (మధ్యప్రదేశ్), అక్టోబరు 22:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం ఉదయం ఖమారియాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సెంట్రల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌వద్ద ఈ పేలుడు జరిగింది. బాంబులు, ఇతర మందుగుండు సామగ్రిని ఇక్కడ తయారుచేస్తుంటారు. ముగ్గురిపరిస్థితి విషమంగాఉండటంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు ఫిల్లింగ్ ప్రక్రియలో హైడ్రాలిక్ వ్యవస్థ దెబ్బతి నడంతో ఎఫ్-6 సెక్షన్‌లోని 200 మందికి ఈ పేలుడు



ప్రభావం తీవ్రంగా సోకిందని తేలింది. ఈపేలుడుశబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకూ విని పిస్తుందని కూడా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీ సమీపంలో నివసిస్తున్న నివాసితులు ఇదొక భూకంపం అని భయపడి ఇళ్లనుంచి పరుగులు కూడా తీసారు. ఫ్యాక్టరీ జనరల్‌మేనేజర్, ఇతర సీనియర్ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిశీలన చేసారు. అయితే ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం చేయలేదు.



# ఉదయనిధి మరోమారు 'సనాతన' దుమారం

**చెన్నై, అక్టోబరు 22:** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. గత ఏడాది సెప్టెంబరులో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థంచేసుకున్నారని చెప్పారు. ద్రవిడనేతలు పెరియార్, మాజీ సీఎంలు సిఎన్ అన్నాదురై, ఎం కరుణనిధి అభిప్రాయాలే తాను చెప్పానని అన్నారు. మహిళలను చదువుకునేందుకు అనుమించడంలేదని, వారు ఇల్లు విడిచి బయటకు రాకూడదని, భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలని, పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారని ఉదయనిధి గుర్తుచేసారు. తానిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైనార్(కరుణానిధి) మాటలనే చెప్పానని ఉదయనిధి వివరించారు. సీఎం స్టాలిన్ కుమారుడయిన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ మలేరియాతో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సనాతన నిర్మూలన సదస్సులో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీసాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి అన్నారు. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఒక్క తమిళనాడులోనే కాదు దేశవ్యాప్తంగా తనపై కేసులు నమోదయ్యాయని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే చెప్పాల్సిన అవసరం లేదని నా వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నానని అన్నారు. నేను కళైజ్ఞర్ మనవడినని, క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని ఉదయనిధి తేల్చిచెప్పారు.





# భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం

### శిథిలాల కింద చిక్కుకున్న 12మంది వెలికితీతకు రక్షణ బృందాలు

**బెంగళూరు, అక్టోబరు 22:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో సుమారు 12 మంది వరకూ ఈ శిథిలాలకింద చిక్కుకున్నట్లు తేలింది. మంగళవారం బెంగళూరులో కురిసిన అకాల వర్షాలకుగాను నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయింది. తూర్పు బెంగళూరులోని బాబుసపల్యా ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ముందు శిథిలాలను తొలగించి చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు రక్షణ బృందాలు అక్కడకు చేరాయి. ఇప్పటివరకూ ముగ్గురిని వెలికి తీసినట్లు తేలింది. అతిభారీ వర్షాల కారణంగా బెంగళూరులోని లోతట్టుప్రాంతాలు చెరువుల్లా మారిపోయాయి. యెలహంకలోని అపార్టుమెంట్ కాంప్లెక్స్, బెంగళూరు సరిహద్దులు మొత్తం పడవల్లో తిరిగేపరిస్థితి తలెత్తింది. భారీ ఎత్తునవరదలు పొంగినట్లుగా నగర శివార్లు తయారయ్యాయి. డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ ప్రకృతిని నిలువరించలేమని, అయితే ప్రజలు ఇబ్బందులు పాలుకాకుండా అన్నిచర్యలుచేపట్టామన్నారు. దుబాయి, ఢిల్లీల్లో ఏంజరుగుతుందో అందరూ చూస్తున్నారని, ఢిల్లీలో కాలుష్యం, దుబాయిలో వర్షాలు దంచి కొడుతున్నాయన్నారు. వాస్తవానికి ఇవి కరువు పీడితప్రాంతం అయినా కూడా వర్షాలు కుంభవృష్టితో కురిసాయన్నారు. అదే స్థితి దేశంలోని అనేక ప్రాంతాల్లో చోటుచేసుకుంది. వరద సహాయక బృందాల నుంచి సమాచారం తీసుకుంటున్నామని, తక్షణ సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి వివ రించారు. నగరంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడికక్కడ భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. ఈ నీటికి చేపలు కూడా కొట్టుకురావడంతో స్థానికులు చేపలు పట్టేందుకు పోటీపడ్డారు. భారీ వర్షాలు, వరదల కారణంగా బెంగళూరు ప్రజలకు ఎన్నడూలేని ఇక్కట్లు ఎదురయ్యాయి. కొన్ని చోట్ల వరదనీరు ఏకంగా ఇళ్లలోకే ప్రవేశించింది. దాంతో కింద కాలుపెట్టలేక మంచాలపైనా, టేబుళ్లపైనే గడపాల్సిన దుస్థితి నెలకొంది. అటు ఆంధ్రప్రదేశ్ లోనూ దానా తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కుంభ వృష్టికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.



# ఇజ్రాయెల్ ప్రతీకారదాడులకు అమెరికా బాధ్యత వహించాల్సిందే

### ఇరాన్ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు

**టెహ్రాన్, అక్టోబరు 22:** హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ యేడాది అక్టోబర్ 1న ఇరాన్ ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కార్ తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే అందుకు అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయేద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమపై ఇజ్రా యెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇక, అక్టోబర్ 1న ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి.ఇందుకు ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రెకెత్తిస్తున్నాయి.



# ఎస్4 అనే కోడ్‌నేమ్‌తో న్యూక్లియర్ సబ్ మెరైన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** అణుశక్తికి పదును పెట్టుకోవడంలో భారత్ మరో అడుగు ముందుకు వేసింది. విశాఖ తీరంలో నౌకాదళం అణుసామర్థ్యంతో కూడిన దేశ తొలి బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ కలిగిన 4వ జలాంతర్గామిని ఆవిష్కరించినట్లు సమాచారం. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది. దామగుండంలో విఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మర్నాడే ఈ కార్యక్రమం జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ యేడాది ఆగస్టులో ఎస్ఎస్‌బిఎన్ అరిఘాత్‌ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నౌకాదళానికి అందచేశారు. వచ్చే ఏడాదికి ఈ శ్రేణిలో నాలుగో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిధమాన్‌ను సిద్ధం చేయనున్నట్లు నేవీ అధికారులు పేర్కొన్నారు. ఇండో, పసిఫిక్ రీజియన్‌లో శత్రువులను ఎదుర్కొవడంలో జలాంతర్గాములు మెరుగైన పాత్ర పోషిస్తాయని నాడు వెల్లడించారు. సాధారణంగా భద్రతా కారణాల రీత్యా వీటిని తొలుత కోడ్ నేమ్‌లతో పిలుస్తారు. ఈ క్రమంలోనే ఐఎన్ఎస్‌కు చక్రకు ఎస్1 అని పేరు ఇవ్వగా ఎస్2గా అరిహంత్, ఎస్3గా అరిఘాత్, ఎస్4గా అరిధమాన్ ఉన్నాయి. తాజాగా ఆవిష్కరించిన సబ్‌మెరైన్‌కు ఎస్4 అని కోడ్‌నేమ్ ఇచ్చారు. దీనికి త్వరలోనే అధికారిక పేరు ఇవ్వనున్నారు. ఈ న్యూక్లియర్ సబ్ మెరైన్‌ను దాదాపు 75 శాతం స్వదేశీ టెక్నాలజీతో తయారుచేశారు.

3,500 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణించగల కె4 న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణులను అమర్చే సామర్థ్యం వీటికి ఉంది. ఈ క్షిపణులను నిట్టనిలువుగానూ ప్రయోగించే వీలు ఉంటుంది. ఎస్ఎస్‌బిఎన్ శ్రేణిలో తొలి తరం అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కిలోమీటర్ల రేంజ్ గల కె15 న్యూక్లియర్ క్షిపణులను అమర్చే వీలుండగా ఆ తర్వాత అప్‌గ్రేడ్ చేసిన సబ్‌మెరైన్‌లలో కె4 క్షిపణులను అమర్చే సామర్థ్యం ఉంది.

# పనుల కోసం ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి!

## - ఇది ప్రజా ప్రభుత్వం: సమస్యల పరిష్కారమే లక్ష్యం
## - జవాబుదారీతో పని చేయని అధికారులకు చోటు లేదు!
### - ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజలు తెలుగుదేశం పార్టీపై నాయకుడు చంద్రబాబు నాయుడుపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి తిరుగులేని మెజారిటీతో గెలిపించారు. వారి ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. చిన్న చిన్న పనులకు ప్రజల్ని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ 'ప్రదక్షిణ'లు చేయించుకునే సంప్రదాయానికి పాలనకు అధికారులు స్వస్తి చెప్పాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. పంచాయతీరాజ్ అతిధి గృహంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులకు సమావేశం జరిపారు. ఇక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత అధికారులకు మొదటి సమావేశం నిర్వహించటం ఇదే మొదటి సారి. ఈ సమావేశంలో ఆయన అలోచనలు, అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను అధికారులకు వివరించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రం కేంద్రం నుంచి నిధులు తీసుకురావటం తన పని అని వాటిని సద్దినియోగం చేస్తూ ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులదే అని గుర్తించుకోవాలని అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి గుండె వంటిది మున్సిపాలిటి. ఇక్కడ మున్సిపాలిటితో పాటు ప్రపంచ ప్రసిద్ది చెందిన పంచభూత లింగాల్లో ఒకటి అయిన వాయులింగేశ్వరుడు వెలసి ఉన్నాడు. ఇక్కడకు నిత్యం వేలాది మంది భక్తులతో పాటు అతిధులు వస్తుంటారని వారు మెచ్చుకునే రీతిలో పట్టణాన్ని తీర్చి దిద్దాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. ఇక్కడ పని చేసే అధికారులు నిత్యం ప్రజలకుఅ ందుబాటులో ఉండాలన్నారు. అంతేకాక నియోజకవర్గం విస్తృతమైనది. వ్యవసాయ ప్రధాన ప్రాంతం కాబట్టి మండలంలోని మారుమూలల నుంచి వచ్చే ప్రజల సమస్యలను ఒక్కొసారి గుర్తించి పరిష్కరించాలన్నారు. దానికి పలుకుబడి ఉత్తరం కావాలని దక్షిణ కోసం మళ్ళీ మళ్ళీ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పాలని సుధీర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వివరించారు. ఒక్కసారి ఒక సమస్యతో వచ్చిన వారు మళ్ళీ మళ్ళీ రాకుండా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం డిసెంబర్ వరకు ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కాబట్టి పట్టణంలోనూ, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎం.ఎల్.ఏ సూచించారు. గతంలో నిధుల కొరత ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నారు. కాబట్టి అధికారులు అప్రమత్తంగా పనులు చేయించాలని ఎంఎల్ఏ సూచించారు. ఇక శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుధ్యంతో పాటు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూశాఖలో పట్టాదారుపాస్ పుస్తకాల కోసం రైతులు ఎన్ని సార్లు తిరగాలని సమావేశంలో నిలదీశారు. ఇళ్ళపై సాగుతున్న విద్యుత్ పోల్స్‌ను తొలగించాలని ఆశాఖ అధికారులకు ఆదేశించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. నాలుగుమాడా వీధులు కీలకం. ఇక్కడ ట్రాపిక్ అస్తవ్యస్తంగా మారింది. ఆటోల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ట్రాఫిక్ నిబంధనలపై ఆటోల డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో వారిని నియంత్రించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించారు. నేర రహిత పట్టణంగా తీర్చి దిద్దుటకు దేవస్థానంతో చర్చించి రూ.50లక్షలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి డ్రోన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలగాలని గత పరిపాలనకు ప్రస్తుత పాలనకు మార్పు ప్రజలకు కనబడేలా అధికారులు పని చేయాలని సుధీర్‌రెడ్డి సూచించారు. పారదర్శక అభివృద్ధి పాలనకు అధికారులు సంపూర్ణమద్దతు ఇవ్వాలని కోరారు. అ సమీక్షలో దేవస్థానం అధికారులు మినహా అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు

## - నారా భువనేశ్వరి - వర్చువల్ విధానంలో ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభం

**కుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున నిరుద్యోగ యువతకు ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులను ఆమె వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. సేవా కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ గతంలో ప్రభుత్వాల కంటే ముందుంటామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ట్రస్ట్ తరపున పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని భావించి తరగతులు ప్రారంభించామన్నారు. యువత కూడా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని ముందుకుసాగాలని అలాగే అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. 2009నుంచి ట్రస్ట్ తరపున డిఎస్సీ, పోలీసు ఉద్యోగాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 2010లో 180మందికి శిక్షణ ఇవ్వగా 36మంది సైనికులుగా ఎంపికయ్యారన్నారు. 2012లో 200మందికి డిఎస్సీ శిక్షణ ఇవ్వగా 16మంది, 2016లో 200మందికి గాను 27మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. 2018లో 350మందికి పోలీసు శిక్షణ ఇవ్వగా 12మంది ఉద్యోగాలు సాధించారన్నారు. వీటితో పాటు ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా మహిళల ఇబ్బందులు తెలుసుకున్న నారా భువనమ్మ కుప్పంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ ఇప్పించి మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బళ్లు అందించారన్నారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేపడతామన్నారు. కుప్పంలో నిరుద్యోగ యువతకు డిఎస్సీ శిక్షణ కల్పించాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారన్నారు. ఇప్పటికే 1200మంది దాకా శిక్షణకు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. 25లక్షల వ్యయంతో శిక్షణ తరగతులు, స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు చెప్పారు. కుప్పం ప్రజలకు అమ్మలా ఉండి నారా భువనమ్మ కుప్పం ప్రజలను మరింత ఆదుకోవాలని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున విద్య, వైద్య రంగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. కుప్పంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రం, ఎన్టీఆర్ ఆరోగ్య రథాలు ఏర్పాటుచేయించారన్నారు. గత ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించకపోగా సిఎం చంద్రబాబునాయుడు 16347పోస్టుల మెగా డిఎస్సీ నిర్వహణకు తొలిసంతకం చేశారని గుర్తు చేశారు. కుప్పం యువతకు ఈరోజు మంచి రోజు అని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులు ప్రారంభించడం ఆనందంగా ఉందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం అన్ని రంగాల్లో ఆదర్శం కావాలని సిఎం చంద్రబాబునాయుడు తమను ఆదేశించారన్నారు. 17శాఖల పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. యువతకు కెరీర్ గైడెన్స్, డిఎస్సీ శిక్షణ తరగతులను తాను స్వయంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

కుప్పంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలు ప్రజలకు అందించా మన్నారు. నారా భువనమ్మ దత్తత తీసుకున్న పైపాళ్యం, కంచిబందార్లపల్లి గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్, ఉపాధ్యా యులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో భారీ వర్షం

## - రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో భారీ నష్టం - ఉధృతంగా ప్రవహిస్తున్న పండమేరు
## - శివారు కాలనీలు జలమయం - వరద నష్టం ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి పర్యటన

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంజిల్లాలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం బీభత్సం సృష్టించడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపై నీరు రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షం కురవడం, చెరువులు నిండిపోవడంతో పండ మేరు వంక ఉధృతంగా ప్రవహించి అనంతపురం నగర శివారు కాలనీలు జలమయం అయ్యాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు వర్షంతో నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. అధికారులతో కలిసి బాధజతులకు సహా య సహకారాలు అందించేందుకు ఏర్పాట్లు పర్య వేక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం రాత్రి భారీ వర్షాలు కురవడంతో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెనుకొండ మండలం గుట్టూరు సమీపంలో జాతీయ రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కియా ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి జేసిబి సహాయాంతో వరద నీటిలో చిక్కుకున్న వాహనాలను బయటకు తరలించారు. అక్కడ ఐదు కి.మీ.ట్రాఫిక్ అగినట్లు తెలు స్తోంది. వంగా వ్యా ప్తు అనంతపురం నగర శివారులోని పలు కాలనీల్లోకి నీరు భారీగా చేరింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ముందస్తుగా కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్వయంగా అక్కడికి వెళ్లి పర్యవేక్షించారు. రాప్తాడు నియోజక వర్గంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా పండమేరు వంక గత రాత్రి నుంచి ఉధృతంగా ప్రవహించడంతో శివారుకాలనీలో జలమయమై ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యారు. అనంతపురం రూరల్ పంచాయితీలోని రామకృష్ణ కాలనీ, నారాలోకేష్ కాలనీ, సుశీలరెడ్డి కాలనీ, తిమ్మానాయుడు కాలనీ, అభ్యుదయ కాలనీల్లోని వరద నీరు వచ్చింది. దీంతో కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాత్రి నుంచి అధికారులను అప్రమత్తం చేశారు. అర్థరాత్రి ఒంటిగంట నుంచి సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితుల కోసం జెఎన్టిఇయూ వద్దనున్న ఎలక్ట్రిసిటీ బోర్డు గెస్ట్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఇవాళ ఉదయం వరద ప్రభావిత కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటించారు. బాధజతులందరిని పరామర్శించారు. ఇళ్లలోకి నీరు చేరి భారీగా నష్టపోయామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని దగ్గుపాటి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. వరద బాధితుల కోసం కేంద్రం కూడా ఏర్పాటు చేశామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు అలాగే సచివాలయ సిబ్బంది బాధిత కాలనీల్లోనే ఉంటారని, వారికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తారన్నారు.


బాధితులకు సహాయం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


వర్షంతో చనిపోయిన మేకలు, గొర్రెలు

# ఇంద్రకీలాద్రిలో నిత్యాన్నదానానికి విరాళం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి మంగళవారం యానాంకు చెందిన కె వెంకట వరప్రసాద్ తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,004లను విరాళంగా అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన జి జనార్ధన్ రావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,000ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- అలరించిన భక్తిరంజని:** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం కళావేదికపై అనూష కేదారిశెట్టి నేతృత్వంలో అంబవందనం జగదంబ వందనం, చక్కని తల్లికి చాంగుభళా, తిరుతిరు జవరాల త్రిత్రిత్రి త్రై, అన్నపూర్ణాదేవి అర్చింతునమ్మా అంటూ అంటూ అందించిన భక్తిరంజని భక్తులను అలరించింది.

# వయనాడ్ వరద బాధితులకు విలువలబడి విద్యార్థుల విరాళం


కేరళ సీఎంకు విరాళం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రజా కళాకారుడు ఎస్కే లెనిన్‌బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు త్రివేంద్రంలోని కేరళ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి పినరయి విజయ్‌ని కలసి వయనాడు వరద బాధితుల సహాయార్థం విలువలబడుల విద్యార్థులు సేకరించిన 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్‌లోని సుదూర ప్రాంతమైన అనంతపురం జిల్లా కుందుర్పి నుంచి విలువలబడి విద్యార్థులు పంపిన విరాళం పట్ల విజయన్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం కోసం, పర్యవరణ పరిరక్షణ కోసం విలువలబడుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎంతగానో అభినందించారని లెనిన్ బాబు అన్నారు.

# దిశ లాంటి గొప్ప చట్టాన్ని నిర్వీర్యం చేశారు:శ్యామల కీలక వ్యాఖ్యలు



**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పాలన మహిళలకు చీకటి కాలమని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్రంగా మండిపడ్డారు. దీనికి కారణం ఎవరు నేరస్థులకు ఇంత ధైర్యం ఎక్కడిదని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుత ఏమి చేయటం లేదని ఆమె ఆరోపించారు. చంద్రబాబు కూటమి బలాన్ని ఎందుకు వాడుకుంటున్నారు. అధికారులపై ఒత్తిడి తేవడం కోసం వాడుకుంటూన్నరని శ్యామల అన్నారు. మహిళకు రక్షణ కోసం కూటమి బలాన్ని చంద్రబాబు వాడుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం కేసులో బాధిత మహిళ న్యాయం కోసం పక్క రాష్ట్రానికి వెళ్ళవలసి వచ్చిందని చివరకి ఆమెతో రాజీ కుదిర్చారని ఆరోపించారు. దళిత బాలిక అయినందుకు బాధితులరాలిని పవన్ కల్యాణ్ పరామర్శించలేదని విమర్శలు గుప్పించారు. హిందూపురంలో మహిళపై అఘాయిత్యానికి పాల్పడితే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మహిళా హోంమంత్రి ఎక్కడ, మీకు ఆ బాధ్యత లేదా. మీరు మహిళే కదా అంటూ వ్యాఖ్యానించారు. జగన్ ప్రవేశపెట్టిన దిశ యాప్‌ని మళ్ళీ తీసుకురావాలన్నారు. వీటి వల్ల ఏదొక విధంగా మహిళకు సహాయం అందుతుందన్నారు. దిశ లాంటి గొప్ప చట్టాన్ని రాజకీయ కక్షతో పక్కన పెట్టారని అన్నారు. పత్రికలలో ప్రకటనలు తప్ప చేతుల్లో ఏమి లేదని పేర్కొన్నారు. 200 మంది మహిళలపై దాడులు జరిగాయన్నారు. లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా రెచ్చిపోతోందని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక తాగేందుకు నీరు లేక డయేరియాతో జనం చచ్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇంక ఎన్నాళ్లు ఈ దారుణాలని తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్నారన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి కాచిగూడ - తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య నడుపుతున్న ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమలోని కర్నూలు,డోన్, గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,రేణిగుంటల మీదుగా కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే రైలునంబరు 07063ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29,అక్టోబరు 05,12 తేదీల్లో మంగళవారాల్లో కాచిగూడ నుంచి తిరుపతికి బయలుదేరే రైలును రద్దు చేశారు. అలాగే తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడకు ఈ నెల 30,అక్టోబరు 06,13 తేదీల్లో బుధవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయలుదేరే రైలు నంబర్ 07064ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వం జవాబుదారి తనంతో పనిచేస్తున్నది

### - హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు తమ ప్రభుత్వ జవాబుదారి తనంతో ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను అదుపులో ఉన్నాయన్నారు. కామోన్మాదంతో యువతులపై హత్యాచారాలకు పాల్పడుతున్న వారిని అత్యంత కఠినంగా శిక్షిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో వ్యవస్థలు దారి తప్పాయని తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి రూ.వందల కోట్లు ఖర్చు చేసామన్నారు. గంజాయి సాగుచేసి,రవాణా చేసి వైకాంగ్రెస్ పార్కోట నాయకులు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గత అయిదేళ్ళ జగన్ ప్రభుత్వంలో జరిగిన దాడులు,అత్యాచారాలు, హత్యలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా?.అన్నారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినాఇ నిందితులు దొరికే వారు కాదన్నారు. కొన్ని కేసుల్లో ఇప్పటికి నిందితులను పట్టుకోలేదన్నారు. ఇప్పుడైతే నేరం జరిగిన 24గంటల్లోపు నిందితులను పట్టుకుంటున్నామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. గతంలో మహిళలపై అమానుషంగా హత్యాచారాలు జరిగితే మాజీ సీఎం జగన్ ఎందుకు పట్టించుకోలేదన్నారు. ఆడపడుచులకు వ్యతిరేకంగా నేరం చేసే వాళ్ళను ఎంతమాత్రం సహించమన్నారు.

# సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవర పల్లి పాసింజర్ మరో నెలరోజుల పాటు పాక్షికరద్దు..!

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నవంబరు ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే,హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్లలో జరుగుతున్న సాంకేతిక,ఆధునీకరణ పనులను యుద్దప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి-కదిరిదేవరపల్లి మధ్య తిరిగే నెంబర్ 07589/90ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య నవంబరు ఆఖరు వరకు నడుపుతున్నామన్నారు.

# గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


గిరిజన సంక్షేమంపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామని అందుకు తగ్గట్టుగా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తూ గిరిజనుల, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమావేశమై గిరిజన సంక్షేమానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అమలు చేస్తున్న పలు పథకాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి వారి ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అందుకు తగిన మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వ పరంగా విడుదల చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. విద్య, వైద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా రహదారులు, కమ్యునికేషన్ తదితర మౌలిక వసతుల కల్పనతో జీవనోపాధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. గిరిజనుల విద్యకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని పిల్లలు అందరూ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని , అవసరమైతే ప్రత్యేక బ్రిడ్జి కోర్సులు నిర్వహించి పిల్లల అందరూ పాఠశాలల్లో చేరేవిధంగా ప్రోత్సహించాలని, అవసరమైతే చేరేలా చూడాలన్నారు. అక్షయ పాత్ర సంస్థ ద్వారా గిరిజన విద్యార్థులకు మంచి పోషాకాహారాన్ని అందజేసే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలుపుతూ అందుకు అవసరమైన రూ.337 కోట్ల నిధులను మంజూరు చేసేందుకు సంసిద్ద వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అంశంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రెండు రోజులకు ఒక సారి ఏ.ఎన్.ఎం,తో వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని , ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి వేళల్లో ఏ.ఎన్.ఎం. అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తల్లీ, బిడ్డల మోర్టాలిటీ రేటును తగ్గించే విధంగా మరియు సికిల్ సెల్ వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించేందుకు ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు రహదారులు సౌకర్యాన్ని కల్పించేందుకు రూ.1200 కోట్లతో ప్రత్యేక ప్రాజక్టును రూపొందించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి కల్లా బి.ఎస్.ఎన్.ఎల్.తో పాటు ఇతర కమ్యునికేషన్ నెట్ వర్కులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెద్ద ఎత్తున పెంచే విధంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ప్రతి యూనిట్ ఏర్పాటుకు దాదాపు రూ.50వేల మేర ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందజేస్తామన్నారు.

# గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ

## వైద్య, నీటి సరఫరా, పంచాయితీరాజ్ అధికారుల నుంచి వివరాలు సేకరణ, గుర్లలో క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం, జిల్లాలో పర్యటించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం. అక్టోబర్ 22. ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణాధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో సమావేశమై తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సేవలు, సహకారం తదితర అంశాలుపై సమగ్రంగా సమాచారాన్ని సేకరించారు. ముఖ్యంగా పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఈ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలుపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వివిధ స్థాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులో ఉన్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని వారు ఏ విధులు నిర్వహిస్తున్నారనే సమాచారాన్ని జిల్లా వైద్య అధికారి డా.ఎస్.భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబల డానికి ముందే ఆ మండలంలోని పరిసర గ్రామాల్లో నమోదైన డయేరియా కేసుల సమాచారం కూడా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు, ఆశాఖ ద్వారా అందించిన వైద్య సహాయం తదితర అంశాలుపై ఆరా తీశారు. గుర్లలో మొదటి కేసు ఎప్పుడు బయటపడింది ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్య సహాయం అందిందో తదితర వివరాలు తెలుసుకున్నారు.

తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షలో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా ఉన్నట్లు తేలిందని డిఎంహెచ్ఓ తెలిపారు.



తూర్పుగోదావరి, కాకినాడ

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం, 23 సెప్టెంబరు 2024



## జన సురక్షణ గోడపత్రికలు ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం ఆదేశాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం అక్టోబరు 15 నుంచి జనవరి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో గ్రామ స్థాయి జన సురక్ష గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం యొక్క ప్రయోజనాలను వివరించారు. గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం కింద రెండు బీమా పథకాలు అన్నీ వర్గాల ప్రజలకి అందుబాటులోనికి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరించిన కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి వి ప్రసాద్, డి ఆర్ డి ఎ పిడి ఎన్ వి ఎస్ మూర్తి, ఇన్చార్జి డివిపిఓ ఎమ్. నాగలత పాల్గొన్నారు.

## కర్బలా యాత్రికులకు శుభాకాంక్షలు

### ఎంపి హరీష్



**మామిడికుదురు, అక్టోబర్ 22, (ప్రభాతవార్త :**

ముస్లిం మతస్తుల ఆరాధ్యదైవం మొహమ్మద్ ప్రవక్త మనవలైన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ పరివార సభ్యుల వీర మరణం పొందిన ప్రదేశాలను సందర్శించడానికి 23 మంది సభ్యుల యాత్రికుల బృందం సోమవారం రాత్రి నగరం గ్రామం నుండి బయలు దేరింది. ఈ యాత్రి కుల బృందానికి అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి వీడ్కోలు పలికారు. యాత్రికులు ఇరాన్ లోని ఖుమ్, మష్హద్, ఇరాక్లోని కర్బలా, సిరియా దేశంలోని షామ్ పట్టణాల్లో పర్యటించి అక్కడి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. హైదరాబాద్కు చెందిన కార్వా నయే జైనుల్ ఆబెదీన్ ఆధ్వర్యంలో పుణ్య క్షేత్రాలను దర్శించుకోను న్నారు. నగరంలోని పన్జేషా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి బయలు దేరిన భక్తులకు నగరం, మామిడికుదురు గ్రామాలకు చెందిన గ్రామస్తులు, మహిళలు వీడ్కోలు పలికారు.

## పట్టభద్రుల ఎన్నికలపై సమన్వయ కమిటీ సమావేశం



**ప్రత్తిపాడు అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమన్వయ కమిటీ సమావేశం వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు, కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు), నియోజకవర్గ పరిశీలకులు డివివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్కి అత్యధిక మెజారిటీ ఇస్తామని అన్నారు.

## అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య



**అంబాజీపేట అక్టోబర్ 22 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పెద్ద వీధిలో గల ప్రముఖ వ్యాపారి పాటీలు రామ సుబ్రహ్మణ్యం (రాంబాబు)(60), నాగమణి(57) దంపతులు మంగళవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనతో అంబాజీపేటలో విషాదఛాయలు అలుము కున్నాయి. వారు రాసిన సూసైడ్ నోట్లో తాము అనారోగ్యం పాలయ్యా మని, అప్పుల బాధలు కూడా ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నా మని పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని అంబాజీ పేట ఎస్ఐ సూర్యనారాయణ పరిశీలించి కేసు నమోదు చేసి మృతదే హాలను పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మామిడికుదురు ఎస్సై ఎ.చైతన్యకుమార్ కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా 2013లో పాటీలు రామ సుబ్రహ్మణ్యం కుమారుడు, కోడలు, మనవళ్లు కూడా రాజమండ్రిలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఆత్మహత్య చేసుకోవడం కూడా అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఆది తరహాలో రాంబాబు దంపతులు ఆత్మహత్య చేసుకోవడం పలువురిని దిగ్భ్రాంతికి గురి చేసింది.

## రీ సర్వే భూములపై అభ్యంతరాలుంటే తెల్పండి




**రౌతులపూడి, అక్టోబర్ 22(ప్రభాతవార్త):**

గతంలో జరిగిన రీ సర్వే భూములపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే రైతులు గ్రామ సభలో తెలియజేయాలని డిప్యూటీ తాసిల్దార్ఎస్. వి.నరేష్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని ఏ. మల్లవరంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ గ్రామ సభలో తెలియజేసిన అభ్యంత రాలను స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. సర్వే నెంబరు, విస్తీర్ణాలు వంటి వాటిపై ఫిర్యాదు చేయవచ్చున న్నారు. ప్రతి రైతుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్ పట్నాయక్, వీఆర్వో వై. చంటియ్య, సచివాలయ సర్వేయర్ ఎద్దు చంటిబాబు, గ్రామ నాయకులు లెక్కల రాము, పల్లి కుమార్, గవిరెడ్డి గురునాథ్, లెక్కల జోగి బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలి : మంత్రి శుభాష్



**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 22 ప్రభాతవార్త**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి సిఎస్ఆర్ నిధుల ద్వారా 50 నూతన బెడ్లు అందించడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. మంగళవారం మంత్రి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వైరల్ జ్వరాలు సంభవిస్తున్నాయని, 12 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు ఎక్కువగా జ్వరాలు బారిన పడి ఆసుపత్రులకు వస్తున్నారన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ ఆసుపత్రిలో 70 బెడ్లు మాత్రమే ఉన్నాయని అవి కూడా పాడైపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కానీ జ్వరాలు బారినబడిన రోగులు ఎక్కువమంది ఆసుపత్రికి వస్తుండడంతో బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆసుపత్రికి 50 నూతన బెడ్లను సమకూర్చడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు.వైద్యులు, సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులు చక్కగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి దంపతులచే చెక్కులు పంపిణి



**కాకినాడ రూరల్, అక్టోబర్ 22(ప్రభాతవార్త):**

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన పలువురికి తమ స్వగృహం వద్ద రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షోభంలో కూడా తమ అభ్యర్ధన మేరకు ప్రత్యేక దృష్టిసారించి నియోజక వర్గానికి చెందిన ముగ్గురుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందే ముందుగా ఎల్ఓసి ద్వారా సీఎం కార్యాలయం నుండి అనుమతి తెచ్చుకుంటే పూర్తి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని దానిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య శ్రీ వర్తించని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం హర్షనీయమన్నారు. నియోజక ˇవర్గంలోని బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన సదస్సు



గండేపల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త):

స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన ఉభయగోదావరి జిల్లా పట్టబద్దుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్,బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ అతిథులుగా హాజరైన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జడ్పిటిసిగా ఎంపీపీగా పనిచేశానని పార్టీకి విధేయుడుగా పని చేశానని నన్ను పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందని జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి కార్యకర్తలు పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ చిరంజీవి రాజు మాట్లాడుతూ ఈరోజు శాసనసభలో 164 మందితో బలంగా ఉన్న కూటమికి శాసనమండలిలో బలం లేదని ఈరోజు పార్టీ కోసం 30 సంవత్సరాలగా పని చేస్తూ అనేక పదవుల్ని అలంకరించిన ఆయనను పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని మీరందరూ కష్టపడి పనిచేసి రాజశేఖర్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు నాకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లో కూడా కార్యక్రమాలు చేసినప్పుడు నియోజవర్గం లో కార్యకర్తలు ఏ విధంగా నాకు అండగా ఉన్నారో అదే విధంగా నేను జిల్లా అధ్యక్షుడు అయినప్పటి నుండి నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన పేరా బత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ కాబట్టి మీరందరూ నేను పోటీ చేస్తే ఏ విధంగా కష్టపడతారో అదే విధంగా కష్టపడి అత్యధిక మెజార్టీతో రాజశేఖర్ ని ఎమ్మెల్సీగా చేసుకుని ప్రతి ఒక్కరూ ఓట్లు నమోదు చేసి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వివిఎస్ అప్పల రాజు, తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం,చదరం చంటిబాబు, కొత్త కొండ బాబు, వీరంరెడ్డి కాశిబాబు,కందుల చిట్టిబాబు, అడపా భరత్,జంపన సీతారామచంద్ర వర్మ, పైడిపాల సూరిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, బస్వ చిన్నబాబు, యర్రంశెట్టి బాబ్జి, అధిక సంఖ్యలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24న ఎన్డీఏ కూటమి సమావేశం

**కొత్తపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

కొత్తపేట నియోజకవర్గం టిడిపి, జనసేన పార్టీ, బిజెపి (ఎన్డీఏ) కూటమి సమావేశం ఈనెల 24వ తేదీన కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమా వేశానికి క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు హాజరు కావలసిందిగా కోరుచున్నామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నిక నేపథ్యంలో పరిశీలకులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి(పులివెందుల), వేపాడ చిరంజీవిరావు(ఉత్తరాంధ్ర), పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, జన సేన ఇంఛార్జి బండారు శ్రీనివాసరావు, టీడీపీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబులు హాజరై ఎమ్మెల్సీపట్టభద్రుల ఎన్నికపై దిశా నిర్దేశం చేస్తారన్నారు.

## సంబంధిత రికార్డులతో హాజరుకావాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం అక్టోబర్ 22, ప్రభాతవార్త

రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించే క్రమంలో సంబంధిత గ్రామాలకు చెందిన అధికారులు రెవిన్యూ రికార్డులతో హజరు కావాలని, ఫిర్యాదులు చేసే వ్యక్తులు నిర్ధారిత పత్రాలు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం నామవరం గ్రామంలో రీ సర్వే గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి రైతులతో, భూ యజమానులతో మాట్లాడుతూ, రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించడం జరుగుతోందన్నారు. సంబంధిత గ్రామ సభలకు హజరయ్యే అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా నిర్వహిస్తూ భూ రికార్డులతో హజరు కావాలని ఆదేశించారు. రీ సర్వే లో తలెత్తిన సమస్యలు పరిష్కారం దిశగా ఈ గ్రామ సభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో అభ్యంతరాలు పై భూమి వాస్తవ కొలతలకు, డాక్యుమెంట్ ప్రకారం ఉన్న కొలతలు, రీ సర్వే సందర్భంగా ఉన్న కొలతలు ఆధారంగా పరిశీలన చెయ్యడం జరుగుతుందన్నారు. సంబంధిత అర్జీదారులు సామూహిక పత్రం (కలెక్టివ్ డాక్యుమెంట్) తో రీ సర్వే గ్రామ సభలకు హాజరు కావాలని, గ్రామ సభలో చూపించాల్సి ఉంటుందని కోరడం జరిగింది. గ్రామ కంఠం భూములుకు చెందిన ఫిర్యాదులు అందచెయ్యడం జరిగింది.



ఈ కార్యక్రమంలో రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ ఎన్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో ఝాన్సీ, వి ఆర్వోలు, రెవెన్యు , పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా కృష్ణ నియామకం



**శంఖవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యునిగా మేకల కృష్ణను నియమిస్తూ ఉత్తర్వు జారీ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన శంకవరంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జనసేనపార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని, 2024 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో కాకినాడ పార్లమెంటు స్థాయిలో తుని,ప్రత్తిపాడు,పిఠాపురం అసెంబ్లీ నియోజవర్గాలకు సంబంధించిన కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థి తంగెళ్లో ఉదయ్ శ్రీనివాస్ కూటమి తెలుగుదేశం అభ్యర్థులైన తుని,ప్రత్తిపాడు నియోజవర్గం యనమల దివ్య,వరుపుల సత్యప్రభరాజా గెలుపు కుకృషి చేయడం జరిగిందన్నారు. కాకినాడ పార్లమెంటు నియోజవర్గస్థాయిలో తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, నా సేవలను గుర్తించి జనసేనపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు సిఫార్సు మేరకు ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్గా నియమించారని, మెంబర్గా నియమించినందుకు జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ పార్లమెంటరీ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పత్తిపాడు నియోజవర్గం ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీనివాసరావు సేవలు అభినందనీయం

గోకవరం అక్టోబర్ 22, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ సేకరణలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలు అద్భుతమని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు అన్నారు. సోమవారం స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కే ఎస్ పీవీ లే అవుట్ కార్యాలయానికి విచ్చేసి కంబాల శ్రీనివాసరావుని కలిసి అభినందించారు. తొలిత ఆయనను కంబాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రామసేన అధ్యక్షులు శ్రీనివాసరావు బీజేపీ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్ని 17వేల 800 సభ్యత్వాలు నమోదు చేసినందుకు భారతీయ జనతా పార్టీ తరపున ఇక్కడకు ప్రత్యేకంగా అభినందించడానికి ఇక్కడికి రావడం జరిగిందిన్నారు. మన భారతదేశం దేశంలోనే ఒక ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి ఆరు సంవత్సరాల ఒకసారి సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటుందని, సెప్టెంబర్ రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం స్వీకరించడం ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 లక్షల 80 వేలు సభ్యత్వలు నమోదు కావడం జరిగిందని వెల్లడించారు. అనంతరం రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం తాము చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తాను మానవత్వానికి పెద్ద పీట వేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఈ సేవలకు ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభించిందన్నారు. బీజేపీ సభ్యత్వ సేకరణ చేస్తున్నాను అనగానే ప్రజల్లో తనకున్న ఆదరణ ద్వారా 17 రోజుల్లో 17 వేల 800 సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వరాల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వృధాగా తాగునీరు

**సీతానగరం అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మండలంలో రాపాక, రఘుదేవపురం గ్రామాల మధ్య పంచాయతీ తాగునీటి పైప్ లైన్ పగిలి గత రెండు నెలలుగా తాగునీరు వృధా అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారిపై నుంచి నీరు రావడం ఆ నీటిలో నుంచి వాహనాలు వెళ్ళడం, వీధి కుక్కలు, పందులు ఆ నీటిని తాగడంతో అవి కలుషితం అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి రోడ్డు నీటిలో నానడం వల్ల రహదారి పాడైపోయే అవకాశం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, మండలంలో ఇటీవల డయేరియా వచ్చి ఇరువురు మృత్యువాత పడినట్లు స్థానికులు చెబుతున్నారు. తరచు నీటి ప్రవాహానికి రహదారి నాచుకట్టి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ సంఘటనపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

SERVICES

★ Job Openings on SAP in Various Modules-Infoteck Solutions -https://www.linkedin.com/company/infoteck-solutions/

(Ro.No.28358)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# అగరబత్తి తయారీ యూనిట్ సందర్శన

## కలెక్టర్ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పరిశీలన




సందర్శనలో పాల్గొన్న స్వయం సహాయక సంఘ సభ్యులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 22 ప్రభాతవార్త**

అగర్బత్తి తయారీ యూనిట్ను స్వయం సహాయక సంఘ సభ్యులు సందర్శించి తయారీ విధానం తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని లక్ష్యంతో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు కడియం మండలం నుండి 40 మంది స్వయం సహాయక సంఘ సభ్యులు తుని రూరల్ మండలం తేటగుంట తిమ్మాపురం లోగల సత్యదేవ అగర్బత్తి తయారీ యూనిట్ను సందర్శించారు. అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి అలంకారానికి ఉపయోగించిన పూలతో ఈ కేంద్రంలో అగర్బత్తీలు తయారుచేసి దేవస్థానంలో వినియోగించడం జరుగుతుంది. దీనిపై మంగళవారం శ్రీ సాయి దేవి, కరుణ, వరసిద్ధి వినాయక సంఘ సభ్యులు అగర్బత్తి తయారీ యాజమాని పోల్నాటి సూరిబాబు పువ్వులను పౌడర్ చేయు విధానం, పౌడర్తో ముడి సరుకు ఎంత శాతం కలపాలో సభ్యులకు తెలియజేస్తూ, స్వయంగా తయారు చేసి చూపించారు. తయారీ విధానంలో స్వయం సహాయక సంఘ సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. తయారీ విధానంపై కులం కుశంగా తెలియజేయడంపై సంఘ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ సర్ప్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ వి.వి ఎస్ మూర్తి సిసి బి తిలక్, ఎస్ పద్మారావు గ్రామ నాయకులు జల్లి కృపారావు చింతపర్తి నాగేశ్వరరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పుల్లేటికుర్రులో పిహెచ్సీ ఏర్పాటుకు చర్యలు

**అంబాజీపేట,అక్టోబర్ 22, ప్రభాతవార్త..**

మండలంలోని పుల్లేటికుర్రు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్యాధికారి ఎం.దుర్గారావు దొర తెలిపారు. స్థానిక మార్కెట్ పాలెం వద్ద నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ను, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎ.ఇంద్రావతి ఆధ్వర్యంలో మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ఓ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ముక్కామలలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇరుకు గదుల్లో కొనసాగుతుందని,దానిని పుల్లేటికుర్రులో ఖాళీగా ఉన్న బీసీ వసతి గృహంలోకి మార్పు చేయాలంటూ గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు మంగళగిరిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు లేఖ ద్వారా తెలియపర్చారన్నారు. దాంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ను పరిశీలించా మన్నారు. ముక్కామల, పుల్లేటికుర్రు గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ముక్కామల పీహెచ్సీ మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టల్ భవనంలో అన్ని రోగులకు అవసరమైన గదులతో పాటు వైద్య సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలు ఉన్నాయని సర్పంచ్ బాలరాజు డిఎంహెచ్ఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వడలి



కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి వి. లక్ష్మీపతి, పీహెచ్సీ సీహెచ్ఓ ఎం.రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ ఎ.రాధారాణినాం, మాజీ సర్పంచ్లు నూకపెయ్యి చిన్న, కంద్రేగుల గోపాలకృష్ణ, దొమ్మేటి సురేష్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభను కలిసిన శంఖవరం ప్రెస్క్లబ్ సభ్యులు


**ప్రత్తిపాడు అక్టోబర్ 22 ప్రభాతవార్త**

శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సత్య ప్రభ శంఖవరం ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షుడు కేలంగి హరినాథ్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సత్య ప్రభకు హరినాథ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు శంఖవరం మండలం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని, మీ హయాంలో జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. అనంతరం శంఖవరం మండలం ప్రెస్ క్లబ్ నూతన



కార్యవర్గం సభ్యులను బద్ది రామారావు, పర్వత సురేష్, వెన్నా శివ, మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), గాబు సుభాష్, తలపంటి బుజ్జి, బచ్చల గంగ, ఒలేటి లక్ష్మీనారాయణ, బద్ది రమణ, కంచిబోయిన శ్రీను, కూటమి నేతలు శుభాకాంక్షలు తెలిపారు.


# ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు



**మండపేట అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండపేట మండల పరిధిలో రేపటి నుండి ఆధార్ ప్రత్యక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండపేట మండల అభివృద్ధి అధికారి కే సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22 నుండి 25 తేదీల్లో మారేడుబాక రోడ్డులో గల మండపేట పబ్లిక్ స్కూల్ లో కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడిద,వై సీతానగరం, మేర్నిపాడు, పాలతోడు, జెడ్ మేడపాడుల్లో సచివాలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఆయా ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు వద్ద ప్రజలు సేవలు పొందాలని ఎంపీడీఓ కోరారు.

# ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు



**మండపేట అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండపేట పట్టణ పరిధిలో ఈ నెల 22 నుండి 25 వరకు ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. ఈ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22,23 తేదీల్లో ఆలమూరు రోడ్ లోని విజ్ఞాన్ విద్య సంస్థలలో కేంద్రం నిర్వహిస్తారు. ఈ నెల 24 న న్యూ కాలనిలోని అంగాన్ వాడి కేంద్రంలో, 25న గాంధీనగర్ 13 వ సచివాలయం లో ఆధార్ కేంద్రం ఏర్పాటుచేశారు.

# ఉచిత బస్సు పాసులు పంపిణీ




**అమలాపురంరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

అమలాపురం మహిపాలవీదికి చెందిన అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా వెత్సవారి అగ్రహారం మహాత్మా గాంధీ హై స్కూల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ను ట్రస్ట్ తరుపున దివంగత అబ్బిరెడ్డి రాందాస్ తనయుడు అబ్బిరెడ్డి మల్లేష్ చేతులమీదుగా పంపిణీ చేశారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ తన కుటుంబం వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడినా పుట్టిన ప్రాంతానికి సహాయం చెయ్యాలన్న సంకల్పంతో అబ్బిరెడ్డి రాందాస్ ట్రస్ట్ తరుపున మా సోదరుడు అబ్బిరెడ్డిసురేష్ ద్వారా అనేక సేవకార్యక్రమాలు చేస్తున్నామని రోగులకు ఆర్థిక సహాయ కార్యక్రమాలు, పేద విద్యార్థులను ఆదుకోవడం వంటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇవి కాకుండా గ్రామాల్లో కుడా వివిధ సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# జొన్నాడ చోరీ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్




**121 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన చిటికెన సోమరాజు తన భార్య ఆరోగ్యం క్షీణించడంతో వైద్యం నిమిత్తం హైదరాబాదులో నివాసం ఉంటున్న తన పెద్ద కుమార్తె ఇంటికి నెల రోజుల క్రితం వెళ్ళగా అక్టోబర్ 15వ తేదిన సాయంత్రం సోమరాజు చిన్న కుమార్తె, అల్లుడు జానా మారుతీ శివారామ్ లు వచ్చి కొన్ని బంగారు వస్తువులు తీసుకొని మిగిలిన వస్తువులు అదే ఇంట్లో భద్రపరచి యధావిధిగా తాళాలు వేసి వెళ్లి పోయినట్లు, అక్టోబర్ 10వ తేదిన పనిమనిషి ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రపరచు నిమిత్తం వచ్చి చూచేసరికి ఇంటి ప్రధాన ద్వారాలు తెరిచి ఉండటంతో వెంటనే తన యజమాని కి ఫోన్ ద్వారా తెలియపరచగా, సోమరాజు అల్లుడై జానా మారుతీ శివారామ్ కి ఫోన్ ద్వారా ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు బద్దల కొట్టి ఇంటిలో ఉన్న బంగారు వస్తువులను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించి ఆలమూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఆలమూరు ఎస్సై ఎం అశోక్ కేసు నమోదు చేసి ఈ కేసును చాలెంజిగా తీసుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ తనదైన శైలిలో దర్యాప్తు చేపట్టగా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద అనుమానాస్పదంగా తిరుగుచున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. దీనిపై రావులపాలెం సిఐ సిహెచ్ విద్యాసాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం భీమవరం వన్ టౌన్ బ్రాహ్మణ వీధి గునుపూడి పరిధి చెందిన ప్రస్తుతం ఏలేశ్వరం కాలేజీ రోడ్ నివాసముంటున్న పందిరి వెంకటనారాయణ, నెల్లూరు కోటమెట్ట షాదీ మందిర్ ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ బాషాలను అరెస్టు చేసి విసరణ జరపగా ముద్దాయిలు ఇరువురు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. జొన్నాడలో దొంగలించబడిన మొత్తం బంగారు ఆభరణాలు 312 గ్రాములు, రెండు



రోల్డ్ గోల్డ్ గాజులు కాగా ప్రస్తుతం 121 గ్రాములు బంగారు ఆభరణాలు, రెండు రోల్డ్ గోల్డ్ గాజులను స్వాధీనపరచుకోగా, మిగిలిన వస్తువులను నెల్లూరు ప్రాంతం నుండి రికవరీ చేయవలసి ఉన్నందని తెలిపారు. ముద్దాయిలను ఆలమూరు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై ఎం అశోక్, పోలీస్ సిబ్బంది సుబ్రహ్మణ్య స్వామి, ఎస్ బ్లేసన్, పి గంగాధర్, కే రాంబాబు, నెహ్రు, బి శ్రీనివాసరావు, కెవివి రవికుమార్, వి చిట్టిబాబులను కొత్తపేట డిఎస్పి వై గోవిందరావు అభినందించారు.

# ఆటో డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎస్పీ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ఆటో డ్రైవర్ నుస్ఫూర్తిగా తీసుకోవాలని రాజమహేంద్రవరం ఎస్పీ కోరారు. రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసులో సరైన సమాచారాన్ని జిల్లా పోలీస్ వారికి సరైన సమయంలో అందించి, బాలికలను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడంలో ఎంతగానో సహాయపడిన దేవరపల్లికి చెందిన కోటేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ ను జిల్లా ఎస్పీ పిలిపించి ప్రత్యేకంగా అభినందించి, సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ ఆటో డ్రైవర్ను అందరూ స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా తమ వంతుగా వారికి తెలిసిన సమాచారాన్ని జిల్లా పోలీసు వారికి అందించి, సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# మంత్రిని అయ్యాను అంటే కులం వల్లే...

## మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం,అక్టోబరు22, ప్రభాతవార్త**

మంత్రిని అయ్యానంటే కులం వల్లేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. వచ్చే నెల 24 న జరగనున్న శెట్టిబలిజ కార్తీక వన సమారాధన పురస్కరించుకుని అమలాపురం శెట్టిబలిజ సంఘీయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోనసీమ అల్లర్లు కేసులో తాను బాధితుడ్నే నని మీ పట్ల ఎప్పుడు విధేయుడుగా ఉంటా సత్తెమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నా కులం నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిందని పేర్కొన్నారు.కోనసీమ అల్లర్ల కేసులలో తనను అకారణంగా ఇరికించారని తాను కూడా బాధితుడినని మంత్రి సుభాష్ అన్నారు.అమాయకులు కేసులో ఇరుక్కోవడం జరిగిందన్నారు.ఆ కేసులను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆర్థిక,విద్య,వైద్యం ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉండటంలో వెనుకాడ నని మంత్రి స్పష్టం చేశారు.వచ్చే నవంబర్ 24న జరిగే శెట్టిబలిజ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి అయ్యే ఖర్చు తన తండ్రి మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం భరించనున్నట్లు తెలిపారు. ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తే తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,రాష్ట్ర నలుమూలల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి శ్రీనివాసు ఆర్థిక సహాయం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 22 ప్రభాతవార్త**

గొల్లప్రోలుమండలం దుర్గాడ గ్రామమ బిసి కాలనీ నందు నివాసం ఉంటున్న బీద కుటుంబనకు చెందిన పోన్నాడ పాము భార్య పోన్నాడ నాగమణి అకాలంగా మరణించినది. స్పందిన జ్యోతుల శ్రీనివాసు పోన్నాడ పాము నివాసానికి వెళ్ళి పోన్నాడ నాగమణి మరణం పట్ల నివాళి అర్పించి, కుటుంబసభ్యులైయిన పోన్నాడ ఆదివిష్ణు,వేణమ్మకు తగు భరోసాను ఇస్తూ...పోన్నాడ నాగమణి మరణంబీమాకు సంబంధించిన విషయంలో జనసేనపార్టీ తరుపున తగు సహాయసహకారం అందించడం జరుగుతుందని తగు హామిని ఇచ్చారు.మృతురాలు పోన్నాడ నాగమణి దశదిశకార్యక్రమాలుటపెద కార్యంఉనిమిత్తం జ్యోతుల శ్రీనివాసు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్,మొగిలి శ్రీను,



జ్యోతుల సీతరాంబాబు,పోలం త్రిమూర్తులు, చేశెట్టి భద్రం, మంతిన గణేష్,దూళ్ళ శివ,కోలా శివ,సఖినాల లచ్చబాబు,సాయిప్రియ సేవాసమితి జిల్లా కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన

## రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు రూ. లక్ష విరాళం

**గోకవరం అక్టోబర్ 22: ప్రభాతవార్త**

నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కోరుకొండ తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు, ప్రజలు తరలివచ్చి అన్న సమారాధనలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళం ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. సుమారు 5 వేల మంది కి అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల



ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, ఆలయ కమిటీ సభ్యులు నీరుకొండ బాబ్జి,పచ్చారి వెంకట రమణ, కానుబుజ్జి. సూర్యచంద్రం, నల్లమిల్లి సత్తి బాబు, కలచర్ల శ్రీను, తెలగంశెట్టి శివ కుమార్,ఆలయ సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి బాబీ అభినందన



**శంఖవరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దిశంఖవరం ప్రెస్క్లబ్కు నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు కేళంగి హరినాథ్ మరియు సభ్యులను జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్(బాబీ) అభినందనలు తెలిపారు. మంగళవారం కత్తిపూడి లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధిలో మీడియా పాత్ర ప్రధానంగా ఉందని, ప్రజాసమస్యలపై పోరాటం చేసే మీడియాకు జనసేన మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ, ఉపాధ్యక్షులు యండమూరి వెంకట్రావు, బత్తిన తాతాజీ, జాయింట్ సెక్రటరి రేలంగి దొరబాబు, ట్రెజరర్ గొర్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళకు రాష్ట్రానికి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని పాదయాత్ర

**మండపేట అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండపేట నియోజకవర్గ అభివృద్ధికి పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అందించే అవకాశం ఆ భగవంతుడు వేగుళ్ళకు ప్రసాదించాలని కపిలేశ్వరపురం మండలం, వాకతిప్ప గ్రామానికి చెందిన అల్లూరి రామకృష్ణ చౌదరి, చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం గ్రామ టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబులు అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామికి మొక్కుకుని మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. తొలుత మండపేట వేగుళ్ళ వీర్రాజు సెంటర్ (కలువపువ్వు సెంటర్) లోని శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో రామకృష్ణ చౌదరి, చంద్రు రాజు, ఉండవల్లి రాంబాబు లతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ యాత్రను ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రారంభించారు. 4 రోజులపాటు సాగే యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఎమ్మెల్యే ఆ భగవంతున్ని ప్రార్థించారు. అల్లూరి రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మండపేట ఎమ్మెల్యే గా వేగుళ్ళ జోగేశ్వరరావు



నాల్గవసారి ఘనవిజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు నెరవేరటంతో మొదటి సంకల్ప యాత్ర జులై 19 న చేపట్టామన్నారు. మండపేట నుండి తిరుమల కు పాదయాత్ర మొదలుపెట్టి 18 రోజులు అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నమన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్ళు కృషి చేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న సంధర్భంలో ఆ అమ్మలగన్న అమ్మ విజయవాడ కనక దుర్గమ్మ ఆయనకు ఆరోగ్యం, ఆయుస్సు, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పువ్వుల చిట్టిబాబుతో కలిసి రెండవ సంకల్ప యాత్ర ఈ నెల 7 వ తేదీన మండపేట నుండి విజయవాడ మొదలుపెట్టి 5 రోజులు పాదయాత్ర చేసి ఆ కనక దుర్గమ్మ ను దర్శించుకున్నమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కి పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అందించే అవకాశం ఆయనకు కల్పించాలని మనసా వాచా కోరుకుంటూ మూడవ సంకల్ప యాత్ర గా మంగళవారం మండపేట నుండి అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి సన్నిధికి చెల్లూరు టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు తో కలిసి పాదయాత్రగా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనానికై బయలుదేరుతున్నామని రామకృష్ణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, బీజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, టీడీపీ నాయకులు నూని ఏసుబాబు, మార్ని రామకృష్ణ, కర్రి తాతరావు, వాకతిప్ప ఎంపిటిసి ప్రసన్న కుమార్, తదితర్లు పాల్గొన్నారు.

# వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**రౌతులపూడి, అక్టోబర్ 22( ప్రభాతవార్త):**

రౌతులపూడిలో రోడ్ టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏడు వాహనాలపై కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్ టాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టమని శ్రీనివాస్ తెలిపారు. ఎక్కువగా ట్రాక్టరు ట్రైలర్స్, గూడ్స్ వాహనాలు ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్నట్టు గుర్తించామన్నారు. సకాలంలో టాక్స్ చెల్లించి జరిమానా బారిన పడకుండా వాహనాలు నడపాలని వాహనదారులకు ఆయన సూచించారు.

# అదృష్టం అంటే ఈమెదే !



అది 1915 ఏప్రిల్ 14. అట్లాంటిక్ మహా సముద్రంలో టైటానిక్ ఓడ ప్రయాణిస్తోంది. రాత్రి 11.40గం. విధులు నిర్వహిస్తోన్న నర్సు 'వయొలెట్ జెసాప్'తో సహా అందరూ నిద్రలోకి జారుకుంటున్నారు. అంతలో ఆమెకో పెద్ద అరుపు వినిపించింది. వచ్చి చూస్తే.. ఓడ భారీ మంచుకొండను ఢీకొట్టిందని తెలుసుకుంది. ఈలోపే అధికారులు ఆమెకు మహిళలనీ, పిల్లలనీ లైఫ్బోట్స్ లోకి ఎక్కించే బాధ్యత అప్పగించారు. కానీ, అందులోకి ఎక్కడానికి వాళ్లంతా భయపడుతుంటే. ధైర్యం నింపడానికి వయొలెట్‌ను మొదట బోట్‌లోకి ఎక్కమన్నారు అధికారులు. పడవలో కూర్చొన్న ఆమె ఒళ్లో ఓ శిశువును ఉంచి రక్షించమన్నారు. ఆ రాత్రి 1500 మంది చనిపోగా బతికిన 705 మందిలో తను కూడ ఒకరు. ఆ తరవాత. మొదటి ప్రపంచయుద్ధ సమయంలో 'బ్రిటిష్ రెడ్‌క్రాస్'లో చేరారు. గాయాలైన సైనికులను 'బ్రిటానిక్ ఓడలో బ్రిటన్‌కు తీసుకెళ్తున్నారు. దురదృష్టవశాత్తు ఓ భారీ బండరాయికి ఢీకొని ఆ ఓడ మునిగిపోతోంది. ఈ సమయంలో లైఫ్‌బోట్లకు ఓడ అడుగు భాగంలోని బ్లేడ్లు తగిలి ముక్కలు ముక్కలుగా అయిపోతున్నాయట. అది గమనించిన వయొలెట్ తన పడవలోంచి నీటిలోకి దూకేసింది. అప్పుడు ఓ బ్లేడు తగిలి తన తలకు తీవ్రగాయమైంది. అదృష్టవశాత్తూ కెప్టెన్ ఇంజిన్‌ను ఆపేయమని చెప్పడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది.

నిజానికి వయొలెట్ టైటానిక్ కంటే ముందు 'ఒలింపిక్' ఓడలో నర్సుగా పనిచేసింది. 1911లో ఈ ఓడ అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు హెచ్ఎమ్ఎస్ హాక్ అనే మరో ఓడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ఓడలూ బాగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో వయొలెట్‌ను రక్షించారట అక్కడి అధికారులు. అలా మొదటిసారి ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్న వయొలెట్‌కు టైటానిక్ అద్భుత అవకాశమనీ. అందులో ఉద్యోగం కోసం ప్రయత్నించమనీ స్నేహితులు చెప్పారట. అలా టైటానిక్‌లోకి వచ్చిందీమె. ఇలా ఒలింపిక్, టైటానిక్, బ్రిటానిక్..మూడు అతిపెద్ద ఓడ ప్రమాదాల నుంచీ బయటపడి మిస్ అనసింకబుల్ అయ్యారీమె. ఆ తరవాతా 42 ఏళ్లపాటు ఈ వృత్తిలోనే కొనసాగారు. రిటైర్ అయ్యాక 1950లో ఓ రోజు రాత్రి వయొలెట్‌కి ఫోన్‌కాల్ వచ్చింది మీరు టైటానిక్ మునిగిపోయినప్పుడు ఓ బిడ్డను కాపాడారట నిజమేనా? అన్నది అవతలి వ్యక్తి ప్రశ్న. దానికి వయొలెట్ 'అవును' అని సమాధానమిచ్చింది అప్పుడా వ్యక్తి నవ్వి 'ఆ బిడ్డను నేనే' అన్నారట. □

# యువతకీ, మహిళలకీ ఉపాధి కల్పిస్తూ..



సమాజానికి కొంతైనా తిరిగిచ్చేయాలి.. ఇదేదో సినిమా డైలాగ్ కాదు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్సార్) మనదేశంలోకి రాకముందే.. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే దీన్ని తమ స్లోగన్‌గా చేసుకుంది నాట్కో ఫార్మా. అందుకోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ని తన బిడ్డగా భావించారు. ఆ ఇంటి కోడలు స్వాతి నన్నపనేని. ట్రస్ట్ హెడ్‌గా ఆహారం, ఆరోగ్యం, విద్య, జీవన నైపుణ్యాలు, ఉపాధి కల్పన.. వంటివాటి ద్వారా పేదలకు శక్తినీ ఆత్మవిశ్వాసాన్నీ ధైర్యాన్నీ కలిగిస్తూ దుర్గమ్మలా రక్షణనిస్తున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

చిన్నప్పటినుంచీ 'నేనేంటీ.. ఏం చేయాలీ.. అన్న ప్రశ్న నన్ను వేధించేది. అందుకు నేను చదివిన రిషీవ్యాలీ స్కూల్, నీకంటూ ఓ వ్యక్తిత్వం ఉండాలనే నాన్న మాటలూ కారణం కావచ్చు. మాది వైజాగ్, నాన్న కంఠమణి రత్నకుమార్ న్యాయవాది. అమ్మ రమాదేవి. మా ఇంట్లో వేడుకలేవైనా ఆర్భాటాలు ఉండవు. ఆ రోజుల్లో వృద్ధాశ్రమాలకు తీసుకెళ్లేవారు. నాన్న కూడా రిషీవ్యాలీ విద్యార్థి ప్రపంచం పట్ల అవగాహన వస్తుందని చిన్నప్పుడే నన్నూ, అక్కనీ అక్కడ చేర్పించారు. పచ్చని పదును పెట్టేవి. ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ, పిజి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఫిల్ చేశా. అందులో నా రిసెర్చ్ టాపిక్.. ఆఫ్రికన్ అమెరికన్ విమెన్ ఇన్ లిటరేచర్ ఒకప్పుడూ ఆఫ్రికా తప్ప ఏ దేశంలోనైనా సాహిత్యంలో పురుషులదే హవా. కానీ అమెరికాకి బానిసలుగా వచ్చి పల్లెపదాలు పాడుతూ పనులు చేస్తూ ఆఫ్రికా మహిళలు ఎదిగిన తీరు, ఆత్మవిశ్వాసానికి ఆశ్చర్యపోయా. అన్నీ ఉన్నా మనకు లేని ఆ ధైర్యం వాళ్లకెలా వచ్చింది అనిపించేది.

**ఆడపిల్లల సంఖ్య పెరిగింది...** పెళ్లయ్యాక ఓరియెంట్ లాంగ్‌మన్ పబ్లిషింగ్ హౌస్‌లో పిల్లల సాహిత్యం, సోషల్ సైన్సెస్ పుస్తకాల విభాగానికి ఎడిటర్‌గా చేరా. మా సిఓఓ నందిని ప్రోత్సాహంతోనే ఆక్స్‌ఫర్డ్‌కి వెళ్లా. అక్కడి చదువు నాలో కష్టపడే తత్వాన్ని పెంచింది. తిరిగొచ్చాక ఓరియెంట్ లాంగ్‌మన్‌లోనే చేరా. ఓసారి మామయ్య వెంకయ్య చౌదరి నవన్నపనేని మన దగ్గరే చేయొచ్చు కదా అనడంతో అవగాహన పెంచుకోవడానికి తండాలూ నక్సల్ ప్రభావిత ఊళ్లకెళ్లా. వాళ్ల కష్టాలు చూశాక.. వాళ్లేం పాపం చేశారు అనిపించేది. కుటుంబం బాగుండాలంటే తల్లి బాగుండాలని గర్భిణులకి పోషకాహారం అందివ్వడం మొదలుపెట్టా. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా అంగన్‌వాడిలనూ తీర్చిదిద్దుతున్నా. స్కూళ్లకి సౌకర్యాలు కల్పించడం, పునర్నిర్మాణమూ చేస్తున్నాం. ఈమధ్య కొత్తూరులో ఆధునిక సౌకర్యాలతో స్కూలు కట్టిచ్చాం. అక్కడికొచ్చిన టీచర్లు ఇత చక్కని ప్రభుత్వ పాఠశాలను ఎక్కడా చూడలేదు అన్నారు. ప్రకృతిలోనూ పాఠాలు చెప్పే ఏర్పాట్లూ ఉన్నాయక్కడ. పరిశుభ్రమైన టాయ్‌లెట్లతో ఆడపిల్లల సంఖ్య పెరిగింది. ఇలా ఎన్నో స్కూళ్లను పునరుద్ధరించాం. స్పోర్ట్స్ ప్రాజెక్టులు, కెరియర్ కౌన్సెలింగ్‌తోపాటు గురుకుల ప్రవేశపరీక్షలూ రాయిస్తున్నాం. యువతకీ మహిళలకీ ఉపాధి కల్పించాం.

**లక్షలమందికి సేవలు....** ఓసారి నీలోఫర్ ఆసుపత్రిలో ఇద్దరు మృతశిశువులను చేతిలో పెట్టుకుని ఏడుస్తున్న తల్లిని చూశా. కనీసం కూర్చోవడానికి స్థలం లేదామెకు. అది చూసి తట్టుకోలేకపోయా. అక్కడో అవుట్ పేషెంట్ వార్డుని కట్టిచ్చా. గ్రామీణుల కోసం మొబైల్ క్లినిక్‌లు, ఎంఎన్‌జెలో పీడియాట్రిక్ పేలయాటివ్ కేర్, గుంటూరులోని జిజిహెచ్‌లో రూ.45కోట్లతో క్యాన్సర్ సెంటర్ వంటివీ ఏర్పాటు చేశాం. నిజానికి ప్రభుత్వాసుపత్రుల్లో మంచి వైద్యులున్నా రద్దీ కారణంగా ఓపిగ్గా చెప్పే తీరుఇక ఉండటం లేదు. అందుకే గాంధీ ఉస్మానియా, నీలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్, సరోజినీదేవి..వంటివాటిల్లో రోగుల్నీ గైడ్ చేసేందుకే కౌన్సెలర్లను పెట్టాం. ప్రభుత్వ సంస్థలతో కలిసే మేం సేవల్ని అందిస్తున్నాం. తెలుగురాష్ట్రాల్లో 50కి పైగా ఊళ్లల్లో లక్షలమందికి మా సేవలు అందించాం.

నిజానికి ప్రభుత్వమే పెద్ద ఎన్జీవో. ప్రభుత్వ స్కూళ్లూ ఆసుపత్రుల్లో చదువు బాగుండదనీ సౌకర్యాల్లేవన్న కారణంతో జనం వాటికి దూరమవకూడదు. ప్రభుత్వానికీ అన్నీ చేయడం కుదరకపోవచ్చు. అందుకే ఆ ఖాళీని మేం భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

ట్రస్ట్ సేవలు మొదట్లో సంతృప్తికోసం చేశా. ఇప్పుడు సమాజం పట్ల బాధ్యతగా భావిస్తున్నా. ఈ క్రమంలో ఎన్నో పురస్కారాలు అందుకున్నా.. ఈ రెండు దశాబ్దాల ప్రయాణం.. నన్ను నాకు పరిచయం చేసింది. ఏ డిగ్రీల్లోనూ దొరకని జ్ఞానాన్ని పొందా. దైవత్వాన్ని మించిన భావన అది. అందుకే సిఎస్ఆర్ అన్న పరిమితి పెట్టుకోలేదు. మాకిద్దరు పిల్లలు. వాళ్లతోపాటే ట్రస్ట్ కూడా నాకు బిడ్డే. సేవలకు సంబంధించి మామయ్య మావారు రాజీవ్ చాలా ప్రోత్సమిస్తారు. నేను ట్రస్ట్ పనుల్లో బిజీగా ఉంటే పిల్లల బాధ్యత రాజీవ్ తీసుకుంటారు. మా సిబ్బంది, వాలంటీర్లు.. గ్రామాల్లోనే ఉండి బాధ్యతగా విధుల్ని నిర్వర్తిస్తారు. సేవ అంటే.. ఇవ్వడం, తీసుకోవడం కాదు ఎవరి మనోభావాలూ దెబ్బతినకుండా గౌరవం తగ్గకుండా చూసుకోవడం కూడా. ఆ దిశగానే శక్తిమేరకు పనిచేస్తున్నా. □

# పొగడ్తకూ ఓ లెక్క ఉంది !

**'ఫస్ట్‌ర్యాంకుకు రెండు మార్కులు తగ్గితే కోప్పడతావు. ఇన్ని మార్కులు తెచ్చుకున్నాననని ప్రశంసించవు ప్రతి సారీ వంద శాతం వస్తేనే.. అంటారు కొంత మంది తల్లులు.** పిల్లలను పొగిడితే చెప్పినమాట వినరు అనుకోకుండా సందర్భంబట్టి కాస్తంత పొగిడి చూడండి అంటున్నారు నిపుణులు. అది వారికి ప్రోత్సహించి లక్ష్యసాధనవైపు నడిపించేలా ఉండాలట. అలాగే పొగడ్లకూ ఒక లెక్క ఉందట.



పిల్లలు సంతోషిస్తారని లేదా పొగడ్త ఇవ్వకపోతే బాధపడతారని కాకుండా నిజాయితీగా ప్రశంసించాలి. అది కూడా నిర్దష్టంగా ఉండాలి. తను చేసిన పని వల్ల లేదా చదువులో ముందుండటంతో కలిగే ప్రయోజనాలను వివరించి పొగడాలి. భవిష్యత్తులో ఈ మార్గాన్నే అనుసరించాలనే సూచన పిల్లల మెదడుకు చేరాలి.

- ఇతరులపై తను చూపించే ప్రేమ, పక్కవారికి సాయం చేసే గుణం వంటివి ప్రదర్శించినప్పుడు మీ పొగత్తన తప్పనిసరి. మున్ముందు కూడా ఆ తత్వాన్ని అలవరుచుకోవడం ఎంత మంచి విషయమో చెప్పి మరీ ప్రశంసించాలి.
- పిల్లలు కష్టపడి ప్రయత్నిస్తున్నప్పుడు ప్రశంస ప్రోత్సాహపూర్వకమైనదిగా ఉండాలి. ప్రశంసాపూర్వకమైన చిన్న సంజ్ఞ కూడా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.
- మంచి పని చేసినప్పుడే కాదు. వాళ్లల్లో ప్రతికూలమైన ప్రవర్తన కనిపించినప్పుడు కూడా సానుకూల శ్రద్ధ కనబరుస్తూ ప్రశంసలు కలపాలి. ఎలాగంటే, గతంలో నువ్వెంతో మంచిగా ఉన్నావు.ఇప్పుడెందుకిలా ప్రవర్తిస్తున్నావు అని విమర్శనాత్మకంగా లేదా గట్టిగా అరవకుండా, అదే పదాలను మృదువుగా చెప్పాలి. పిల్లలు ప్రతికూల అభిప్రాయాలకంటే, అందులోని ప్రశంసకే స్పందిస్తారు.
- అతిగా ప్రశంసించడం నివారించుకోవాలి. అతిశయోక్తి చేయకూడదు. ఎందుకంటే ఇది నిజమైన పొగడ్త ప్రాముఖ్యతను తగ్గస్తుంది.
- మనకు నచ్చింది చేశారని కాకుండా, పిల్లల తీసుకునే చిన్న చిన్న నిర్ణయాలు వారి లోఆ్యన్ని సాధించగలరనే నమ్మకం కలిగినప్పుడు ప్రశంసించాలి. అది వాళ్లలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగే నైపుణ్యాలను పెంచుతుంది. □


# ప్రసవానంతరం ఫిట్‌గా ..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవచ్చు. అయితే..ప్రసవానంతరం కూడా ఈ ఎక్సర్‌సైజ్ రొటీన్‌నుకొనసాగిస్తే శారీరకంగా, మానసికంగా మేలు కలుగుతుందంటున్నారు నిపుణులు.ప్రసవానంతర ఒత్తిడి నుంచీ బయటపడచ్చంటున్నారు. ఈ క్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగేప్రయోజనాలేంటో తెలుసుకుందాం ...



**వైద్యుల సలహా తప్పనిసరి......**

బిడ్డ జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు స్వయంగా తిరిగి తమ వ్యాయామం రొటీన్‌ని మొదలుపెడుతుంటారు. పొట్ట త్వరగా తగ్గించుకోవడానికి కాస్త కఠినమైన వ్యాయామాలు చేసే వారూ లేకపో లేదు. అయితే దీనివల్ల సత్ఫలితాల కంటే దుష్ప్రభావాలే ఎక్కువంటు న్నారు నిపుణు లు. అందుకే ప్రసవానం తరం వ్యాయామాలు మొదలు పెట్టాలను కుంటే మాత్రం. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్నారు. ప్రయోజనాలెన్నో..



- ◆ ప్రెగెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గి తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంటుంది.
- ◆ ప్రసవానంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సున్నితంగా తయారవుతాయి. కాబట్టి బరువులెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయకపోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం ముఖ్యం. ఈ క్రమంలో వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి.
- ◆ ప్రసవానం తరం వ్యాయామం వల్ల రాత్రుళ్లు నిద్ర బాగా పడుతుంది.ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది.
- ◆ ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్ల నొప్పులు, వంటి సమస్య లొస్తాయి. వీటికీ వ్యాయామం చక్కటి పరిష్కారం అంటున్నారు నిపుణులు. □

చాలామంది మహిళల్లో శక్తిస్థాయిలు క్షీణిస్తాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం మంచి సాధనం.

- ◆ తల్లైన తర్వాత చాలామంది అధిక బరువు, పొట్ట, నిద్రలేమి.. వంటి సమస్యల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు సాధన చేయడం మంచిది.

# అరవైల్లోనూ అందంగా ..

చాలా మందికి 30 దాటగానే చర్మం ముడతలు పడడం, గీతలు ఏర్పడడం.. వంటి వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ఇక వీటిని కవర్ చేసుకోవడనికి మేకప్‌ను ఆశ్రయించే వారే ఎక్కువ. ఫలితంగా సహజ సౌందర్యం దెబ్బతింటుంది. కానీ తైవాన్ మహిళలకు వయసును దాచుకునే పనే లేదు. మేకప్ అవసరం అంతకన్నా లేదు. ఎందుకంటే అక్కడ అరవై ఏళ్ల అమ్మమ్మలు కూడా అందమైన అమ్మాయిల్లా కనిపిస్తుంటారు. ఈవయసు లోనూ వారి చర్మం అంత కోమలంగా, ప్రకాశవంతంగా ఉంటుంది మరి! ఇంతకీ, వయసు పెరుగుతున్నా వన్నె తరగని అందంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటోన్న ఈ ముద్దుగుమ్మల సౌందర్య రహస్యాలేంటో తెలుసుకుందాం ..



**సహజసిద్ధమైన పదార్థాలతో...** అత్యవసర నూనెలు, షియా, బటర్, వెదురు, హెర్బల్ టీలు.. వంటి పూర్తిగా సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన సౌందర్య ఉత్పత్తుల్ని వాడడం. ఇంట్లో దొరకే పదార్థాలతోనే తమ అందాన్ని సంరక్షించుకోవడం.. ఈ చిట్కాలే తైవాన్ మహిళల్ని నవయవ్వనంగా ఉంచుతున్నాయట.

**గువా షాతో.. ఇన్‌స్టంట్ అందం....** గువా షా.. క్వార్జ్ లేదా జేడ్ రాయితో తయారుచేసిన ఈ సహజసిద్ధమైన సాధనాన్ని ప్రస్తుతం ప్రపంచమంతా వినియోగిస్తోంది. అయితే నిజానికి ఇది పుట్టింది చైనాలోనే. ప్రాచీన కాలం నుంచే అక్కడ మహిళలు దీన్ని ఉపయోగిస్తున్నారు. తైవాన్ మహిళల సౌందర్య రహస్యమూ ఇదే! కోమలంగా, సున్నితంగా ఉండే ఈ రాయితో ముఖం, మెడపై మర్దన చేసుకోవడం వల్ల.. ఆయా భాగాల్లో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే గువా షాతో మర్దన చేసుకోవడం వల్ల మనం ఉపయోగించే సౌందర్య ఉత్పత్తుల్ని చర్మం సులభంగా గ్రహించగలుగుతుందట! తద్వారా ఇన్‌స్టంట్ అందాన్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు తైవాన్ ముద్దుగుమ్మలు.



**ఆహారం, వ్యాయామం!** ప్రొటీన్‌లో ఉండే అమైనో ఆమ్లాలు చర్మంలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. తద్వారా చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ ప్రయోజనాల్ని పొందడానికే తైవాన్ మహిళలు ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని తమ మెనూలో చేర్చుకుంటారు. ముఖ్యంగా పుట్టగొడుగులు, బ్లాక్‌రైస్, సముద్రపు నాచు, నల్ల నువ్వులు, మచా టీ, గోజీ బెర్రీస్, ఎరుపు రంగు డేట్స్. వంటివి వారి రోజువారీ ఆహారంలో తప్పకుండా ఉంటాయట! అంతే కాదు, నరకమం తప్పకుండా వ్యాయామాలు చేయడం కూడా తమ సౌందర్య రహస్యంలో భాగమే అంటున్నారు తైవాన్ భామలు.

**జుట్టుకు పోషణ :** వివిధ రకాల జుట్టు సమస్యల్ని తగ్గించుకోవడానికి హెయిర్ స్ప్రేలు, షాంపూలు వాడడం మనలో చాలామందికి అలవాటు! కానీ ఎలాంటి జుట్టు సమస్యనైనా సహజసిద్ధమైన పదార్థాలతోనే తగ్గించుకుంటామంటున్నారు తైవాన్ మహిళలు. అల్లంతో ప్రత్యేక పద్ధతుల్లో తయారుచేసిన షాంపూ, పెర్ల్ పౌడర్-రోజ్ వాటర్ కలిపి తయారుచేసిన హెయిర్ మాస్క్. □

# అందుకే 'గుడ్డు' కావాలట..!

ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు కోడి గుడ్డులో ఉంటాయి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు,కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు..ఇవన్నీ ఇందులో పుష్కలంగా లభిస్తాయి. దీనివల్ల గలిగే ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..



- పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఉండే విటమిన్ ఎ, ల్యూటిన్, జియాకానసంథిన్.. లాంటి యాంటీఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతో పాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయి.
- జీవక్రియలు, సక్రమంగా సాగడంతోపాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లు తోడ్పడతాయి.
- . తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండేకోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడుతుంది.ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.
- . శరీరం, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో అధిక మొత్తంలో ఉంటాయి.
- ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయనంలో వెల్లడైంది.
- . శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోకపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీంతో అనేక సమస్యలు పొంచి ఉంటున్నాయి. అందువల్ల విటమిన్ డి ఎక్కువగా ఉండే గుడ్డును ఆహారంలో చేర్చుకోవటం మంచిది
- . ప్రొటీన్లతో నిండిన గుడ్డులో మనకు అవసరమైన అన్నిరకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా చేసినప్పుడు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. □

## కారం బిస్కెట్లు



**కావలసినవి :** బియ్యప్పిండి: కప్పు, మైదాపిండి: పావు కప్పు, ఉప్పు: కొద్దిగా, అల్లంతురుము: చెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు: కొత్తిమీర తరుగు: రెండు పెద్ద చెంచాలు, పిచ్చిమర్చి: రెండు, పెరుగు: రెండు పెద్ద చెంచాలు , నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారు చేసే విధానం :** బియ్య ప్పిండి, మైదాపిండి, ఉప్పు, ఉల్లం తురుము, పచ్చిమర్చి తరుగు, కొత్తిమీరు, కరివేపాకు ఓ గిన్నెలోకి తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. ఇందులో పెరుగూ కలిపాక నీళ్లు పోస్తూ పూరీపిండిలా చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి, వేయించేందుకు సరిపడా నూనె వేయాలి. బియ్యప్పిండిని చిన్నచిన్న చపాతీల్లో వత్తి బిస్కెట్లలా కోసుకుని కాగుతోన్న నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసుకోవాలి. ఇవి రెండుమూడు రోజుల వరకూ నిల్వ ఉంటాయి. □

# అతి సర్వత్రా వర్జయేత్

ఆధ్యాత్మికం

**ఈ సృష్టిలో ఆశలు, కోరికలు** ఉన్నది కేవలం మానవులకే ఇలాంటి ఆశలు, కోరికలు ఇంకే రకముయిన పశు, పక్షాదులకు, జంతుజాలానికి ఉండవు. అవి కేవలం అవి తినే ఆహారం కోసం తిరగడం, క్రూరజంతువులయితే వాటికంటే చిన్నవాటిని వేటాడి తింటాయి. అంతేకానీ తరువాతి రోజు కోసం ఏదీ దాచిపెట్టుకోదు. కానీ మనిషి మాత్రం తినేఆహారం బాగా యిష్టమయినదయితే కడుపులో యిమిడే పరిస్థితి లేకున్నా, అజీర్తి అయ్యేవిధంగా ఉన్నా కూడా జివ్వా రుచికోసం ఒక ముద్ద ఎక్కువే తినే ప్రయత్నం చేస్తాడు.ఇంకా కొన్నిసార్లున ఇంకొక పూటకోసం, రేపటి కోసం కూడా దాచిపెట్టుకుని తత్వం మనిషిది. ఒకప్పుడు ఏ పూటకు ఆ పూట తిండి దొరికితే చాలు అనే స్థితినుండి తినే తిండి పాడయినామంచిదే పారేద్దాం అనేఆలోచనాలు చేసే స్థాయికి మనిషి దిగజారిపోయాడు. మనం తినే ఆహారం మనకి సరిపోయినంతమేరకే తిన్నట్లయితే మిగిలిన ఆహారం ఇంకొకరి కడుపు నింపుతుంది. ఆ విషయం ఆలోచించకుండా కేవలం మన స్వార్థానికే ఆలోచిస్తున్నాము. ఎంతసేపు మనిషి మన అనగా తన, తన కుటుంబం, పిల్లలు, వారసులు ఇలాంటి ఆలోచనలతో అవినీతిగా సంపాదించడం, కూడబట్టడం చేస్తున్నాడు తప్ప సంఘం గురించి గానీ, వ్యవస్థ గురించిగానీ ఆలోచించే పరిస్థితిలో లేడు. ఇక కోరికలయితే హద్దేలేదు. ఉండటానికి ఒక్క ఇల్లు లేని వారు ఎంతోమంది ఉన్నారు. అక్రమంగా సంపాదించి ఇండ్ల మీద యింట్లు కట్టుకున్నవారు కూడా ఉన్నారు. అయితే ఇక్కడ ఎవరి సంపాదన, వారి కర్మఫలంవారిదే. కానీ కాస్తయినా ఎదుటివారిగురించి ఒక్క క్షణం కూడా ఆలోచించరు. కేవలం ఆస్తులు కూడబెట్టడం, ఆహారం దాచిపెట్టుకోవడం మాత్రమే యితర అన్ని విషయాల్లో కూడా మనిషి ఇలాగే జీవిస్తున్నాడు. అయినా ఆశలు, కోరికలు అనేవి గొప్ప గొప్ప ఋషుల్ని, మునుల్ని, చక్రవర్తుల్ని, దేవాధిదేవతలనే పాతాళానికి తొక్కేశారు. మానవత్రులం అందులో కలివేలంలో ఇలాంటి దుశ్చర్యలు అతిసాధారణంగా చెప్పుకోవచ్చు. ఎవరు ఎంత ధనవంతులయినా, ఆరోగ్యరీత్యా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎంతటి విద్యావంతులు, మేధావులయినా కర్మ ఏండేరోజు వచ్చిందంటే క్షణాల్లో నాశనమయిపోతారు. ఏది అతిగా చేయకూడదు. అందుకనే పెద్దలు ఎనాడో 'అతి సర్వత్రా వర్జయేత్' అన్నారు. అతిగా చేయడం, ఆలోచించడం అన్ని అనర్థాలకు మూలమేనని చెప్పడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. బలిచక్రవర్తి అంతటి గొప్ప దానగుణం కలిగిన వాడు ఇంకొకడు లేడు. దానం వలననే బలైనవాడు బలిచక్రవర్తి అంతటి గొప్పదాన గుణం కలిగిన వాడు ఇంకొకడు లేడు. దానం వలననే బలైనవాడు బలిచక్రవర్తి. అదే విధంగా అతి పిసినారి తనం వలన పాడయినవాడు దుర్యోధనుడు. క్షణికావేశం, అతి కోపం వలన పాడయిన వాడు విశ్వామిత్రుడు. రావణాసురుడు ఎంతటి గొప్ప విద్యావంతుడు. మోహపుబుద్ధి ఆయన్ను అధఃపాతాళానికి తొక్కేసింది. ఇలాంటి ఆశలు కోరకలు మనిషి తన ఆధీనంలో ఉంచుకోలేకపోతున్నాడు. కాబట్టే కోరికలు గుఱ్ఱాలవుతాయి.

**- పర్వతాల శ్రీనివాస్**

# హ్యాపీ బర్త్ డే వన్ అండ్ ఓన్లీ ఇండియన్ సూపర్ స్టార్



ప్రభాస్.. ఈ ఒక్క పేరు బాక్సాఫీస్ తారకమంత్రమై పాన్ వరల్డ్ అంతటా మార్మోగుతోంది. టాలీవుడ్‌లోహీరోలు పేరు తెచ్చుకోవటం చూస్తుంటాం. కాని టాలీవుడ్‌కే పేరు తెచ్చిన స్టార్ హీరో ప్రభాస్. ఆయన నంబర్ వన్ ఇండియన్ సూపర్ స్టార్ అని చెప్పేందుకు మాటలు కాదు ఆయన క్రియేట్ చేస్తున్న నెంబర్స్, రికార్డ్స్ తిరుగులేని నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రభాస్ సినిమాల బాక్సాఫీస్ నెంబర్స్ ట్రేడ్ పరంగా ఒక స్కేలింగ్ అయితే ప్రభాస్ సినిమా వస్తుందంటే పిల్లల నుంచి పెద్దల దాకా థియేటర్స్‌కు వెళ్లటం ఒక ఫినామినా. ఎప్పుడో ఒకసారి సినిమా చూస్తాం అనే మలి వయసు పెద్దలు కూడా ప్రభాస్ సినిమాకు థియేటర్స్‌కు కదలటం ఆయన ఒక యూనివర్సల్ యాక్సెప్టెన్సీ ఉన్న స్టార్ అని తెలియజేస్తుంటుంది. అందుకే బాక్సాఫీస్ దగ్గర డే1 రికార్డ్స్, ఫస్ట్ వీక్ రికార్డ్స్, వరల్డ్ వైడ్ హయ్యెస్ట్ గ్రాస్, రికార్డ్ స్థాయి ఓవర్సీస్ కలెక్షన్స్ సాధ్యమవుతున్నాయి. ప్రభాస్ చుట్టూ ఉన్న పాజిటివ్ వైబ్స్ ప్రేక్షకుల్ని ఇంతలా ఆకర్షిస్తున్నాయని అనుకోవచ్చు. సలార్‌లో ప్రభాస్ హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసినప్పుడు ఆ కటౌట్‌కు కొన్ని కొన్ని నమ్మేయాలి డ్యూడ్ అనుకున్నారు ఆడియెన్స్. అదీ స్క్రీన్ ప్రెజెన్స్‌లో ప్రభాస్‌కున్న చరిష్మా. బాహుబలి నుంచి పాన్ ఇండియా జైత్రయాత్ర మొదలుపెట్టిన ప్రభాస్ ఆ తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. వెయ్యికోట్ల రూపాయల గ్రాస్ రీజనల్ స్టార్స్‌కే కాదు, ఎంతోమంది బాలీవుడ్ స్టార్స్‌కు కూడా ఒక నెరవేరని కల, సాధ్యం కాని ఫీట్. కాని ప్రభాస్ అలవోకగా బాహుబలి 2, కల్కి 2898 ఎడి సినిమాలతో రెండుసార్లు థౌజండ్ క్రోర్‌గ్రాస్ మూవీస్ చేశాడు. బాహుబలి 2 డే1, 200 కోట్ల రూపాయలు వసూలు చేయటం ట్రేడ్ వర్గాలను అవాక్కయ్యేలా చేసింది. ఈ సినిమా కోసం ప్రభాస్ వెయ్యిరోజుల శ్రమ, కలెక్షన్స్ రూపంలో రిజల్ట్ ఇచ్చింది. కల్కి 2898ఎడి మూవీ 1100 కోట్ల రూపాయల గ్లోబల్ గ్రాస్ కలెక్షన్స్ చేయటం ప్రభాస్ రీసెంట్‌గా క్రియేట్ చేసిన ఒక సెన్సేషన్. ప్రభాస్ బిగ్ హీరోనే కాదు, బిగ్ టికెట్ హీరో అని ఈ బ్లాక్ బస్టర్స్ ప్రూవ్ చేస్తున్నాయి. ప్రభాస్ సినిమా అంటే ప్రొడ్యూసర్స్, ట్రేడ్ సెక్టార్‌లో ఒక గట్టి నమ్మకం ఏర్పడింది. ఆయన సినిమాల మీద ఎంతైనా ఖర్చు పెట్టొచ్చు, ఆపెట్టుబడికి ప్రభాస్ స్టార్‌డమ్, బాక్సాఫీస్ స్టామినానే పూచీ. అందుకే వందల కోట్ల రూపాయలతో బడ్జెట్‌తో ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు నిర్మిస్తున్నాయి. ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌసెస్. మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీనిర్మిస్తున్న ది రాజా సాబ్, ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టి సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమా, ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్. వీటిలో ది రాజా సాబ్ వచ్చే ఏడాది ఏప్రిల్ 10న థియేటర్స్‌లోకి రాబోతోంది. మిగతా మూవీస్ చిత్రీకరణలో వివిధదశల్లో ఉన్నాయి. ప్రభాస్ స్టార్‌గానే కాదు వ్యక్తిగానూ అంతే గొప్పవారు. తనను ఇంత పెద్దస్టార్‌ను చేసినఅభిమానులు, ప్రేక్షకులంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే సొసైటీలో ఏ విపత్తు జరిగినా ప్రభాస్ ముందుగా స్పందిస్తుంటారు. మిగతా స్టార్స్ కంటే రెట్టింపు డొనేట్ చేస్తుంటారు. ఈ ఏడాది కేరళలో వయనాడ్ విలయానికి విపత్తు సాయంగా తనవంతు రూ.2 కోట్లు ఇచ్చారు.

# డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ మూవీ 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సురేష్‌కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్‌చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్ అక్టోబరు 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **'పొట్టేల్ మీ దగ్గరికి ఎలా వచ్చింది? ఇందులో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** ఈ ప్రాజెక్ట్ గురించి మొదట నిర్మాత నిశాంక్ కాల్ చేసిన చెప్పారు. తర్వాత డైరెక్టర్ సాహిత్ కథ చెప్పారు. కథ చాలా బావుంది. అయితే ఇంతకు ముందు మదర్‌గా ఒక వెబ్ సిరీస్ చేశారు. మళ్లీ మదర్ అంటే సిమిలర్ అవుతుందేమో అనుకున్నాను. అయితే ఇందులో చదువు అనే పాయింట్ చాలా నచ్చింది. ఇంత మంచి కాన్సెప్ట్ కథలో ఎలా అయిన పార్ట్ కావాలని చేశాను. చేసిన తర్వాత తెలిసింది. ఆ సిరీస్‌లో చేసిన రోల్‌కి ఇందులో రోల్‌కి కంప్లీట్ డిఫరెన్స్ వుంది. ఎక్కడా పోలిక లేదు. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

-ఇందులో నా క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. ట్రైలర్‌లో ఎక్కువ రివిల్ చేయలేదు. సినిమాలో అందరూ సర్‌ప్రైజ్ అవుతారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు బుజ్జమ్మ. ఈసినిమా తర్వాత బుజ్జమ్మ అనన్య అని పిలుస్తారు. అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ క్యారెక్టర్‌ని డైరక్టర్ చెప్పినట్లు చేశాను. **ట్రైలర్ రిలీజ్ తర్వాత రియాక్షన్ ఏమిటి?**

- అన్ ఎక్స్‌పెక్టెడ్‌గా చాలా మంది ఫ్రెండ్స్ కాల్ చేసి ట్రైలర్ అదిరిపోయిందని చెప్పారు. వకీల్ సాబ్ మినహిస్తే ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో వన్‌ఆఫ్‌ది బెస్ట్ ట్రైలర్ అని చెప్పారు. **'పొట్టేల్ టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?**

-పొట్టేల్ ఇంటిగ్రల్ పార్ట్ ఆఫ్ ది స్టోరీ. పొట్టేల్ లేకపోతే ఈ కథలేదు. పొట్టేల్ పరుగెత్తుతూ వెళ్తున్నప్పుడు కొండ అడ్డం వస్తే దాన్ని ఢీకొడుతుంది. కానీ ఆగతు. అది పొట్టేల్ నేచర్. ఈ సినిమాలో మా హీరో క్యారెక్టర్ కూడా అలాగే ఉంటుంది. ఏ ప్రాబ్లం వచ్చిన ముందుకు వెళ్లడమే కానీ వెనక్కు వచ్చే సమస్యేలేదు. అలా రెండు విధాలుగా ఈ సినిమా టైటిల్‌కి జస్టిఫికేషన్ వచ్చింది.

**యువతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

- యువ వెరీ టాలెంటెడ్. మేమిద్దరం ఇన్ఫోసిస్‌లో వర్క్ చేసేవాళ్లం. అక్కడ ఆయన షార్ట్ ఫిలిమ్స్ వచ్చేసేవాళ్లు. ఆయనతో ఎప్పుడూ నేరుగా మాట్లాడలేదు. కానీ ఆయన చేసిన షార్ట్ ఫిలిమ్స్. ఆ ఫ్యాషన్‌తో ఇన్స్పైర్ అయి ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ సినిమాలో చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేస్తున్నాను. పర్ఫార్మెన్స్ చాలా అద్భుతంగా చేశారు. ఆడియెన్స్‌కు తప్పకుండా నచ్చుతుంది. **ఈ సినిమా మేజర్ హైలెట్స్ ఏమిటి?** ఈ సినిమాకి మెయిన్ హైలెట్. కమర్షియల్ ఎలిమెంట్స్‌ని, మేసేజ్‌ని, తెలంగాణ కల్చర్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసిన సినిమా ఇది. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ చాలానచ్చింది. యువ, పాప మధ్య వచ్చే సీన్స్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వల్ల చాలా ఎమోషనల్‌గావుంటాయి. యాక్టర్స్ అందరి పెర్ఫామెన్స్‌లు అద్భుతంగా వుంటాయి. **ఈ సినిమాలో లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ ఏంటి?**

-కథ, క్యారెక్టర్, డైరెక్టర్ అప్రోజ్ అయ్యే విధానం బాగుంటే సినిమా చేయొచ్చు అనే ఫీలింగ్ ఉండేది.




## 'మజాకా' క్రూషియల్ వైజాగ్ షెడ్యూల్ ప్రారంభం

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కు ధమాకా మేకర్ త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ న్యూ షూటింగ్ షెడ్యూల్ వైజాగ్‌లో ప్రారంభమైంది. 20 రోజుల లెంగ్తీ షెడ్యూల్‌లో, సందీప్ కిషన్, ఇతర ముఖ్యమైన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నందున ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. సంక్రాంతి బుల్లోడు అవతార్‌లో సందీప్‌కిషన్‌ను ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా ప్రామిస్ చేసింది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాథరావు నక్కినతో సక్సెస్‌ఫుల్ అసోసియేషన్‌ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు రాశారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్న మార్క్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.



## 'బఘీర' చూసి ఆడియెన్స్ బ్లెస్ చేయాలి




ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బఘీరతో అలరించబోతున్నారు. విలేకరుల సమావేశంలో హీరో శ్రీమురళి సినిమా విశేషాలని పంచుకున్నారు.

**బఘీర ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** ప్రశాంత్ నీల్ ఫస్ట్ స్టోరీ ఇచ్చారు. నన్ను ఈ స్టోరీ చేయమని చెప్పారు. ఆయన అంటే నాకు చాలా ఇష్టం.

**తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నారు?** మా అత్తగారిది నెల్లూరు. ఇంట్లో వైఫ్, అత్తగారు తెలుగు మాట్లాడుతారు. అలా వచ్చింది.

**ఈ క్యారెక్టర్ కోసం మూడేళ్లు జిమ్ ట్రైనింగ్ తీసుకున్నారని విన్నాం?** అవునండి. క్యారెక్టర్ అలాంటిది. నేను నిజానికి ఫుడ్ లవర్‌ని. చికెన్, మటన్, రైస్ అన్ని ఇష్టంగా తింటాను.

**డైరెక్టర్ డాక్టర్ సూరి గురించి?** ప్రశాంత్ నీల్ స్టోరీ ఇచ్చారు. డైరెక్టర్ సూరి 100శాతం కథని అద్భుతంగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు.

**ప్రశాంత్ నీల్ సపోర్టు ఎలా ఉండేది?** నాకు ప్రశాంత్ నీల్ సపోర్టు ఎప్పుడు ఉంటుంది. టీంలో అందరం డిస్కస్ చేసుకునేవాళ్లు. ప్రశాంత్ నీల్‌కి గ్రేట్ విజన్ ఉంది.

**ఈ సినిమా షూటింగ్‌లో మీకు గాయాలు అయ్యాయని విన్నాం?** షూటింగ్‌లో అవి కామన్. నిజంగా ఈ సినిమా చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని.

**రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి?** ఫెంటాస్టిక్. నేను ప్రకాష్‌రాజుకి పెద్ద ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. అయన్నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. **మీ నుంచి తెలుగులో వస్తున్న మొదటి సినిమా ఇది, ఈ సినిమానే తీసుకురావడానికి కారణం?** ఇది మా ప్రొడక్షన్ కాల్. చాలా మంచి సినిమా చేశా. దేశమంతా చూడదగ్గ సినిమా ఇది.

**అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ గురించి?** అజనీష్ ది బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. ఆయన డిఫరెంట్ సినిమాలు చేస్తుంటారు. మిగతా సినిమాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో చాలా డిఫరెంట్ మ్యూజిక్ ఉంటుంది. **ఉగ్రం2 అనౌన్స్ చేశారు కదా..అందులో మీ క్యారెక్టర్ గురించి?** అది నాకు తెలయదండి. మీరు ప్రశాంత్ నీల్‌ని అడగాలి. ఆయనతో వర్క్ చేయడానికి నేను ఎదురుచూస్తున్నాను. **ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 20 యేళ్లు పూర్తయింది కదా..ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?** ఫెంటాస్టిక్ జర్నీ. నా సినిమాలన్నీ ఇష్టపడి చేశాను. మిస్టేక్స్ నుంచి నేర్చుకున్నాను. ఇంకా బెటర్ మూవీస్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. **మల్టీ స్టారర్ సినిమాలు చేయడానికి ఆసక్తి చూపుతారా?** కథ బావుండి, కథలో నా క్యారెక్టర్ ఇంపార్టెన్స్ ఉంటే మల్టీ స్టారర్స్‌లో పార్ట్ అవడం నాకు ఇష్టమే. **కొత్త ప్రాజెక్ట్స్ గురించి?** త్వరలోనే చెబుతాను.

## 'మట్కా' సలోని ఫస్ట్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమాలో ప్రతి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సలోని క్యారెక్టర్‌ని పద్మగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. సలోని చీరకట్టులో హుందాగా కనిపించారు. సాడ్ నెస్, స్ట్రెంత్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్ డెప్త్ తెలియచేస్తోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవిశంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఒపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.






# 'లక్కీభాస్కర్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక

వైవిధ్యభరితమైన సినిమాలు, పాత్రలతో దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. దుల్కర్ సినిమాలను ఖచ్చితంగా థియేటర్లలో చూసి అనుభూతి చెందాలనే ప్రేక్షకుల నమ్మకాన్ని ఆయన పొందగలిగారు. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామమ్' వంటి ఘన విజయాలను సొంతంచేసుకున్న దుల్కర్, తన తదుపరి చిత్రం 'లక్కీభాస్కర్' కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి, ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'సాధారణ మనిషి యొక్క అసాధారణ ప్రయాణం'గా 'లక్కీభాస్కర్' చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. ఇక ఇప్పుడు చిత్ర బృందం, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'లక్కీ భాస్కర్' ట్రైలర్‌ను ఆవిష్కరించింది. హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్‌లో ట్రైలర్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, '14 నెలల తర్వాత నా నుంచి వస్తున్న సినిమా 'లక్కీభాస్కర్'. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది నాకు చాలా ప్రత్యేకమైన చిత్రం. హాస్యం ఉంటుంది, భావోద్వేగాలు ఉంటాయి, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఉంటాయి. సంగీతం బావుంటుంది. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాన్న అన్నారు. కథానాయిక మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇప్పటి వరకు నేను చేసిన పాత్రల్లో సుమతి పాత్ర నాకు బాగా ఇష్టమైన పాత్ర. ఈ 'లక్కీ భాస్కర్' అనే మనసుకు దగ్గరైన చిత్రం ఈ సినిమాలో భాగం కావడం చాలా సంతోషంగా వుంది. నాకీ అవకాశమిచ్చిన వెంకీ, వంశీలకు ధన్యవాదాలు. అక్టోబరు 31న థియేటర్లలో కలుద్దామని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, సినిమాలో ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంద్ది అన్నారు. 'లక్కీభాస్కర్' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. డబ్బు కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే భాస్కర్ పాత్రలో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. అతను మంచివాడు చెడ్డవాడిగా ఉండాలనుకోవడం లేదు. తాను తలచుకుంటే ఏదైనా చేయగలిగే అంత ధనవంతుడు కావాలని అనుకుంటాడు. బాగా డబ్బు సంపాదిస్తే శ్వాస కూడా గౌరవించబడుతుంది అనేది అతని సిద్ధాంతం. భాస్కర్ పాత్రలో దుల్కర్ సల్మాన్ అద్భుతంగా ఒదిగి పోయారు. సుమతి పాత్రలో మీనాక్షి తనదైన ముద్రవేశారు. దుల్కర్ సల్మాన్‌తో ఆమె సన్నివేశాలు కట్టిపడేశాయి. భారతీయ సినిమాకి అద్భుతమైన ప్రదర్శనలతో కూడిన వైవిధ్యభరితమైన డ్రామాని అందిస్తున్నట్లు ట్రైలర్‌తో స్పష్టమవుతోంది. ప్రముఖ ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి తన అద్భుతమైన కెమెరా పనితనంతో 80-90ల బొంబాయి నగరంలోకి మనల్ని తీసుకెళ్లారు. బొంబాయిని పునర్నించే విస్తృతమైన సెట్‌లను రూపొందించడంలో అప్పటి వాతావరణాన్ని సహజంగా కనుల ముందు నిలిచేలా చేయడంలో కళా దర్శకుడు బంగ్లాన్ ప్రతిభ అడుగడుగునా కనిపిస్తోంది. ప్రముఖ స్వరకర్త జి.వి. ప్రకాష్‌కుమార్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు అదనపు బలంగా నిలిచింది. ఇప్పటికే పాటలతో విశేషంగా ఆకట్టుకుంటున్న ఆయన నేపథ్యం సంగీతంతో అద్భుతాలు సృష్టించబోతున్నారని ట్రైలర్‌తో చెప్పేశారు. జాతీయ అవార్డు గ్రహీత నూలి కూర్పు ఈ చిత్రాన్ని మరింత అందంగా మలచనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న 'లక్కీభాస్కర్' చిత్రం తెలుగు, మలయాళం, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అక్టోబరు 31న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.



# 'ధూం ధాం' సినిమా టీజర్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. నవంబర్ 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతుంది. ఈ నేపథ్యంలో స్టార్ డైరెక్టర్ మారుతి 'ధూం ధాం' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా బాగుందని చెప్పిన మారుతి, మూవీ టీమ్‌కు తన బెస్ట్ విషెస్ అందించారు. హీరోహీరోయిన్లు చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ లవ్ స్టోరీతో 'ధూం ధాం' సినిమా టీజర్ ప్రారంభమైంది. ఈ లవ్ స్టోరీతో పాటు తండ్రీకొడుకుల మధ్య ఎమోషనల్ బాండింగ్ ఈ సినిమాలో చూపించబోతున్నట్లు టీజర్‌తో తెలుస్తోంది. చేతన్ కృష్ణ చేసిన విలేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటోంది. వెన్నెల కిషోర్ పెళ్లి సందడిలో డిజైన్ చేసిన కామెడీట్రాక్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది. లవ్, ఫ్యామిలీ, ఎమోషన్, యాక్షన్, కామెడీ.. ఇలా థియేటర్‌లో ప్రేక్షకుడు చూసి ఎంజాయ్ చేసే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో "ధూం ధాం" టీజర్ ఇంప్రెస్ చేస్తోంది. నటీనటులు- చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్, సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్- డైలాగ్స్: ప్రవీణ్ వర్మ, కొరియోగ్రఫీ: విజయ్ బిన్ని, భాను, లిరిక్స్: సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, ఫైట్స్: రియల్ సతీష్, పబ్లిసిటీ డిజైనర్స్: అనిల్, భాను, ఆర్ట్ డైరెక్టర్: రఘు కులకర్ణి, ఎడిటింగ్: అమర్ రెడ్డి కుడుముల, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ్ రామస్వామి, మ్యూజిక్: గోపి సుందర్, స్టోరీ స్క్రీన్‌ప్లే: గోపీ మోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శివ కుమార్, పిఆర్ఓ: జిఎస్‌కె మీడియా, ప్రొడ్యూసర్: ఎంఎస్ రామ్ కుమార్.



# ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం

## మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆయన ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సిబ్బండ వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించేలా ప్రేరణ ఇచ్చాయని పేర్కొన్నారు. మంగళవారం కొమురం భీం జయంతి సందర్భంగా తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొమురం భీం త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నదిపై ప్రాజెక్టును చేపట్టిందని గుర్తు చేశారు. కొమురం భీం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి నియంతృత్వాన్ని తుద ముట్టించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కొము రంభీం ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తున్నదనీ, మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను సహించం**

తెలంగాణ గంగా జమున సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏ మాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు. ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటనపై స్పందించిన మంత్రి సురేఖ మానసిక దుర్భలురు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారనీ, సమాజంలో అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని స్పష్టం చేశారు. ముత్యాలమ్మ గుడి ఘటనలో కొంత మంది అల్లరి మూకలు మతసామరస్యానికి భంగం కలిగేలా చేస్తున్నారనీ, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల పట్ల సంయమనం పాటించాలనీ, హైదరాబాద్ నగర మతసామరస్యాన్ని కాపాడాలని మంత్రి సురేఖ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఓటరు చైతన్యంలో మీడియా అవార్డు-2024కు ఎంట్రీలు ఆహ్వానం

## ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం, అవగాహనపై అవార్డులు..

## 2025 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున అవార్డు ప్రదానం

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఓటర్ల చైతన్యం మరియు అవగాహన ప్రచారంలో ఉత్తమంగా కృషి చేసిమ మీడియా సంస్థలకు 2024 పేరిట భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రధానం చేసేందుకు వివిధ మీడియా సంస్థలనుండి ఎంట్రీలను ఆహ్వానిస్తోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ఆన్లైన్ మీడియాం రంగాల్లో ఓటర్లలో చైతన్యం మరియు అవగాహన పెంపొందించేందుకు ఉత్తమ కృషి చేసిన వారికి రంగానికి ఒక అవార్డు వంతున భారత ఎన్నికల సంఘం 2012 నుండి ప్రతి యేటా అవార్డులు అందిస్తోందని తెలిపారు. 2014 ఏడాదికి సంబంధించి వచ్చే ఏడాది జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం రోజున ఈ అవార్డులను ప్రధానం చేయనుందని ఆయన తెలియజేశారు. అవార్డు కింద ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపిక ప్రధానం చేయనున్నారని సిఇఒ పేర్కొన్నారు. ఉత్తమ ఎంట్రీల ఎంపికలో ఎన్నికల కమీషన్ తన లేఖలో స్పష్టం చేసిందన్నారు. ఎంట్రీలకి సంబందించి విధిగా మీడియా హౌస్ యొక్క పేరు, అడ్రస్, టెలిఫోన్ నంబరు, ఫ్యాక్స్ నంబర్లు మరియు ఇ–మెయిల్ అడ్రస్ స్పష్టంగా వ్రాసి పంపాల్సి ఉంటుందని తెలిపారు. ఎంట్రీలను వచ్చే డిశెంబరు 10వ తేదీలోగా రాజేశ్ కుమార్ సింగ్ అండర్ సెక్రటరీ ఎలక్షన్ కమీషన్ ఆప్ ఇండియా , నిర్వాచన్ సదన్, అశోకా రోడ్లు న్యూఢిల్లీ 110001 అడ్రస్ కు పంపాల్సి ఉంటుందని తెలియజేశారు.

# తెలంగాణలో 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తి

## బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయిందని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాం చందర్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందన్నారు. సెప్టెంబరు 2న మొదలైన కార్యక్రమంలో అక్టోబరు 15వ తేది వరకు నిర్ణయించారు. దేశంలో మహారాష్ట్ర, జార్ఖండ్‌తో పాటు ఉప ఎన్నికల దృష్టాల అక్టోబరు 30వ తేది వరకు పొడగించారన్నారు. ప్రతి రోజు 45వేల చొప్పున సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. మిస్‌కాల్డ్ ద్వారా సుమారు నాలుగు లక్షల మంది, ఆన్‌లైన్ ద్వారా 20లక్షల మంది మెంబర్‌షిప్ జరిగిందన్నారు. మొత్తం తెలంగాణలో 24లోల సభ్యత్వ నమోదు పూర్తయిందన్నారు. సుమారు 100 మెంబర్ షిప్‌పైగా చేసిన వారే యాక్టీవ్ మెంబర్‌షిప్‌లో చేరుతారన్నారు. అక్టోబరు 17వ తేది నుంచి 9వేల మంది యాక్టీవ్‌లో చేరారని అన్నారు. కేవలం బిజెపిలో మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందన్నారు. బిజెపిలో ప్రజాస్వామ్య పద్దతిలో సాంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. యువకులు, మహిళలు, రైతులు అన్ని వర్గాల ప్రజల నుంచి సభ్యత్వాలు స్వీకరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యాదర్శి కొల్లి మాధవి, గోలి మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్య పెంచుతాం

## టిజిఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో టీజీఎస్ఆర్టీసికి చెందిన బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా యాజమాన్యం దృష్టికి వచ్చాయనీ, రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటోందనీ, ఇందుకు అనుగుణంగా బస్సులను ఎప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. అయినా, కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చిందన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతామనీ, ఆ దిశగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు ఉంచుకుని ఫుట్ బోర్డు ప్రయాణం చేయకుండా సహకరించాలని విద్యార్థులకు ఈ సందర్భంగా సజ్జన్నర్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌పై బురద చల్లడమే కెటిఆర్ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లడమే మాజీ మంత్రి కెటిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు రాజభోగాలు అనుభవించి, ఇప్పుడు అవన్ని దూరం అవ్వడంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. దామగుండంకి భూమి కేటాయించినప్పుడు తొమ్మిది లక్షల చెట్లు ఉన్నాయని కెటిఆర్‌కి ఎందుకు గుర్తులేదు. తొమ్మిది లక్షల చెట్లు అని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు. కెటిఆర్ జిఓలో ఏముందో తెలుస్తా నీకు, ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉంది. ఇదెందుకు చెప్పడం లేదన్నారు. ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉందన్నారు. తొమ్మిది లక్షలచెట్లు పోతాయని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు.

రాడార్ వ్యవస్థలో 1000 కిలోమీటర్ ఉన్న సిగ్నల్ అందిస్తుందన్నారు. సముద్ర మట్టానికి ఎత్తులో ఉన్న దామగుండం ఉంది కాబట్టి రాడర్‌ను పెట్టారన్నారు. ఇవన్ని కెటిఆర్‌కు తెలియదని, అంతా బుక్ నాలెడ్జ్, ప్రాక్టికల్ నాలెడ్జ్ లేదన్నారు. సిఎం రేవంత్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు దామగుండంలో రాడార్‌కి శంకుస్థాపన చేశారు. కేంద్ర నిర్ణయానికి సిఎం రేవంత్ మద్దతు ఇచ్చారన్నారు.

# అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పెద్ద వీధిలో గల ప్రముఖ వ్యాపారి పాబోలు రామ సుబ్రహ్మణ్యం (రాంబాబు) (60), నాగమణి (57) దంపతులు మంగళవారం ఉదయం ఆత్మ హత్యకు పాల్పడ్డారు. ఈ సంఘ టనతో అంబాజీపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారు రాసిన సూసైడ్ నోట్‌లో తాము అనారోగ్యం పాలయ్యామని, అప్పుల బాధలు కూడా ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నామని పేర్కొన్నారని స్థానిక పోలీసులు తెలిపారు. సంఘటన స ్థలాన్ని అంబాజీపేట ఎఎస్ఐ సూర్య నారా యణ పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మామిడి కుదురు ఎస్సై ఎ.చైతన్య కుమార్ కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా 2013లో పాబోలు రామ సుబ్రహ్మణ్యం కుమారుడు, కోడలు, మనవళ్లు కూడా రాజమండ్రిలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఆత్మహత్య చేసుకోవడం కూడా అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అదే తరహాలో రాంబాబు దంపతులు ఆత్మహత్య చేసుకోవడం పలువురిని కలచి వేసింది.

## ఎఐసిసి డేటా, టెక్నాలజీ సెల్ వైస్‌చైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమతితో ఏఐసిసి డాటా, టెక్నాలజీ సెల్ వైస్ ఛైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా సయ్యద్‌ను నియమించారు. పార్టీ జనరల్ సెక్రటరీ కె.సి వేణుగోపాల్ ఉత్త ర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు.

# వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కొట్లాడేది కమ్యూనిస్టులే

## సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం కమ్యూనిస్టులేనని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి(ఏఐడీఆర్ఎం) 2వ జాతీయ మహాసభల సన్నాహక సమావేశంలో కూనంనేని పాల్గొన్నారు. కే యేసురత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, నాయకులు ఎం బాలనరసింహ, పాలమాకుల జంగయ్య, డీజే సాయిలు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటుహక్కును కల్పించడం మహత్తరమైనదన్నారు. సమ న్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తుందన్నారు. తరతరాలుగా అణచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడి, పీడనల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక, దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అఖిలభారత దళిత హక్కుల పోరాట సంఘం అన్నారు. సంఘం 2వ జాతీయ మహాసభలు జనవరి 5 నుంచి 7 వరకు హైదరాబాద్ నగరంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

# హిందూ ప్రజలు, సంస్థలపై ముఖ్యమంత్రికి ద్వేషం

## మత విద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదు

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** హిందూ ప్రజలు, సంస్థల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వేషభావంతో ఉన్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీది ఒకటే కల్చర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మతవిద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మతో న్మాదులకు ఆశ్రయం ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నా, నియంత్రించే ప్రయత్నం చేయలేదన్నారు.

హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన విషయంలో ప్రశ్నిస్తున్న వారిపై సంఘ విద్రోహశక్తులుగా, మతోన్మా దులుగా, దుర్మార్గులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అన్నారు. కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నర ఖర్చాల్లో ముఖ్య మంత్రులను మార్చాలన్న సైతం మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. 1978లో రమీజా బీ హత్య కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో మత కలహాలు చెలరేగాయని ఇలా ఎన్నో ఉన్నా యన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చాలచోట్ల ఉన్మాదంతో జిహాదీ పేరుతో బాంబు దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నాయ న్నారు. తెలం గాణలో పది సంవత్సరాల పాలన లో మతకలహాలతో జరిగిన దాడుల్లో వంద లాది మంది చని పోయా రన్నారు. ఇలాంటి భయా నక పరిస్థితుల తరువాత ఏ షాపుకెళ్లినా, జన సమర్ధంగా ఉన్న ప్రాంతాలకు మెటల్ డిటెక్టర్లు లేకుండా అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై, సమాజాన్ని అస్థిరపరిచే టెర్రరిస్టుల మీద ఉక్కు పాదం మోపారన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై దాడి ఘటన తరువాత హిందూ ప్రజానీయం ఆత్మగౌరవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని కించపరిచే ప్రసంగాలు చేస్తున్నది ఎవరో తెలిపోయిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సంఘ విద్రోహ శక్తుల కుట్రలను నిగ్గ తేల్చాలన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హిందూ ప్రజల ఆత్మ గౌరవాన్ని విశ్వాసాన్ని కాపాడటంతో విఫల మైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంఐఎం మెప్పుకోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నందునే బిజెపి పోరాటం చేస్తుందన్నారు. అన్ని మతాలను సమానంగా చూసే దేశం భారతదేశం అన్నారు. బిజెపి నాయకుల ఇండ్లలోకి వెళ్లి పోలీసులు వేధించాలని సూస్తే సహించేది లేదన్నారు. ముందస్తు అరెస్టులు, హౌజ్ అరెస్టులతో అణచివేయాలని అనుకోవడం దుర్మార్గం అన్నారు.

# ఒటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం ద్వారా పెండింగ్ బిల్లులను చెల్లించి ఆలస్య రుసుముతో పాటు వడ్డీపై రాయితీ పొందాలని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలన్నారు. ఈ పథకం ఈనెల 31వ తేది వరకు అమలులో ఉంటుందని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లులను చెల్లించి, నగర ప్రజలకు తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ సేవలు అందిస్తున్న జలమండలికి సహకరించాలని కోరారు.

# 20,000 లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పుర కమిషనర్



మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

**పెబ్బేరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పెబ్బేరులోని మున్సిపల్ కార్యాల యంలో మంగళవారం మధ్యా హ్నం మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ఎసిబికి చిక్కాడు. మున్సిపల్ జనరల్ ఫండ్స్ కింద 2023లో జరిగిన పనులకు 3, 7, 10 వార్డుల్లో పెబ్బేరుకు సంబంధించిన కాంట్రాక్టర్ మూడు పనులను పూర్తి చేశాడు. ఒక్కొక్క బిల్లు 83 వేల 930 రూపాయలు మూడు బిల్లులకు గాను 2 లక్షల 50 వేల బిల్లులకు పనులు చేసి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు బిల్లులు కాలేదని కమిషనర్‌తో ఎన్నోసార్లు చెప్పుకున్న బిల్లులు రిలీజ్ చేయ లేదని కాంట్రాక్టర్ వెల్లడించారు. ఇదే తరుణంలో కాంట్రాక్టర్ కమిషనర్లు సంప్ర దించగా బిల్లులు కావాలంటే రూ. 25,000 ఇయ్యాలని లేకుంటే నాకు సంబంధం లేదని ఆదేశాలు జారీ చేశాడు. ఆ క్రమంలో కాంట్రాక్టర్ రూ. 20,000 ఇస్తానని ఒప్పందం చేసుకొని కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించారు. దాంతో ఎసిబి అధికారులు పథకం ప్రకారమే 12 గంటలకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్నారు. అదే సమయంలో కాంట్రాక్టర్ పెబ్బేర్ కమిషనర్‌కు 20,000 నగదు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అనంతరం కమిషనర్‌కు సంబంధించి హైదరాబాద్ వారి ఇంట్లో కూడా సోదాలు చేస్తు న్నట్టు చెప్పారు. పుర కమిషనర్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తామని ఎసిబి, డిఎస్పీ బి కృష్ణగౌడ్ తెలిపారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ తదితరులు

# హోటల్‌లో కుక్క వెంటపడడంతో మూడో అంతస్తు నుంచి పడి యువకుడు మృతి

## చందానగర్ వివి ఫ్రైడ్ హోటల్‌లో ఘటన

## సిసి కెమెరాలో రికార్డైన దృశ్యాలతో పోలీసుల విచారణ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త:** కుక్కలంటే భయం ఓ యువకుడి ప్రాణం తీసింది. ఓ హోటల్‌లో కుక్క వెంటపడ టంతో భయంతో ఒణికిపోయిన యువకుడు కుక్క నుంచి రక్షించుకునే ప్రయత్నంలో ప్రమాదవ శాత్తు హోటల్ మూడో అంతస్తునుంచి కిందకు పడి మృత్యువాతపడ్డాడు. ఈ హృదయవిదారక సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే.. రామచంద్రాపురంలోని ఆశోక్‌నగర్‌లో తెనాలికి చెందిన యువకుడు ఉదయ్ కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఆదివారం తన స్నేహితులతో కలిసి చందానగర్‌లోని వీవీ ఫ్రైడ్ హోటల్‌కు వెళ్లాడు.

హోటల్ మూడో అంతస్తు బాల్కనిలోనికి వెళ్లగానే ఒక్కడే ఉన్న ఓ పెంపుడు కుక్క ఉదయ్ వెంట పడటంతో దాని నుంచి తప్పించుకునే క్రమంలో హోటల్ కిటికీ నుంచి కిందకు పడ్డాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు,స్నేహితులు ఉదయ్‌ను రక్షించే ప్రయత్నం చేశారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమ్తిం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఉదయ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

దీంతో ఉదయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకోగా సోమవారం రాత్రి వరకు బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్త పడటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు హోటల్ మూడవ అంతస్తులోనికి కుక్క ఎలా వచ్చింది అనేదానిపై కూడా అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమారాలలో రికార్డయ్యాయి. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ. 20 వేలకు పెంచాలి

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పెరిగిన ధరల ప్రకారం 16లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను 5500నుంచి 20వేలకు పెంచా లని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో బర్కత్‌పురాలో వేలాదిమందితో మహార్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు పెంచాలని –ఉద్యోగుల జీతాలు పెంచుతారు మా స్కాలర్‌షిప్‌లు పెంచరా అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లిచాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తియినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని దీంతో ఉన్నత కోర్సు ల్లో సీట్లు వచ్చినా చదవలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా కాలేజీ కోర్సుల చదువున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ సంవత్సరానికి 5500 చెల్లిస్తే అవి దేనికి సరిపోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 20వేలు, కర్ణాటకలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తే తెలంగాణలో కేవలం 5500మాత్రమే ఇస్తున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకుని మొదటి ప్రాధాన్యత ఇచ్చిబడ్జెట్ కేటాయించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, రాజేందర్, సతీష్, ఉదయ్‌నేత, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సందర్శించిన త్రివిధ దళాలు, అఖిల భారత సర్వీసు అధికారులు

## కార్యక్రమాన్ని వివరించిన చిన్నారెడ్డి, దివ్య

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 23, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ఎంతో బావుందని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికా రుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. మంగళవారం మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారుల బృందం పరిశీ లించింది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణీ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ప్రజలు ప్రజాభవన్‌లో తమ సమస్యలు విన్నవించుకునేందుకు భారీగా తరలి వస్తుండటం విశేషం అని ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండి యా సర్వీసెస్ అధికారుల బృందం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్యలతో బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా వారికి ప్రజావాణిని నిర్వహిస్తున్న తీరును చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. బృందం అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు. ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజలు ఆర్జీలు అందజేసిన వెంటనే సమస్యలు విని ప్రజావాణీ పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపుతామంటూ వారు వివరించారు. ముఖ్యమంత్రి ప్రజావాణీ పేరుతో దరఖాస్తు దారులకు అక్‌నాలెడ్జ్ మెంట్ ఇస్తామని, ప్రజల సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరం ఫాలో అప్ ఉంటుందని, చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. అర్జీలు స్వీకరించి వాటిపై ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు అధికారుల బృందానికి వివ రించారు. ప్రజావాణీ కార్యక్రమం ప్రాంతాన్ని బృందం సందర్శిం చింది. ప్రజా వాణీ గురించి పూర్తిగా తెల్సుకున్న అధికారుల బృందం ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారి మాధవీ రావులపాటి కూడా పాల్గొన్నారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 518**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్‌శాఖకు సంబంధించి 82, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 72, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 55, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 1 దరఖాస్తు ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అంది నట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

**దుబాయిలో తప్పిపోయిన హైదరాబాద్ యువకుడు**

తమ కుమారుడు దుబాయికి వెళ్ళి తప్పిపోయాడని ఎలాగైనా వెతికి పెట్టాలని ప్రజావాణిలో తల్లిదండ్రులు పిర్యాదు చేశారు. హైదరాబాద్ గౌలిగూడకు చెందిన తల్లిదండ్రులు నూగురు కుముదిని, గౌతంల కుమారదు రాహుల్‌రాజ్ (32)అనేయువకుడు ఉద్యోగం కోసం విజిట్‌వీసాపై దుబాయికి వెళ్ళి జాడతెలియకుండా పోయాడు. ఈనెల 14న దుబాయికి చేరుకున్న తమ కుమారుడు రాహుల్ 19న దొంగలు కొట్టేశారని అందులో ఉన్న డబ్బులు కూడా పోయాయని తమకు ఫోన్‌చేసి చెప్పాడని ఆతర్వాత అతనిమొబైల్ స్విచ్ఛాప్ అయినయందని తల్లిదండ్రులు మంగవారం ప్రజాభవన్‌లోని 'ప్రవాసీ ప్రజావాణి'లో వినతిపత్రం అందించారు.



ప్రజావాణిని సందర్శించిన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం.

# వరుస ఓటములు

## రంజీ ట్రోఫీలో ఆంధ్రపై గుజరాత్ విక్టరీ



**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు వరుస ఓటములును ఎదుర్కొంటోంది. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండో పరాజయం ఎదురైంది. మాజీ ఛాంపియన్ గుజరాత్ జట్టుతో ముగిసిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ఒక్క వికెట్ తేడాతో ఓటమి పాలైంది. ఆంధ్ర నిర్దేశించిన 144 పరుగుల విజయ లక్ష్యాన్ని గుజరాత్ జట్టు 50.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 131 పరుగుల వద్ద గుజరాత్ 9వ వికెట్‌ను చేజార్చుకోగా, అర్జన్ నాగ్‌వాస్‌వాలా 16 పరుగులు, 1 ఫోర్ చేసి నాటౌట్‌గా గుజరాత్ జట్టును గట్టెక్కించాడు. ఆంధ్ర జట్టు స్పిన్నర్ లలిత్ మోహన్ 76 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టి తమ విజయంపై ఆశలు రేకెత్తించాడు. శశికాంత్‌కు ఒక వికెట్ దక్కగా, మరో వికెట్ రనౌట్ రూపంలో వచ్చింది. అంతకు ముందు ఫాలోఆన్ ఆడుతూ ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జటుటన 90.5 ఓవర్లలో 297 పరుగులకు ఆటౌట్ అయింది. శ్రీకర్ భరత్ 47 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు, వాసుమ విహారి 32 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, నితీశ్‌కుమార్‌రెడ్డి 34 పరుగులు, 6 ఫోర్లు, త్రిపురాణ విజయ్ 30 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. గుజరాత్ బౌలర్లలో అర్జన్ నాగ్‌వాస్‌వాలా 4 వికెట్లు తీయగా, సిదార్ధర్ధ్ దేశాయ్ 3 వికెట్లు, రవి బిష్ణోయ్ 3 వికెట్లు పడగొట్టారు.

# హర్మన్ ఒక్కరే

## మహిళల వరల్డ్ కప్ బెస్ట్ టీమ్ ప్రకటించిన ఐసిసి




మహిళల టీ 20 ప్రపంచ కప్-2024 విజేతగా న్యూజిలాండ్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాను 32 పరుగల తేడాతో ఓడించి ఒలి ప్రాపంచ కప్ ట్రోఫీని న్యూజిలాండ్ ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈ మెగా ఈవెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఇప్పుడు ప్రకటించింది. ఈ టీమ్‌కు దక్షిణాఫ్రికా సారధి లారా వోల్‌వార్టన్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వోల్‌వార్ట్ తన అద్భుత కెప్టెన్సీ, ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఫైనల్‌కు చేర్చింది. 12 మంది సభ్యులు కలిగిన ఈ జట్టులో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల మహిళల క్రికెట్ టీమ్‌ల నుండి చెరో ముగ్గురుకి అవకాశం లభించింది. అయితే ఈ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్ బెస్ట్ టీమ్‌లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్ దక్కింది. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ఒక్కరికే చోటు దక్కింది. భారత్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరడంలో విఫలమైనా 4 ఇన్నింగ్స్‌లలో కలిపి హర్మన్2అర్ధ సెంచరీలతో సహా, 133.92 స్ట్రయిక్ రేట్‌తో 150 పరుగులు సాధించింది. ఇక ఈ వరల్డ్ కప్ బెస్ట్ టీమ్‌లో లారా వోల్‌వార్ట్ (కెప్టెన్), తజీమిస్ బ్రిట్స్, నాస్‌కులు లెకొ ఎమ్‌లాబా (దక్షిణాఫ్రికా), అమేలియా కెర్, రోజ్‌మేరీ మయిర్, ఈడెన్ కార్సన్ (న్యూజిలాండ్), డియండ్రా డాటిన్, ఆఫీ ఫ్లెచర్ (వెస్టిండీస్), డానీ వ్యాట్ (ఇంగ్లండ్), మెగాస్ షూట్ (ఆస్ట్రేలియా), నిగార్‌సుల్తానా (బంగ్లాదేశ్), హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) ఉన్నారు.

### ఆసియా కప్‌లో సెమీస్‌కు

# యువ భారత్

## 10.5 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో యుఎఇ చిత్తు

**ఢిల్లీ:** యువ భారత్ ఆటగాళ్లు దుమ్ము రేపుతున్నారు. అవకాశ్నా అందిపుచ్చుకుంటూ అదరగొడుతున్నారు. ఏసీసీ మెన్స్ టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తమ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ భరతం పట్టిన భారత్, మలి మ్యాచ్‌లో ఇప్పుడు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఏఈ) జట్టును చిత్తు చేసింది. ఒమన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని టీమిండియా 7 వికెట్ల తేడాతో యుఏఈపై విజయదుందిభి మోగించింది. తద్వారా వరుసగా రెండు విజయాలతో గ్రూప్-బిలో 4 పాయింట్లతో సెమంఈస్ బెర్తు ఖరు చేసుకుంది. తొలుత





రసిక్ సలామ్ 3/15, రమణ్ తీప్ సింగ్ 2/7 ధాటికి యుఏఈ 16.5 ఓవర్ల లో 107 పరుగులకు ఆలౌట్ అయింది. రాహుల్ చోప్రా 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఆకట్టుకోగా, మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. భారత్ యువ బౌలర్ల ధాటికి యు ఏఈలో 8 మంది బ్యాటర్లు రెండెంకల స్కోరు అందుకోలేకపోయాఉ. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ బౌలర్లన చెలరేగడంతో యుఏఈ బ్యాటర్లు చేష్టఉడిగిపోయారు. ముఖ్యంగా రసిక్ సలామ్ స్వింగ్ బౌలింగ్‌తో ఆకట్టు కున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ 8 పరుగులతో నిరాశపరిచినా, అభిషేక్ శర్మ 24 బంతుల్లో 58 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు, కెప్టెన్ తిలక్ 18 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో లక్ష్యం వైపు సాఫీగా సాగారు. ఈ మద్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న అభిషేక్ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టు కున్నాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో చెలరేగాడు. సుకుమారన్ బౌలింగ్‌లో తిక్ ఔట్ కావడంతో రెండోవికెట్‌కు 73పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. తిలక్‌ను అనుసరిస్తూఅభిషేక్ పెవిలియన్ చేరినా నేహాల్ వధేరా 6 పరుగులతో నాటౌట్‌గాను, అయూశ్ బదోని 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 10.5 ఓవర్లలో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. యుఏఈ బౌలర్లు షఫీ రహమాన్, ఫారుఖ్, సుకుమారన్ ఒక్కో వికెట్ తీశారు. మూడు వికెట్లతో రాణించిన రసిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కాగా తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఈ నెల 23న ఒమన్‌తో తలపడనుంది.



# టీమిండియా ప్రక్షాళన

## టెస్ట్‌లో ఘోర ఓటమి ఫలితం

## సిరాజ్, రాహుల్, రిషబ్ ఔట్

## ఆత్మశోధనలో భారత్ క్రికెట్ బోర్డు

**ఢిల్లీ:** ఇటీవల జరిగిన తొలి టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఎంతో శ్రమించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆత్మ శోధనలో పడింది. తప్పెక్కడ జరిగిందో అని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో వచ్చే మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వీలుగా టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో పడినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సారి హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై వేటు పడనున్నట్లు సమాచారం. విదేశీ పేస్ పిచ్‌లపై రాణించనట్లు స్వదేశీ వికెట్లపై సత్తా చాటలేకపోతున్నందున ఈ నిర్ణయాన్ని తీసుకోనుంది. సొంత గడ్డపై 13 టెస్టులు ఆడిన ఈ స్టార్ క్రికెటర్ కేవలం 19 వికెట్లను మాత్రమే తన ఖాతాలో వేసుకున్నాడు. అయిదే విదేశాల్లో మాత్రం రాణిస్తూ అతను 17 టెస్టుల్లోనూ 61 వికెట్లు తీయడం విశేషం. ?టీవల భారత్ పిచ్‌లు కొంత పేస్‌కు అనుకూలిస్తున్నప్పటికీ సిరాజ్ పెద్దగా రాణించలేకపోతున్నాడు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో అతడు కేవలం 2 వికెట్లే తీశాడు. అయితే అనుభవం దృష్ట్యా సిరాజన్‌నే సెలక్టర్లు ఎంపిక చేసుకున్నప్పటికీ, ఫామ్ ప్రకారం చూస్తే యంగ్ ప్లేయర్ ఆకాశ్ దీప్‌కు ఈ ఛాన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తోంది. ఆడిన మూడు టెస్టుల్లో ఆకాశ్ 23.12 సగటుతో 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మూడు మ్యాచ్‌లూ స్వదేశంలో ఆడినవే కావడం విశేషం. కాగా ఇదే సమయంలో పుణె మ్యాచ్‌లో ఇద్దరు పేసర్లకే స్థానం ఇవ్వాలనుకుంటే అప్పుడు బుమ్రాకు తోడుగా సిరాజ్ స్థానంలో ఆకాశ్‌ను ఆడించాలనే చర్చ జరుగుతోంది. మరోవైపు బ్యాటింగ్ లైనప్‌లోనూ మార్పులు చేసయనుంది. మెడ నొప్పితో తొలి టెస్టుకు దూరమైన యంగ్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, నెమ్మదిగా కోలుకుని రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి తీసుకునేందుకు తొలి టెస్టులో 150 పరుగలతో అద్భుత శతకం సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌ను వదులుకునే పరిస్థితి ఎంత మాత్రం లేదనే వాదన తెరముందుకు వచ్చింది. ఇక బెంగుళూరులో పేలవ ఫామ్ కనపరచిన స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి, అయితే పుణె సిరీస్ కోసం రాహుల్‌ను సెలక్టర్లు మరో అవకాశం ఇచ్చే సూచనలు కూడా ఉన్నాయి. తొలి టెస్టులో మోకాలి గాయం వల్ల రోజున్నర పాటు ఆటకు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఆ తర్వాత కష్టపడ బ్యాటింగ్ చేశాడు. కానీ ఆ నొప్పి మాత్రం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. దీంతో రెండో టెస్టుకు అతడిని దూరం పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఆడకపోతే మాత్రం అతడి స్థానంలో శుభ్‌మన్ జట్టులోకి రావడం, రాహుల్, సర్ఫరాజ్ కొనసాగడం ఖాయమని మరో ఆలోచన చేస్తోంది. కానీ పంత్ ఆడేందుక వస్తే మాత్రం రాహుల్‌పై వేటు పడొచ్చని చెబుతున్నారు.

# తొలి టెస్టులో బంగ్లాదేశ్ ఎదురీత

## దక్షిణాఫ్రికాపై 101 పరుగుల వెనుకంజ

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో స్వంత గడ్డ మీద బంగ్లాదేశ్ ఎదురీదుతోంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ఢాకా వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా బంగ్లాదేశ్ 101 పరుగుల వెనుకంజలో ఉంది. బంగ్లా సెకండ్ ఇన్నింగ్స్‌లో షద్మాన్ ఇస్లాం 1 పరుగు, మొమినుల్ హక్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఘోరంగా విఫలమయ్యారు. ఇక నజ్ముల్ హసన్ షాంటో 23 పరుగులతో ఔట్ కాగా, మహ్మదుల్ హసన్ జాయ్ 38 పరుగులు, ముష్ఫికర్ రహీం 31 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రబాడ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బంగ్లా బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 4 పరుగుల వద్ద రబాడ, షద్మాన్ ఇస్లాం, మొమినుల్ హక్ వికెట్లు పడగొట్టాడు. షాంటో వికెట్ కేశవ్ మహారాజ్‌కు దక్కింది. అంతకు ముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. వెర్రిన్‌కు వియాన్ ముల్డర్ 54 పరుగులు, డీన్ ఫైడిట్ 32 పరుగులతో సహకరించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టోనీ డి జోర్జి 30 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 27 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 23 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు తీయగా, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ సఫరీ బౌలర్ల ధాటికి 106 పరుగులకే ఆలౌట్ అయింది. రబాడ 3 వికెట్లు, వియాన్ ముల్డర్ 3 వికెట్లు, కేశవ్ మహారాజ్ 3 వికెట్లు తీసి బంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హసన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

# నిరాశపరచిన హ్యుండాయ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 22:** దేశంలో ఐపిఒల మార్కెట్ పెద్ద బూమ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చిన ఐపిఒల్లో 95శాతం లాభాల్లోనే లిస్ట్ అయిన విషయం విదితమే. ఈ క్రమంలోనే వచ్చిన ఆటో దిగ్గజ సంస్థ ఐపిఒ మంగళవారం దలాల్ స్ట్రీట్ సూచీల్లో జాబితా చేయబడింది. మొదటి నుంచే పెద్దగా ఇన్వెస్టర్ల నుంచి ఆదరణ కొరవడిన ఐపిఒ చివరికి నిరాశాజనకమైన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. దేశంలోనేకాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఐపిఒగా వచ్చిన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపిఒ భారతీయ స్టాక్‌మార్కెట్ల లో అడుగుపెట్టింది. అయితే ఇది బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం నిరాశనే మిగిల్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లో ప్రీమియం చాలా తక్కువగా ఉండడం ఇన్వెస్టర్లలో అనుమానాలను కలిగించిన విషయం విదితమే. దీంతో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఒక శాతానికి పైగా డిస్కౌంటెడ్ ధర వద్ద జాబితా అయ్యాయి. మ్యూటెడ్ లిస్టింగ్ చాలా మంది ట్రేడర్లను నిరాశకు గురిచేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్ఠంగా రూ.1,960కి విక్రయించిన విషయం విదితమే. అయితే లిస్టింగ్ సమయంలో ఎన్ఎస్ఇలో ఒక్కో స్టాక్ 1,934 ధర వద్ద జాబితా అవగా, బిఎస్ఇలో ఒక్కో షేరు రూ.1,931 ధరకు అడుగుపెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లకు లాభాల మాట పక్కన పెడితే ఒకశాతానికిపైగా లిస్టింగ్ నష్టం మిగిలింది. ఐపిఒ ద్వారా హ్యుందాయ్ సంస్థ రూ.27,870.16 కోట్లు సమీకరించింది. భారత్‌లో ఇప్పటి వరకు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఏ సంస్థ కూడా ఇంత మొత్తం సమీకరించలేదని చెప్పొచ్చు. అక్టోబరు 15-17 మధ్య సబ్‌స్క్రిప్షన్ జరగ్గా ధరల శ్రేణి రూ.1865-1960గా పేర్కొంది. ఒక్కో లాట్ కింద 7 షేర్లను ఖరారు చేసింది. ముందు నుంచే సబ్‌స్క్రిప్షన్ అంతలా జరగలేదు. ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తి చూపించలేదు. గ్రే మార్కెట్లో ప్రీమియం కూడా అంతంతమాత్రంగానే చూయించింది. 5శాతం అటుఇటుగా లిస్టవుతుందని అంచనా వేయగా అదే నిజమైంది. దీంతో అతిపెద్ద ఐపిఒలు తుస్సుమంటున్నాయని మరోసారి రుజువైంది. ఇక కంపెనీ వ్యాపారం గురించి పరిశీలిస్తే మే 1996 లో స్థాపించబడిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుందాయ్ మోటార్ గ్రూప్‌లో ఒక భాగం. ప్రయాణీకుల వాహనవిక్రయాల ఆధారంగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుగా ఉంది. కంపెనీ నాలుగు చక్రాల ప్యాసింజర్ వాహనాల తయారీతో పాటు ట్రాన్స్‌మిషన్‌లు, ఇంజిన్‌ల వంటి భాగాల తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 1,366సేల్స్ పాయింట్లు, 1,550 సర్వీస్ పాయింట్ల నెట్ వర్క్ కలిగి ఉంది.




# ఉద్యోగులను తొలగించడం అవాస్తవం: ఫోన్‌పే

**ముంబై, అక్టోబరు 22:** ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించినట్లు వచ్చిన వార్తలను కొట్టిపారేసింది. దీనిపై స్పష్టతనిస్తూ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదని పేర్కొంది. అయితే కస్టమర్ సపోర్ట్ విభాగంలోని ఉద్యోగులు తగ్గిపోవడానికి కారణాన్ని తెలియచేసింది. ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్ బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించినట్లు పలు మీడియా సంస్థలు ప్రచరించాయి. గతంలో ఈ విభాగంలో ఉన్న 1,100మంది ఉద్యోగులను 400కు తగ్గించినట్లు తెలిపాయి. దీనిపైకంపెనీ తాజాగా స్పందించింది. ఏఐ, ఆటోమేషన్ వల్ల కంపెనీలో ఉద్యోగులను తొలగించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు. గడచిన ఐదేళ్ల కాలంలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఏఐను వాడుతున్నాం. అదేసమయంలో కొత్తగా ఆ విభాగంలో స్టాఫ్‌ను నియమించలేదు. అలాగని ఉన్నవారిని బలవంతంగా తొలగించలేదు. ఐదేళ్ల కిందట ఈ విభాగంలో ఉన్న సిబ్బంది వివిధ కారణాలతో ఉద్యోగం మానేశారు. అయితే కొత్త స్టాఫ్‌ను నియమించకపోవడం వల్ల వీరి సంఖ్య తగ్గినట్లు కనిపించింది అని ఫోన్ పే ప్రకటన విడుదల చేసింది. ఏఐ వల్ల ప్రపంచ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో కొత్తగా కొలువులు సృష్టించే అవకాశం ఉండడం లేదు. ఏఐ వల్ల ఈ విభాగంలో పని చేస్తున్న వారు ఇతర రంగాలకు మారాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ సెక్టార్‌లో పని చేస్తున్న వారు నిరాశపడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. దాంతో ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయినా భవిష్యత్తులో మెరుగైన నైపుణ్యాలు సాధన చేస్తే మంచి ఉద్యోగం దొరికే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



# సెబి చీఫ్‌కు కేంద్రం క్లీన్ చిట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** వరుస వివాదాల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌కు ఉపశమనం లభించింది. సెబి చీఫ్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ వచ్చిన ఆరోపణల వ్యవహారంలో కేంద్రం ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనం వెల్లడైంది. ఈ ఆరోపణల వ్యవహారంపై పార్లమెంటరీ ప్రజా పద్దుల కమిటీ ఇటీవల చేపట్టిన దర్యాప్తు ముగిసింది. అయితే మాధబి గానీ, ఆమె కుటుంబసభ్యులు గానీ తప్పు చేసినట్లుగా దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని సదరు వర్గాలు చెప్పినట్లు తెలిసింది. అందువల్ల వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, మాధబి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని గతంలో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. సెబి చైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని, ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా, తన కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రైవేటు లిమిటెడ్‌తో సెబీకి సంబంధాలున్నాయని ఆరోపణలు చేసింది. వీటిపై ఇటీవల ఆమె మౌనంవీడారు. అవన్నీతప్పుడు ఆరోపణలు, దురుద్దేశపూర్వకంగా తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి చేసినవని భర్త దావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. తనకు 99శాతంవాటా ఉన్న అగోరా అడ్వైజరీ, అగోరా పార్ట్నర్స్‌లకు సంబంధించిన ఫైల్స్ విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. 2017లో సెబీలో పూర్తి కాల సభ్యురాలిగా చేరినప్పుడే, ఈ కంపెనీల సమాచారం బహిర్గతం చేసినట్లు తెలిపారు.



# పేటిఎం నికర లాభం రూ.928 కోట్లు

**ముంబై, అక్టోబరు 22:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.928.3కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదేసమయంలో రూ.290.5 కోట్ల నష్టాల్ని నమోదు చేసిన కంపెనీ తాజాగా లాభాల బాటపట్టింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 34.1శాతం తగ్గి రూ.1,659.5 కోట్లకు చేరింది. పేటిఎం సినిమాలు, ఈవెంట్ల టిక్కెట్ల బుకింగ్ విభాగాన్ని జొమాటోకు విక్రయించడంతో రూ.1,345 కోట్లు లాభం పొందినట్లు కంపెనీ స్వయంగా వెల్లడించింది. దీంతో కంపెనీ తిరిగి లాభాన్ని నమోదు చేసుకుంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం 9శాతం పెరిగి రూ.376 కోట్లకు చేరిందని, పేటిఎం వ్యాపారం సేవల నుంచి వచ్చే ఆదాయం ఏకంగా 34శాతం పెరిగి రూ.981 కోట్లుగా నమోదైందని వెల్లడించింది. కంపెనీ ఖర్చులు 17శాతం తగ్గి రూ.1,080 కోట్లకు చేరాయని తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పేటిఎం షేరు బిఎస్ఇలో 4.73 నష్టంతో రూ.692.15 వద్ద ముగిసింది.




# వాణిజ్యం

# ఓరియంట్‌లో వాటా కొనుగోలుకు అదానీ రెడీ!

**ముంబై, అక్టోబరు 22:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో తన దూకుడును కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తున్న ఈ సంస్థ, తాజాగా మరో కంపెనీలో వాటా కొనుగోలుకు సిద్ధమైంది. ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌లో (ఒసిఎల్)లో 46.8 శాతం షేర్లు దక్కించుకోనున్నట్లు ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవాలని అదానీ గ్రూప్ చూస్తోంది. అందులో భాగంగానే సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా అంబుజా ఈ కొనుగోళ్లు చేపట్టనుంది. ఓరియంట్ సిమెంట్‌లో 46.8శాతం వాటాను తీసుకొనేందుకు రూ.8,100 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించింది. ప్రమోటర్ల నుంచి 37.9శాతం, పబ్లిక్ నుంచి అదనంగా 8.9శాతం కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. మరో 26శాతం వాటా కోసం ఆఫర్ ఫర్ సేల్‌కు వెళ్లాలని యోచిస్తోంది. ఈ కొనుగోలుతో 2025 నాటికి యేటా ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరనుందని అంబుజా సిమెంట్ డైరెక్టర్ కరణ్ అదానీ ధీమా వ్యక్తం చేశారు. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్ ఇప్పుడు విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన షేర్‌ను 20శాతానికి పెంచుకోవాలని చూస్తోంది. రుణ రహితంగా ఉండాలని నిర్ణయించుకుంది. 2028 నాటికి యేటా ఉత్పత్తిని 140 మిలియన్ టన్నులకు చేర్చాలని, వృద్ధితో దూసుకెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. అదానీ గ్రూప్ ఎంట్రీతో సిమెంట్ వ్యాపారంలో ఇప్పటికే ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ గట్టిపోటీని ఎదుర్కొంటోంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 930.55 పాయింట్ల నష్టంతో 80,220.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309పాయింట్లు నష్టపోయి 24,472.10పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.08 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటామోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ సహా 27 షేర్లు నష్టపోయాయి. ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.82 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు 2,744.90 డాలర్ల వద్ద ట్రేడయింది. అయితే హ్యుందాయ్ మోటార్స్ ఇండియా షేర్లు మంగళవారం లిస్టింగ్‌లో తేలిపోయాయి. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న ఈ ఐపిఒ ఒక శాతం డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. చివరికి షేరు ధర 6.62 శాతం క్షీణించి 1830.15 రూపాయల వద్ద ముగిసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.